

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 12 జనవరి 2019 | విజయవాడ
సంపుటి 12 | సంచిక 74
| పేజీలు 12+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : షష్ఠి సా.5.40 నక్షత్రం. ఉత్తరాభాద్ర తె.6.28 వర్జ్యం సా.3.26 నుంచి 5.05 వరకు
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.45

ఈబీసీ రిజర్వేషన్లు బిజెపికి
బ్రహ్మాస్త్రమా? భస్మాసుర హస్తమా?

• భగ్గుమంటున్న బీసీలు • జనాభా దామాషా ప్రకారం ఉండాలని దశాబ్దాలుగా పోరాటం • వీటిని పట్టించుకోకుండా ఈబీసీ కోటా ఇవ్వడంపై భగ్గు • తాజా కోటాతో నష్టమేనంటున్న అణగారిన వర్గాలు • ఎన్నికలకు ముందు కాషాయ పార్టీ సాహసం • దేశంలోని మెజారిటీ జనాభా భగ్గుమంటున్న తరుణంలో బిజెపికి ఇబీసీ కలిసొచ్చేనా • ఇబీసీ అర్హుల డేటా ఏదీ అని నిలదీస్తున్న ప్రతిపక్షాలు

దేశ సార్వత్రిక ఎన్నికలకు ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్ కోటా కల్పిస్తూ మోదీ సర్కార్ తీసుకొన్న నిర్ణయం బీజేపీకి కలిసొస్తుందా...? ఆ పార్టీకి అది బ్రహ్మాస్త్రం అవుతుందా లేక భస్మసుర హస్తంగా మారుతుందా అన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. ఈబీసీ రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగానున్న బడుగువర్గాలు ఆందోళన వ్యక్తంచేయడమే ఈ చర్చకు కారణంగా చెప్పవచ్చు. దేశం జనాభాలో ఓబీసీలు మెజార్టీ జనాభాగా ఉన్నారు. ఓబీసీలు తమ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల పెంపు సాగాలని, అది స్థానిక సంస్థల నుంచి మొదలు చట్టసభల వరకు ఈ పెంపు సాగాలని గత కొన్ని దశాబ్ధాలుగా ఓబీసీలు ఉద్యమాలు చేస్తున్నారు.

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : కానీ ఓబీసీ రిజర్వేషన్ల కోటా పెంపు డిమాండ్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితి వుంది. ఈ తరుణంలో వాటి ప్రస్తావనే లేకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ అకస్మత్తుగా ఈబీసీలకు పదిశాతం రిజర్వేషన్ కోటా అంశం తీసుకొని వచ్చి ఏకంగా పార్లమెంటులో బిల్లు ఆమోదానికి పెట్టడం ప్రస్తుతం పెద్ద దుమారంగా మారింది. ఒకటి, రెండు పార్టీలు మినహా ఈబీసీ రిజరేషన్లు అన్ని పార్టీలు స్వాగతించినప్పటికీ ఓబీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని తేల్చిచెబుతున్నాయి. తమ రిజర్వేషన్ల కోటా పెంపుకోసం పోరాడుతున్న ఓబీసీలు తమ రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన లేకుండా ఇబీసీల రిజర్వేషన్ కోటా తీసుకు రావడం ఏమిటీ అని మండిపడుతున్నారు. ఈ కారణం చేతనే మెజార్టీ బీసీలు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. దేశంలో మెజార్టీ జనాభాగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు మిగతా 6లో



కేంద్రం సహకరిస్తే
మరింత అభివృద్ధి

• కేంద్రం నుంచి ఏపీకి రూ. 75 వేల కోట్లు రావాలి • పసుపు, కుంకుమ పేరుతో మహిళలకు ఇళ్ల పట్టాలు • ముఖ్యమంత్రి చంద్రబాబు

(నెల్లూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.75 వేల కోట్లు రావాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు, జువ్వెలదిన్నె జన్మభూమిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కూడా ఫ్యాక్ట్ ఫైడింగ్ కమిటీ వేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రం సహకరించి ఉంటే ఇంకా అభివద్ధి చెందేవాళ్లమని




అన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ. 24 వేల కోట్ల రుణ మాఫీ చేశామని, డ్వాక్రా సంఘాలకు మిగతా 6లో

భరోసా రెట్టింపు

• పేదవారికి పెద్ద కానుక • మరింత భరోసా ఇవ్వనున్న 'ఎన్టీఆర్ భరోసా' • పెరిగిన పింఛన్ ఈ జనవరి నుంచే • 54,14,592 మంది పింఛన్‌దారులకు లబ్ధి • దివ్యాంగులకు రూ.1500 నుంచి రూ. 3 వేలకు పెంపు • డయాలసిస్ రోగులకు రూ. 2500 నుంచి రూ. 3500కు పెంపు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి పేదవారికి పెద్ద కానుకనందించారు. పింఛన్లు రూ.2వేలకు పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో, దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ మొత్తం రూ.1,500 నుంచి రూ.3వేలకు పెరగనుంది. 80 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు ప్రస్తుతం రూ.1500 గా ఉన్న పింఛన్ మొత్తం ఇపుడు రూ.3వేలు కాబోతుంది. డయాలసిస్ రోగులకు ఇచ్చే పింఛన్ ను రూ.2500 నుంచి రూ.3,500కు పెరగనుంది. జనవరి నెల నుంచే పెంచిన పింఛన్ చెల్లింపుతో 54,14,592 మంది పింఛన్ దారులకు లబ్ది చేకూరనుంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 2014లో అధికారానికి వచ్చే ముందు పింఛన్ నెలకు రూ.200 ఉండేది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నెలకు రూ.1000కి పెంచుతూ నిర్ణయం ప్రకటించడంతో పేదలలో భరోసా కలిగింది. కేంద్రం ఇంతకాలం ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తగు సహాయం అందించకపోయినా ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సంక్షేమమే ధ్యేయంగా పాలన ముందుకు సాగుతోంది. వెనుకబడ్డ జిల్లాల కోసం రూ.350 కోట్లు ఇచ్చి ఇచ్చినట్లుగా వెంటనే మిగతా 6లో




మీ మన్ కీ బాత్ వినడానికి వచ్చా



• కాంగ్రెస్ అధ్యక్షుడిగా తొలిసారి యుఎఇకి రాహుల్ • భారతీయ కార్మికులకు అభినందనలు • మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రస్తావించిన రాహుల్ • యూఏఈ వ్యాపారవేత్తలతో సమావేశం

వివరాలు 6లో

ఏప్రిల్‌లో చంద్రయాన్-2




• వెల్లడించిన ఇస్రో చైర్మన్ శివన్ • కొన్ని పరీక్షలు మిగిలి ఉన్నాయని వెల్లడి • 2017 జనవరి తొలి వారంలోనే జరగాల్సిన ప్రయోగం • రెండేళ్లుగా వాయిదా పడుతున్న చంద్రయాన్-2 • రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థతో కలిసి ఇస్రో ప్రయోగం

వివరాలు 6లో

పాత్రికేయుడి హత్య కేసులో డేరా బాబా దోషి

• తీర్పు చెప్పిన పంచకుల స్పెషల్ సీబీఐ కోర్టు • బాబాతోపాటు మరో ముగ్గురు దోషులని కోర్టు నిర్ధారణ • సచ్ పేరుతో పత్రికను నడిపిన ఛత్రపతి పూరా • డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో అక్రమాలపై వార్త ప్రచురణ • 2002లో గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో గాయపడి మృతి



6లో

అలోక్ వర్మ రాజీనామా
ఉద్వాసనకు గురైన మరుసటి రోజే నిర్ణయం

• అగ్ని మాపక శాఖ డైరెక్టర్ జనరల్ పదవిని చేపట్టేందుకు నిరాకరణ • ఈ నెల 31న పదవీ విరమణ గడువు • సీబీఐ స్పెషల్ డైరెక్టర్ రాకేష్ ఆస్థానాకు చుక్కెదురు • సీబీఐ విచారణ ఎదుర్కోవాల్సిందేనన్న ఉన్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ : సీబీఐ చీఫ్ పదవి నుంచి తొలగింపునకు గురైన అలోక్ వర్మ ఏకంగా తన సర్వీసుకు రాజీనామా చేశారు. ఆయనను ప్రభుత్వం అగ్ని మాపక శాఖ డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. కానీ ఆ పదవిని చేపట్టేందుకు ఆయన నిరాకరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిక్రి, ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేలతో కూడిన హైపవర్ కమిటీ గురువారం అలోక్ వర్మను సీబీఐ చీఫ్ పదవి నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మంగళవారం ఇచ్చిన తీర్పు మేరకు అలోక్ వర్మ బుధవారం సీబీఐ చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. గురువారం ఆయన ఆ పదవి నుంచి తొలగింపుకు గురయ్యారు. ఆయన ఈ నెల 31న పదవీ విరమణ చేయవలసి ఉంది. కాగా ఢిల్లీ హైకోర్టులో సీబీఐ స్పెషల్ డైరెక్టర్ రాకేష్ ఆస్థానాకు శుక్రవారం చుక్కెదురయింది. ఆస్థానా సీబీఐ విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఉన్నత న్యాయస్థానం తెలిపింది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు కొట్టివేయాలని రాకేష్ ఆస్థానా, దేవేంద్ర కుమార్‌లు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. వీరిపై దాఖలు అయిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాల్సిన అవసరం లేదని న్యాయస్థానం తెలిపింది. సీబీఐ విచారణకు పది వారాల గడువు ఇచ్చింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో రెండు రోజుల క్రితం సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అలోక్ వర్మ గతంలో తాత్కాలిక సీబీఐ డైరెక్టర్ నాగేశ్వర రావు చేసిన బదలీలను నిలిపివేశారు. ఆ తర్వాత హైపవర్ కమిటీ సీబీఐ డైరెక్టర్‌గా అలోక్ వర్మను తొలగించింది. తిరిగి నాగేశ్వర రావును తాత్కాలిక సీబీఐ డైరెక్టర్‌గా నియమించింది. దీంతో ఈ తాత్కాలిక సీబీఐ డైరెక్టర్ నాగేశ్వర రావు... అలోక్ వర్మ చేసిన బదలీలను మళ్లీ రద్దు చేశారు.





సిద్ధాంతాల పోరాటం
జాతీయ కార్యవర్గ సమావేశాలలో పార్టీ శ్రేణులకు అమిత్ షా దిశానిర్దేశం

• మోడీ చేపట్టిన కార్యక్రమాలను నలుచెరగులా తీసుకువెళ్లాలి • 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతం • కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాకులాడుతోంది • ఉనికి లేని రాష్ట్రాల్లోనూ బీజేపీ సత్తా చాటుతుంది

న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ శ్రేణులకు బీజేపీ చీఫ్ అమిత్ షా దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భిన్న సిద్ధాంతాలు కలిగిన పార్టీలు తలపడుతున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో యువత, పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను దేశం నలుచెరుగులా తీసుకువెళ్లాలని పార్టీ యంత్రాంగానికి అమిత్ షా సూచించారు. అభివృద్ధి, సంక్షేమానికి పాలక బీజేపీ పాటుపడుతుంటే, కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాకులాడుతోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గతంలో బీజేపీ ఉనికి లేని రాష్ట్రాల్లోనూ పార్టీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏకమవుతున్న మహాకూటమిపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. గతంలో ఒకరినొకరు చూసుకునేందుకూ ఇష్టపడని పార్టీలు ఇప్పుడు ఒక్కటవుతున్నాయని నిప్పులు చెరిగారు. ప్రధాని మోడీ చేస్తున్న మంచి పనులను సహించలేని పార్టీలు ఆయనను ఓడించేందుకే సిద్ధాంతాలు



పక్కనపెట్టి ఒక్కటవుతున్నాయని ఆరోపించారు. మోడీ ఓటమే వారి ఏకైక అజెండాగా మారిందని దుయ్యబట్టారు.

అంతే ఇంతే!



ఇది ఎన్నికల కానుక అంటున్నారు

సూర్య
హైదరాబాద్
శనివారం
12 జనవరి 2019

మీది కట్టప్ప కత్తి పార్టీ

కొడాలి నాని ఫైర్

విజయవాడ, మేజర్‌న్యూస్: చంద్రబాబు లాంటి నీచమైన వ్యక్తి ఎక్కడా లేడని, బాబును మించిన అవినీతి చక్రవర్తి ఈ దేశంలోనే ఎవరూ లేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శించారు. ఆయనకు పిల్లనిచ్చిన మామ, స్వర్గీయ ఎన్‌టీ రామారావు తన అల్లుడు బాబు గురించి, ఆయన బతుకు గురించి ప్రజలందరికి చెప్పారన్నారు. చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీ చంక నాలుగు సంవత్సరాలు నాకాడంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును తెలంగాణ ప్రజలు ఎన్నికలలో గుడ్డలూడదీసి పంపారంటూ ఎద్దేవా చేశారు. మొన్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు సూట్‌కేసులతో డబ్బులు మోశారని ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాబు ఎప్పుడు దిగిపోతాడా అని ఏపీ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రకు భారీ స్పందన వచ్చిందని, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యాత్రను విజయవంతం చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాకుండా చంద్రబాబు చాలా విధాలుగా అడ్డుపడ్డారని చెప్పారు. 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ ప్రజా పాలన చేశారని తెలిపారు. ఆయన మరణించిన తర్వాత ప్రజలు ఆయన్ని గుండెల్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. మతితప్పి టీడీపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలోకి రాకుండా చేయాలనే టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ వచ్చి నాతో కలవాలని చంద్రబాబు అంటారు. అసలు మీకు సిగ్గు, శరం ఉందా మిమ్మల్ని రోజూ తిడుతున్న వ్యక్తి వచ్చి మద్దతు ఇవ్వాలని కోరుతున్నావు. కాంగ్రెస్ వచ్చి నాతో కలవాలని అంటావు. అధికారం చేజిక్కించుకోవడానికి ఎంతకైనా దిగజారుతారా అని విమర్శించారు.



ఈబీసీ రిజర్వేషన్లపై బీసీల వ్యతిరేకత

- దేశంలోని 54శాతం జనాభా గల బీసీలకు 27శాతం రిజర్వేషన్లు
- 15శాతం గల అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లా..?
- 85 శాతం దేశ సంపదను అనుభవించే వారికి రిజర్వేషన్లా
- ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలే లేనప్పుడు రిజర్వేషన్లు ఎందుకు
- పేదరిక నిర్మూలను రిజర్వేషన్లు ప్రాతిపదిక కానేకాదు
- పార్లమెంట్‌లో బీసీ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టడం లేదు
- బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్
- బషీర్‌బాగ్‌లో జరిగిన 92 కుల సంఘాల సమావేశంలో బీసీ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః కేంద్ర ప్రభుత్వం అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 10శాతం రిజర్వేషన్లు అమలు చేయలాని తీసుకున్న నిర్ణయం పట్ల బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈబీసీ బిల్లును ఇటు లోక్ సభ, అటు రాజ్యసభ ఒకే రోజులో ఆమోదించడం పట్ల 92 బి.సి కుల సంఘాల రాష్ట్ర నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. శుక్రవారం హైదరాబాద్ లోని బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన 92 బి.సి కుల సంఘాల సమావేశం కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించిది. రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన రిజర్వేషన్ల సిద్ధాంతానికి తూట్లు పొడుస్తారా అని ప్రశ్నించారు. అగ్రకులాలకు రిజర్వేషన్లు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. బి.సిలు చట్ట సభలలో రిజర్వేషన్లు కావాలని, అలాగే బీసీ లకు ప్రైవేటు రంగంలో, ఉన్నత న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కావాలని పోరాడుతుంటే పట్టించుకోవడం లేదు. కాని అగ్రకులాలకు అడుగకుండానే రిజర్వేషన్లు పెడుతూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. ఇటివల కేంద్ర ప్రభుత్వం జరిపిన ఉద్యోగుల సర్వేలో ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 7 శాతం, ఓబీసీలు 14 శాతం, అగ్రకులాలు 64 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తేలింది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 64 శాతం ఉద్యోగులుంటే ఇంకా వీరికి రిజర్వేషన్లా.! ఇక ఉన్నత స్థాయి అదికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు ధారదత్తం చేయబడినవి. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు కాబడి ఉన్నాయి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్టులలో అగ్రకులా వారే ఉన్నారు. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలలో మెజారిటి అగ్రకులాలే ఉన్నారు. సుప్రీంకోరు లో 33 ఉండగా మొత్తం అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగిలిన 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు, చైర్మన్ పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి. ఇలా న్యాయవ్యవస్థ రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. ఇటివల జరిపిన ఒక సర్వేలో ప్రైవేటు రంగంలోని ఎక్జుక్యుటివ్ ఉద్యోగాలలో 95 శాతం ఉద్యోగాలు అగ్రకులాలు ఉన్నట్లు తెలింది. 15 శాతం జనాభా గల అగ్రకులాల వారికి ప్రైవేటు రంగంలో 95 శాతం, ప్రభుత్వ రంగంలో 64 శాతం ఉద్యోగాలుటే ఇంకా వీరికి రిజర్వేషన్లు పెట్టడంలోని ఔచిత్యమేమిటి ? ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వ్ అయివుంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం రిజర్వ్ చేస్తే మన దేశంలో మన దేశంలో ప్రజలందరి ఆకలి, పేదరికం, నుంచి విముక్తులు అవుతారు కదా. వీటిని కుడా అన్ని సామాజిక గ్రూపులకు ఎందుకు విభాజించరాదు. అగ్రకులాల లోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు.? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిథ్యం లేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా ? అని ప్రశ్నించారు. ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టపట్టించే వాగ్దానాలు చేయడం రాజకీయ దివాళకోరుతనమని, నైతిక పతనావస్థను సూచిస్తుందని విమర్శించారు.



ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, దాసు సురేష్, గొరిగ మల్లేష్ యాదవ్, నీల వెంకటేష్, కోలా జనార్ధన్ వివిధ కులసంఘాల నాయకులు మల్లయ్య, లాలు కోట వెంకటాచారి, దినేష్ షింగ్ , ఉపేందర్ కర్నే, చంద్రకళ, యాదవ సంఘం, గౌడ సంఘం, ముదిరాజ్ సంఘం, కురుమ సంఘం, మున్నూరు కాపు సంఘం, నాయి భ్రమ్మణ సంఘం, వంశిరాజ్ సంఘం, కుమ్మర సంఘం, బి.సి సంఘం నేతలు చందర్, రమ్య, అనంతయ్య, జైపాల్ ముదిరాజ్, కోరుట్ల సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.

'సైగ చేస్తే.. కాళ్లు విరగ్గొట్టి కూర్చోబెడతారు'



ఏలూరు,సూర్యబ్యూరో: దెందులూ రు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి టార్గెట్ చేశారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా నేతలతో ఆయన సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగాఆయన మాట్లాడు తూ దళితులను చింతమనేని ఇబ్బంది పెడుతున్నా రనే విషయాన్ని పవన్ దృష్టికి నేతలు తీసు కొచ్చారు. దీంతో, చింతమనేనిపై పవన్ ఫైర్ అయ్యారు. చింతమనేనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశా రు. ప్రభు త్వం ఆ పని ఎందుకు చేయలేకపోతోందని ప్రశ్నించారు. తాను ఆకు రౌడీలకు, గాలి రౌడీలకు భయపడే వ్యక్తిని కాదని పవన్ అన్నారు. తాను ఒక్క సైగ చేస్తే కాళ్లు విరగ్గొట్టి కూర్చోబెడతారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 16 ఏళ్ల వయసులోనే రౌడీలను తన్ని తరిమేశానని చెప్పారు. చింతమనేనిలాంటి వ్యక్తు లను వెనకేసుకొస్తున్న టీడీపీకి తాను అండగా ఎందుకుండాలని ప్రశ్నించా రు. ప్రజా సంక్షేమం కోసం తాను ఎవరితోనైనా గొడవపెట్టుకుంటానని చెప్పా రు.

ఏపీలో బీజేపీ పరిస్థితి బాగోలేదు

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: ఏపీలో బీజేపీ పరిస్థితి బాగోలేదని, ఒడిదుడుకులు ఎదుర్కొంటోందని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకు మార్‌రాజు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో కొందరు బీజేపీని వీడారని తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని, ఏ పార్టీ నుంచి పోటీ చేసేది కోడ్ వచ్చాక చెప్తానన్నారు. కొందరు టీడీపీ నేతలు ఇసుక ర్యాంపుల్లో దోచుకుంటున్నారని విష్ణకుమార్ రాజు ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ముందు రాష్ట్రంలో బీజేపీకి వలసల కష్టాలు ఎదురవుతున్నాయి. బీజేపీకి బైబై చెప్పిన ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ బాటలోనే మరికొందరు నడుస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ జాబితాలో విష్ణుకుమార్‌రాజుతోపాటు మరో ముగ్గురు కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఒక ప్రధాన పార్టీ నుంచి బీజేపీలో చేరిన ముఖ్యమైన మహిళా నాయకురాలు కూడా కమలానికి గుడ్‌బై చెబుతారని తెలుస్తోంది. తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు రీత్యా ఆమె వైసీపీ వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తన కుమారుడికి ఎమ్మెల్యే, తనకు ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. కుమారుడికి గ్రీన్ సిగ్నల్ వచ్చినా ఆమెకు ఎంపీ టికెట్‌పై స్పష్టత రాలేదని తెలుస్తోంది.

విద్యాసంవత్సరం నుంచి...

ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం

- జులై నుంచి ఆరు కోర్సులు
- ఒక్కొక్క కోర్సులో 30మంది విద్యార్థులు
- సీఎస్ ఎస్‌కె జోషి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈ విద్యాసంవత్సం నుంచి ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం కోర్సులు ప్రారంభం కానున్నాయి. గిరిజన యూనివర్సిటి ద్వారా వచ్చే జూలై నుండి ఆరు కోర్సులలో 30 విద్యార్థుల చొప్పున తరగతులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో సి.యస్ డా.ఎస్.కె.జోషి గిరిజన సంక్షేమ శాఖ, విద్యాశాఖ, అటవీశాఖ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి అధికారులతో గిరిజన యూనివర్సిటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.యస్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటి ద్వారా జాకారం వద్ద ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో తరగతుల నిర్వహణను చేపట్టాలని, అందుకనుగుణంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి అధికారులు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. యూనివర్సిటిలో స్థానిక గిరిజన యువత కోసం 30 శాతం సూపర్ న్యూమరి సీట్లను కేటాయించాలని సి.యస్ అన్నారు. బీఏ (హోటల్ మేనేజ్‌మెంట్, బీసీఏ, ఎంసీఏ, ఎంబీఏ (మార్కెటింగ్, ప్యాకేజింగ్, స్పెషల్ రెఫరెన్స్ టు ఫారెస్టు ప్రొడ్యూస్), బీబీఏ, మాస్టర్స్ ఇన్ ట్రైబల్ కల్చర్ కోర్సులలో తరగతులు ప్రారంభించాలన్నారు. కాంపౌండ్ హాల్ నిర్మాణాన్ని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం చేపట్టాలన్నారు. ఈ యూనివర్సిటి ద్వారా స్థానిక గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పతుందని అన్నారు. భూసేకరణకు సంబంధించి 10 కోట్ల రూపాయలను గిరిజన సంక్షేమ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరుకు ఇవ్వాలన్నారు. అటవీశాఖకు సంబంధించిన భూమిలో అటవీ చట్ట నిబంధనలలో అనుమతించిన మేరకు గిరిజన సంస్కృతికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గిరిజన యూనివర్సిటి కమిటిలో ఉన్నత విద్య, గిరిజన సంక్షేమం, అటవీశాఖ ముఖ్యకార్యదర్శులను సభ్యులుగా నియమించాలన్నారు. తరగతుల నిర్వహణకు అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. తగు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి బెన్ హర్ మహేష్ దత్ ఎక్కా, కమీషనర్ క్రిస్టినా చౌంగ్తు, జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, రఘువీర్, చక్రధర రావు, పీఓ ఐటీడీఏ ఏటూరు నాగారం, ప్రొఫేసర్ రాజశేఖర్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి, సీపీడబ్ల్యూడి అధికారులు పాల్గొన్నారు.

'నిజాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ భయపడుతోంది'



అమరావతి,సూర్యబ్యూరో: నిజాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ బయపడు తుందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసిం మారావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మను తొలగించిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో ఎం.నాగేశ్వరరావుకు సీబీఐ పగ్గాల ను అప్పగించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు విరుచుకుపడ్డారు. 'సీబీఐ విషయం లో అలోక్ వర్మ కంటే రాహుల్ గాంధీనే ఎక్కువ ఏడుస్తున్నారు. అగస్టా వెస్ట్ లాండ్ తో పాటు ఇతర రక్షణ ఒప్పందాల కేసులను ప్రస్తుతం సీబీఐ విచారి స్తోంది. నిజాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది. అందుకే సీబీఐ వ్యవహారాల్లోకి తలదూర్చాలని చూస్తోంది' తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే శివరామిరెడ్డి మృతి.. పలువురి దిగ్భ్రాంతి

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ప్రముఖ కమ్యూనిస్టు నేత, కమలాపురం మాజీ ఎమ్మెల్యే నర్రెడ్డి శివరామిరెడ్డి(97) కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శివరామిరెడ్డి శుక్రవారం ఉదయం హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన బ్రెయిన్ డెడ్ కు గురికావడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు.కడప గడ్డం వారి పల్లెలో 1922 ఫిబ్రవరి 25న శివరామిరెడ్డి జన్మించారు. ఆయన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. 1957లో కమలాపురం పులివెందుల ఉమ్మడి నియోజకవర్గం సీపీఐ ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీపీఐ కడప జిల్లా కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పనిచేశారు. రైతులోకం, అరుణోదయ పత్రికలకు సంపాదకులుగా వ్యవహరించారు. 1996లో గండికోట ప్రాజెక్టు శంకుస్థాపన కోసం ఆయన నాటి కడప కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్షకు దిగారు. కాగా, శివరామిరెడ్డి మృతిపై ఏపీ ప్రతిపక్ష నేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అద్భుతం జరిగితేనే మళ్లీ అధికారంలోకి చంద్రబాబు



అమరావతి,సూర్యబ్యూరో: చంద్రబాబు నాయుడు ఈరోజు పొజిషన్ ని బట్టి చూస్తే, ఏదో అద్భుతం జరిగితేనే ఆయన మళ్లీ అధికారంలోకి వస్తారని ప్రముఖ రాజకీయవేత్త ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఆ అద్భుతం ఏంటన్నది తనకు కూడా తెలియదని, అయితే, అద్భుతాలు చేసే సమర్ధత, దాని కోసం పోరాడే తత్వం చంద్రబాబుకు వున్నాయని అన్నారు. కేటాయించడం, టికెట్లు లభించని వారి ప్రభావం, వాళ్లు మీడియా ముందు ఏం చెబుతారన్న అంశాలు కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని, అందుకే, చివరి నిమిషం వరకూ చాలా జాగ్రత్తగా ఉండాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను నిర్వహించిన మీటింగ్ కు అందర్నీ ఐఏఎస్ అధికారులను పిలిచిన పవన్ కల్యాణ్, ఒకే ఒక్క పొలిటీయన్ గా తనని మాత్రమే ఆహ్వానించిన విషయాన్ని ప్రముఖ రాజకీయవేత్త ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రస్తావించారు. అంతకుముందు పవన్ కల్యాణ్ తో తనకు పరిచయం కానీ, ఆయనకు తనకు కామన్ ఫ్రెండ్స్ కానీ ఎవరూ లేరని చెప్పారు. ఇలా, ఆ మీటింగ్ కి ఆహ్వానించడాన్ని తనకిచ్చిన అపారమైన గౌరవంగా భావించానని, పవన్ కల్యాణ్ ని తానేమీ అనలేనని, తానేమీ కామెంట్ చేయలేనని అన్నారు. అలా కామెంట్ చేయలేకపోవడాన్ని తన వీక్ నెస్ లేదా పక్షపాతం అనుకోండి అని చెప్పుకొచ్చారు. అయితే, పవన్ కల్యాణ్ అధికారంలోకొస్తే మాత్రం ఆయనపై కామెంట్స్ చేస్తానని ఉండవల్లి తెలిపారు.

టీఆర్‌ఎస్‌కు తొత్తుగా ఎన్నికల సంఘం

కాంగ్రెస్‌నేత మర్రిశశిధర్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఎన్నికల సంఘం అధికార పార్టీకి తొత్తుగా మారిందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువార ం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఓటర్ల జాబితాలో పొరపాట్లు జరిగా యని స్వయంగా ఎన్నికల సంఘమే చెప్పిందన్నారు. మరి ఆ తప్పులకు బాధ్యులేవరు.. వారి మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారని శశిధర్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల సంఘానికి సరైన ఓటర్ల జాబితా తయారు చేసేంత చిత్తశుద్ధి కూడా లేదం టూ విమర్శించారు. ఎన్నికల సంఘం అధికార పార్టీకి తొత్తుగా మారి.. ప్రజస్వామ్యాన్ని ఫుట్‌బాల్ అడుకుంటుందని శశిధర్ రెడ్డి ఆరోపించారు. దాదాపు 30 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించిందని తెలిపారు. క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల సంఘానికి సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు చెప్పడంతోనే వారి మధ్య ఉన్న బంధం ఏంటో జనాలకు బాగా అర్థమయ్యిందంటూ ఎద్దేవా చేశారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోనే నంబర్ వన్‌గా ప్రజస్వామ్యాన్ని ఎలా ఖూని చేయాలో కేసీఆర్ చూపించారంటూ మండి పడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా టీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : మల్లు రవి

సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మ నుంచి వివరణ తీసుకోవాలని మల్లిఖార్జున ఖర్గే చెప్పినా కూడా ప్రధాని నరేంద్ర మోదీ పట్టించుకోలేదని కాంగ్రెస్‌పార్టీ అధికారప్రతినిధి మల్లు రవి ఆరోపించారు. సీబీఐ డైరెక్టర్‌ను ఆఘమేఘాల మీద ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. రఫేల్ కుంభకోణం నుంచి తప్పించుకోవడానికే సీబీఐ డైరెక్టర్‌ను బదలీ చేశారని విమర్శించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును ప్రధాని స్వార్థానికి వాడుకున్నారని మండిపడ్డారు. ఆలోక్ వర్మను తప్పించడం వంటి చర్యలను చూస్తే ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో అర్థమవుతుందన్నారు.

13 పెదరావూరులో వ్యవసాయ క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు



అమరావతి,సూర్యబ్యూరో: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈసారి సంక్రాంతి పండగను తెనాలిలో జరుపుకోనున్నారు. జనసేన పార్టీ నేత నాదెండ్ల మనోహర్‌కు చెందిన పెదరావూరులోని వ్యవసాయ క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ నెల 13వ తేదీన భోగి పండగతో సంబరాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించే భోగి మంటల వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొంటారని జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు పి.మహేందర్ రెడ్డి తెలిపారు. రైతులతో ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో, ప్రజలతో జరిగే సమావేశంలో, ఈ సందర్భంగా మహిళలు నిర్వహించే సంక్రాంతి శోభలో ఆయన పాల్గొంటారు. ఇదే వేదికగా జనసేన పార్టీ సాంస్కృతిక వేదికను పవన్ ప్రారంభించనున్నారు. జనసేన కళాకారులు రూపొందించిన ఆడియో, వీడియోలను పవన్ కల్యాణ్ ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. 13వ తేదీ మధ్యాహ్నం పన్నెండు గంటలకు ప్రారంభమయ్యే సంబరాలు రాత్రి ఎనిమిది గంటలకు ముగుస్తాయని మహేందర్ రెడ్డి వివరించారు.

మోడీ ప్రభుత్వానికి అసహనం పెరిగిపోతోంది : నారాయణ



ఢిల్లీ, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి అసహనం పెరిగిపోతోందని సీపీఐ నేత నారాయణ ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై మోదీకి నమ్మకం లేదన్నారు.

తమకు అనుకూ లంగా ఉన్న అధికారులను చెప్పుచేతల్లో పెట్టుకొని, కేంద్రం ప్రత్యర్థులపై దాడి చేస్తోందని ధ్వజమెత్తారు. రాఫెల్ కుంభకోణం బయటపడుతుందనే అలోక్‌వర్మను తప్పించారని, వ్యవస్థలపై నమ్మకం కోల్పోతే దేశాన్ని కాపాడటం కష్టమని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు.

కేసీఆర్‌తో కలసి పనిచేస్తా

- చంద్రబాబును సలహాదారుడిగా పెట్టుకుంటా
- జగన్ ముఖ్యమంత్రి కాలేరు
- ఎన్నికల్లో పవన్ ప్రభావం ఉండదు
- మేము అధికారంలోకి రాబోతున్నామని పలు సర్వేలు
- ప్రజాశాంతి అధినేత కేఏ పాల్



అమరావతి,సూర్యబ్యూరో: ప్రజాశాంతి పార్టీ అధినేత, ప్రముఖ క్రైస్తవ మత ప్రబోధకుడు అయిన కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019 ఎన్నికల్లో ఏపీలో తాము అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలు సర్వేలు నిర్ధారించాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తనను అడ్డుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. వైసీపీ అధినేత జగన్ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రభావం ఏమాత్రం ఉండదని తెలిపారు.మోదీ, చంద్రబాబులు శాశ్వత మిత్రులని కేఏ పాల్ చెప్పారు. వారిద్దరూ కలసి తన సంస్థకు నిధులు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మోదీ, చంద్రబాబులతో ఇప్పుడు జగన్ కలిశారని వీరిలో ఎవరికి ఓటు వేసినా మోదీకి వేసినట్టేనని చెప్పారు. మోదీ మరోసారి ప్రధాని కావడం అసంభవమని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రిగా తెలంగాణ సీఎం కేసీఆర్ తో కలసి పని చేస్తానని చెప్పారు. తన సలహాదారుడిగా చంద్రబాబును పెట్టుకుంటానని వ్యాఖ్యానించారు.



హార్టికల్చర్ విద్యార్థులకు వైఎస్ జగన్ భరోసా

కడప, మేజర్‌న్యూస్: అధికారంలోకి రాగానే హార్టికల్చర్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 3648 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రజాసంకల్ప యాత్ర అనంతరం జిల్లాకు వచ్చిన ఆయనకు ప్రజలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరులో హార్టికల్చర్ వర్శిటీ విద్యార్థులు ప్రతిపక్షనేతను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. హార్టికల్చర్‌లో కొన్నేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి జగన్ స్పందిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ సచివాలయం అనే కాన్సెప్ట్‌ను అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో అమలు చేస్తామని, ఇందులో అగ్రికల్చర్, హార్టికల్చర్ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులకు టెక్నికల్‌గా సలహాలు, సూచనలు ఇచ్చే హార్టికల్చర్ విద్యార్థుల సేవలను ఉపయోగించుకుంటామని తెలిపారు. మరో ఆరునెలల్లో దేవుడి ఆశీస్సులతో కొత్త ప్రభుత్వం వస్తుందని, చంద్రబాబు హయాంలో ధర్నాల చేసి అనవసరంగా చదువులు పాడుచేసుకోవద్దని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విద్యార్థులకు సూచించారు.

కాంగ్రెస్‌లో లోక్‌సభ లొల్లి..!

- ఓడిపోయిన సీనియర్లంతా పోటీకి 'సై'
- సీఎం కేసీఆర్ పాలసీ అమలుకు నిర్ణయం
- మూడు మాసాల ముందుగా అభ్యర్థుల ప్రకటన?



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవంపాలైన కాంగ్రెస్‌పార్టీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని నిర్ణయించింది. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఏఐసీసీ వ్యూహాత్మకంగా ముందుకుసాగుతున్నది. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో పగ్గాలు ఛేజిక్కించుకుని ఉత్సాహంగా ఉన్న పార్టీ, అంతే ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికలపై కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే గురువారంనాడు ఏఐసీసీ వార్ రూం సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యవర్గం నేతలు, రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులకు గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలన్న హితబోధ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణాలో మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నేతలతో పాటు కార్యకర్తలు సైతం నైరాశ్యంలో పడ్డారు. ఇందుకు కారణాలు అనేకం ఉన్నా ముఖ్యంగా అభ్యర్థుల ప్రకటనలో జాప్యం కారణంగా భారీ మూల్యం చెల్లించిన కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. శాసనసభ ఎన్నికల్లో గులాబిదళపతి కేసీఆర్ అనుసరించిన విధంగా మూడు మాసాలకు ముందే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై ఏఐసీసీ కసరత్తు ప్రారంభించింది. అయితే రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీలో పార్లమెంట్ ఎన్నికల లొల్లి ప్రారంభమైంది. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన సీనిర్లంతా లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని ఉవ్విళ్లూరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాకూటమికి పోలైన ఓట్లను పరిశీలిస్తే ఖమ్మం, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లో ఆధిక్యత లభించింది. ఖమ్మం నుంచి పొత్తులో భాగంగా టీడీపీకి కేటాయిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఇదే నిజమైతే ఇక్కడి నుంచి నామా నాగేశ్వర్‌రావు బరిలోకి దిగుతారంటున్నారు. పొత్తు కుదరకపోతే ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు రేణుకాచౌదరి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి సిద్ధంగా ఉంటూ తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. అయితే భువనగిరి లోక్‌సభ పరిధిలో 3శాతం, నల్లగొండ లోక్‌సభ పరిధిలో ఏడు శాతం మేరకు ఓట్లు టీఆర్ఎస్ కంటే తక్కువగా వచ్చాయి. మిగిలిన లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రజాఫ్రంట్ పది శాతం పైగానే ఓట్ల తేడాతో వెనుకబడి ఉంది. ఈ నేపథ్యంలో గెలుపు అవకాశాలున్న ఖమ్మం, మహబూబాబాద్, భువనగిరి, నల్లగొండ స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. నల్గొండ నుంచి పోటీ చేస్తానంటూ ఇప్పటికే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే!. జానారెడ్డి కూడా పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. భువనగిరి లోక్‌సభ స్థానంపై ఇప్పటికి టీపీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి ఆశలు పెట్టుకున్నారు. గత కొంత కాలంగా పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తూ తనకంటూ నేతలు, కార్యకర్తలను ప్రోగుచేసుకున్నారు.

అయితే ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కీగౌడ్ కూడా ఈ సీటును ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. వీరితో పాటు పొన్నాల లక్ష్మయ్యకూడా పోటీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

మహబూబాబాద్‌పై పలువురు ఆశలు...

ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గమైన మహబూబాబాద్ సీటును కేంద్ర మాజీ మంత్రి రవీందర్‌నాయక్, ఎమ్మెల్సీ రాములునాయక్, బాలూ నాయక్ తదితరులు ఆశిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే మహబూబ్‌నగర్ స్థానంపై ఇటు కేంద్రమాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డితో పాటు డీకే అరుణ, రేవంత్‌రెడ్డి సైతం పోటీకి సిద్ధమంటూ సంకేతాలు పంపించినట్లు సమాచారం. నాగర్‌కర్నూల్ ఎస్సీ రిజర్వ్ స్థానం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న నంది ఎల్లయ్యకు ఈ సారి పార్టీ టికెట్ ఇచ్చే ప్రసక్తి లేదన్న వాదన వినిపిస్తున్నది.

ఇక్కడి నుంచి మాజీ ఎంపీ మల్లురవి టికెట్‌ను ఆశిస్తున్నారు. అలాగే చేవేళ్ల నుంచి ఓ యువనేత, ఇటీవల టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి ప్రయత్ని స్తున్నారు. పార్టీలో చేరిన సమయంలో విశ్వేశ్వర్‌రెడ్డికి టికెట్ ఖాయమంటూ అధిష్టానవర్గం హామీ ఇవ్వడంతో ఆయనకే టికెట్ లభిస్తుందని అంటున్నారు. నిజామాబాద్, సికింద్రాబాద్, మెదక్, వరంగల్, ఆదిలాబాద్‌లాంటి స్థానాల నుంచి పోటీ చేసేందుకు సీనియర్లు తహతహలాడుతున్నారు.

తెలంగాణ నుంచి కనీసం ఆరు నుంచి 10 లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలన్న పట్టుదలతో అధిష్టానవర్గం ఉన్నట్లు సమాచారం. ఈనెలాఖరువరకు అభ్యర్థుల ఒడపోత పూర్తి చేసి ఫిబ్రవరిలో అభ్యర్థులను ప్రకటించేందుకు అధిష్టానవర్గం ముమ్మరంగా కసరత్తు ప్రారంభించింది.

అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న వైఎస్ జగన్



కడప, మేజర్‌న్యూస్: సుదీర్ఘ ప్రజాసంకల్పయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని కడప జిల్లాకు చేరుకున్న ఏపీ ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. దర్గా వద్దకు చేరుకున్న జగన్‌కు పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. దర్గా పెద్దలు కూడా వైఎస్ జగన్‌కు ఎదురొచ్చిలోనికి ఆహ్వానించారు. దర్గాలో వైఎస్ జగన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి ఆచారం ప్రకారం వైఎస్ జగన్ చాదర్ సమర్పించారు. ప్రజాసంకల్పయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్ జగన్ తిరుమల శ్రీవారిని, అమీన్ పీర్ దర్గాను దర్శించిన సంగతి తెలిసిందే. అయితే 14 నెలల పాటు కొనసాగిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఆయన మొక్కులు చెల్లించుకునేందుకు సంకల్పించుకున్నారు. గురువారం అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వెళ్లిన వైఎస్ జగన్, సామాన్య భక్తునిలా క్యూ లైన్‌లో వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. నిన్న రాత్రి తిరుమలలోనే బస చేసిన జననేత నేడు ఉదయం వైఎస్సార్ జిల్లాకు చేరుకున్నారు.

23న ఎన్టీఆర్ అమరజ్యోతి ర్యాలీ

- పాల్గొననున్న బాలయ్య, సీఎం చంద్రబాబు
- బాబుకు సిటీ నేతల ఆహ్వానం



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 23వ వర్ధంతి సందర్భంగా ఈనెల 23న రసూల్‌పురా నుంచి 'ఎన్టీఆర్ అమరజ్యోతి' ర్యాలీని నిర్వహించబోతున్నట్లు గ్రేటర్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కూన వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 18న టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ వర్ధంతి ఉత్సవాలను నగరంలోని అన్ని డివిజన్లలో నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరంలో అన్నదాన కార్యక్రమాలు, రోగులకు పండ్లు, బట్టల పంపిణీతో పాటు సామాజిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించను న్నట్లు తెలిపారు. 23న దివంగత ఎన్టీఆర్ జాతీయ అభిమాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీపతి రాజేశ్వర్‌రావు తనయుడు సతీశ్ ఆధ్వర్యంలో అమరజ్యోతి ర్యాలీని నిర్వహించబోతున్నట్లు తెలిపారు.

ఇందుకుగాను పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబును అమరావతికి వెళ్లి ఆహ్వానించారు.

పొత్తులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు ఆపాలి...

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, టీజే ఎస్ పొత్తులు, సీట్ల సర్దుబాటులో ఎన్నికల బరిలోకి దిగడం, ఎన్నికల్లో ఓటమిపై కొంత మంది కాంగ్రెస్‌నేతలు చంద్రబాబునాయుడుపై చేస్తున్న వ్యాఖ్యలు ఆపాలని ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, కూన వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. పొత్తులపై కాంగ్రెస్‌లోని నేతలు రకరకాలుగా ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఎవరి వల్ల ఎవరికి లాభం చేకూరిందో తెలంగాణ ప్రజలందరికి తెలుసన్నారు.

సర్దుబాటుపై విజ్ఞత లేకుండా మాట్లాడుతూ టీడీపీని హేళన చేసే విధంగా ఉన్నాయని వారు అన్నారు. అధిష్టానవర్గం, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీతో చర్చలు జరిపి పొత్తులు కుదుర్చుకున్నారని, దీనిపై వ్యాఖ్యలు చేయడంతో పార్టీ ప్రతిష్ట దిగజారుతుందని, ఇప్పటికైనా ప్రజాకూటమిపై వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.

చండీయాగానికి చక..చక ఏర్పాట్లు

ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్న సీఎం



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధిః యావత్ తెలంగాణ రాష్ట్రం, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ సవ్యంగా సాగేందుకు 200 మంది రుత్వికులతో సీఎం కేసీఆర్ చతుర్వేద పురస్సర మహారుద్ర సహిత సహస్ర చండీయాగం నిర్వహించనున్నా రు. జనవరి 21 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు 5 రోజులపాటు సిద్దిపేట జిల్లా ఎరవెల్లి వ్యవసాయ క్షేత్రంలో సహస్ర చండీయాగం చేయనున్నారు. తెలంగాణలో సకాలంలో వర్షాలు పడి, రైతులు సుభిక్షంగా ఉండేలా, ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరాఘాటంగా కొనసాగేలా, బంగారు తెలంగాణ కల సాకారం అయ్యేలా అమ్మవారి అనుగ్ర హం కోసం కేసీఆర్ సహస్ర హోమాలు చేయనున్నారు. యాగశాల నిర్మాణం, ఇతర ఏర్పాట్లను స్వయంగా సీఎం కేసీర్ దగ్గరుండి పరిశీలిస్తున్నారు. కేసీఆర్, సహస్ర చండీయాగానికి పండితులను, యోగులకు స్వాములను ఆయన ఆహ్వానాలు పంపారు. ఈనెల 25 వ తేదీన పూర్ణాహుతితో యాగంముగియనుంది.

రెండో విడత నామినేషన్ల స్వీకరణ షురూ..!



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః శుక్రవారం నుంచి నుంచి గ్రామపంచాయతీ రెండో విడుత ఎన్నికలకు నామి నేషన్లు స్వీకరణ ప్రారంభమైంది. 4137 గ్రామ పంచాయతీలతో పాటు 36,620 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ 172 మండలాల్లో నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి 13 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 14న నామినేషన్ల పరిశీలన, వాలిడ్ నామినేటెడ్ అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 16న అప్పీలు చేసుకున్న నామినేషన్ పత్రాలపై విచారణ చేస్తారు.నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 17 వరకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తారు. ఈ నెల 25న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరుగనున్నది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి ఎన్నికల అధికారులు ఫలితాలను ప్రకటించనున్నారు. రెండో విడుత ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లోనూ పలుచోట్ల ఏకగ్రీవం చేసేందుకు విస్తృతంగా సన్నాహాలు చేస్తున్నారు.

వైఎస్ జగన్ అంటే ఒక నమ్మకం



శ్రీకాకుళం, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రాత్మక ప్రజాసంకల్పయాత్రను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఆ పార్టీ సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాం ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ పాదయాత్ర దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. వైఎస్ జగన్ అంటే ఓ పోరాటం, ఒక నమ్మకం, పాదయాత్ర ద్వారా ప్రజలకు భరోసా కల్పించిన నాయకుడని అని వ్యాఖ్యానించారు. వైఎస్ జగన్ పాదయాత్రను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అవినీతి, అక్రమాలపై విజయంగా భావిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టిన టీడీపీని చంద్రబాబు కాంగ్రెస్ వాళ్ల కాళ్ళ వద్ద పెట్టి తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అటువంటి చంద్రబాబుకు తెలుగు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

గవర్నర్‌తో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల భేటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఇఎస్‌ఎల్ నర్సింహ్మాన్‌ను రాజ్‌భవన్‌లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు మండల్, అనంతరామన్, హవనూర్ కమిషన్ తెలుగు నివేదికల తొలి ప్రతులను చైర్మన్ బిఎస్ రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, డా.ఆంజేయగౌడ్, జూలూరి గౌరీ శంకర్, సభ్య కార్యదర్శి అనితా రాజేంద్ర, ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఢిల్లీలోని ఏపి భవన్‌లో సంక్రాంతి సంబరాలకు విస్తృత ఏర్పాట్లు

సంక్రాంతి సంబరాలకు ముస్తాబవుతున్న ఏపి భవన్




న్యూ ఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి: మంచు దుప్పటి కప్పుకున్న దేశరాజధాని హస్తినలో హంగామాగా 4రోజులపాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించుటకు న్యూ ఢిల్లీ లోని ఆంధ్రప్రదేశ్ భవన్ ముస్తాబైనది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని ఏపి భవన్‌లో అంబరాన్ని తాకేలా సంక్రాంతి సంబరాలను జనవరి 12వ తేదీ శనివారం నుంచి 15వ తేదీ మంగళవారం వరకు 4రోజులపాటు ఆహ్లాదకరమైన పల్లెవాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏపి భవన్ అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైనది. ప్రతిరోజూ ఒక ప్రధాన అంశం ఇతివృత్తంగా సాంక్రాంతి సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ఏపి భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ నేతృత్వంలో అధికార యంత్రంగం సకల ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటిరోజు హస్తినలో గాన కోకిల పాటల పోటీలు, చిన్నారులకు, పెద్దలకు చిత్రలేఖనం, సంగీతం, వ్యాసరచన, వకృత్వ పోటీలు, పొడువు కథల పోటీలను నిర్వహించి బహుమతులను అందచేయనున్నారు. ప్రతిరోజూ ఉదయం, రాత సమయములలో నూతనంగా విడుదలైన చలన చిత్రాల ప్రదర్శనలను అంబెద్కర్ ఆడిటోరియంలో ప్రదర్శించనున్నారు. ఆరుబయలు సభాప్రాంగణ వేదికపై వివిధ కళాకారులచే జానపద గీతాలు, నృత్యాలు, దప్పుల విన్యాసాలు, పగటివేషాలు, హరిదాసులు, గంగిరెద్దుల ప్రదర్శన, సినీ సంగీత విభావరి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. పల్లెకోకిలా శ్రీమతి బేబీ, జానపద సంగీత కళాకారిణి శ్రీమతి అరుణా సుబ్బారావులచే జానపద గీతాలు, కోలాట; ప్రదర్శనలు చేయనున్నారు. రెండవ రోజున హస్తినలో 2019 ఉత్తమ కూచిపూడి నృత్య బృందం పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందచేయనున్నారు. సాయంత్రం ప్రసిద్ధ నేపథ్య గాయకుడు కళారత్న శ్రీ ఎల్. వి. గంగాధర శాస్త్రి గారిచే సంక్రాంతి గీతాంజలి, శ్రీమతి అనురాధ గారిచే వీణా నాదం, డా. చింతా రవి బాల కృష్ణ బృందంచే అన్నమయ్య వైభవం కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.. నాలుగవ రోజైన సంక్రాంతి నాడు చిన్నారులకు, యువతకు, పెద్దలకు, దంపతు లకు, సంప్రదాయ దుస్తుల పోటీలు, చక్కనైన అమ్మాయి, సొగసైన అబ్బాయి, ఆదర్శ దంపతులు పోటీలను నిర్వహించనున్నారు.

సాయంత్రం కూచిపూడి నృత్యం, కృష్ణవేణి జానపద బృందం, విజయవాడ వారిచే జానపద గీతాలు, నృత్యాలు మొదలైనవి వుంటాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రవరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి పొందిన వెంకటిగిరి, మంగళగిరి, చేనేత వస్త్రలు, మచిలీపట్టణం కలంకారీ, ఏటికొప్పాక బొమ్మలు, వన్ గ్రామ గోల్డ్, ఆప్కో, లేపాక్షి, ఆంధ్ర పిండి వంటకాల స్టాల్లు ఏర్పాటుచేసినట్లు రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఈ నాలుగురోజులు ఢిల్లీ, ఢిల్లీ చుట్టుప్రక్కల వున్న మన తెలుగువారందరూ విశేషంగా పాల్గొని సంక్రాంతి వేడుకలను ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ భవన్‌లో జరుపుకోవాలని; తెలిపారు.

జారుకొంటున్న నేతలు...

బీజేపీకి కొత్త కష్టాలు





అమరావతి,సూర్యబ్యూరో: సార్వత్రిక ఎన్నికలముందు ఏపీలో బీజేపీకి జారుకొంటున్న నేతలు జోరురందుకున్నాయి. ఏపీకి విభజన హామీలు అమలు చేయడంలో బీజేపీ విఫలమైందని రాజకీయ రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న ఎన్నికల్లో బీజేపీ నేతలు తన రాజకీయ భవిష్యత్ కోసం పక్క పార్టీ వైపుచూపు చూస్తున్నట్లు రాజకీయ వర్గాలో చర్చజరుగుతుంది. జాతీయ స్థాయిలో సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్న, క్రమశిక్షణగల పార్టీగా పేరున్నప్పటికీ ఏపీలో మాత్రం బీజేపీలో మొదటి నుంచీ మూడు నైజాలుగలవు. ఒకటి ఆర్ఎస్ఎస్ బీజేపీ, రెండోది టీడీపీతో స్నేహంగా ఉండాలని భావించే బీజేపీ, మూడోది కాంగ్రెస్ నుంచి వలస వచ్చిన బీజేపీ టీడీపీ–బీజేపీ బంధం తెగిపోవడం, ఢిల్లీలో ఏపీకి పెద్దదిక్కులాంటి వెంకయ్య ఉపరాష్ట్రపతి కావడంతో పరిస్థితుల్లో బాగా మార్పు వచ్చింది. కేంద్రంపై చంద్రబాబు చేస్తున్న పోరాటాన్ని, విమర్శలను సమర్థంగా తిప్పికొట్టడంలేదంటూ హరిబాబును రాష్ట్ర అధ్యక్షుడి పదవి నుంచి అధిష్ఠానం తప్పించి కన్నా లక్ష్మీనారాయణకు అప్పగించడం జరిగింది. ఆయనకు కేంద్రంలో మంత్రి పదవి ఇచ్చి వెంకయ్య స్థానాన్ని భర్తీ చేస్తారని ప్రచారం జరిగినా అది సాధ్యం కాలేదు. ప్రస్తుతం ఆయన కోర్‌కమిటీ సమావేశాలకు కూడా రావడంలేదు. మంత్రి పదవికి రాజీనామా చేసిన కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పటికీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంలేదని ఆపార్టీ నేతలు బహిర్గతంగా చెపుకుంటున్నారు. మూడు నెలలో ఎన్నికలు రావడంతో ఏపీ బీజేపీ నేతలలో అలజడి మొదలయినట్లు తెలుస్తుంది. బీజేపీకి గుడ్‌బై చెప్పిన ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ బాటలోనే మరికొందరు నడుస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ జాబితాలో బీజేఎల్పీ నాయకుడు విష్ణుకుమార్‌రాజుతోపాటు మరో ముగ్గురు కీలక నేతల పేర్లు వినిపిస్తున్నాయి.

- ఆకులసత్యనారాయణ రామకోటయ్య గుడ్‌బై?
- అదే బాటలో మరికొందరు బీజేపీ నేతలు
- పార్టీ కార్యకలాపాలకు దూరంగా కీలకమైన నేతలు
- ఎమ్మెల్యే కి రాజీనామా చేసిన మాణిక్యాలరావు
- స్తబ్ధుగా హరిబాబు, విష్ణుకుమార్ రాజు

అవకాశం ఉన్నవారు ఇతర పార్టీలవైపు చూస్తుండగా పార్టీలు మారడం ఇష్టంలేని పలువురు నేతలు కష్టంగానే కాలం వెళ్లదీస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆపార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ తాజాగా రాజీనామా చేశారు. ఇప్పటికే ఆయన సతీమణి ఉన్న జనసేనలోనే ఆకుల కూడా చేరతారని తెలుస్తోంది. రాష్ట్ర నాయకత్వ వైఖరి వల్లే బీజేపీని వీడుతున్నట్లు తన సన్నిహితులతో చెబుతున్నట్లు సమాచారం. ఏపీ పరిస్థితి బీజేపీ జాతీయ అధ్యక్షుడికి వివరించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదని తెలుస్తోంది. ఇక శాసనసభలో బీజేపీ పక్ష నేతగా ఉన్న విష్ణుకుమార్‌రాజుకూడా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. తెలుగుదేశం టికెట్ ఖరారైతే పసుపు కండువా కప్పుకొంటారని ప్రచారం జరుగుతోంది. ఆయన ధ్రువీకరించడంలేదు, అలాగనీ ఖండించడమూ లేదు. చర్చల్లో కార్యక్రమంలో బీజేపీ వాణిని బలంగా వినిపించే రామకోటయ్య కూడా పార్టీకి దూరమయ్యారు. ఆయనను తెలుగుదేశం ప్రభుత్వం దేవదాయశాఖ సలహాదారుగా నియమించడం గమనార్హం. ఒకటి రెండు రోజుల్లో చంద్రబాబు సమక్షంలో ఆయన అధికారికంగా పసుపు కండువా కప్పుకొంటారని తెలుస్తోంది. ఇప్పటికే ఒక ప్రధాన పార్టీ నుంచి బీజేపీలో చేరిన ముఖ్యమైన మహిళా నాయకురాలు కూడా బీజేపీకి గుడ్‌బై చెబుతారని సమాచారం. తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు రీత్యా ఆమె వైసీపీ వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తన కుమారుడికి ఎమ్మెల్యే, తనకు ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. కుమారుడికి గ్రీన్ సిగ్నల్ వచ్చినా ఆమెకు ఎంపీ టికెట్‌పై స్పష్టత రాలేదని తెలుస్తోంది. రాయలసీమ జిల్లాలకు చెందిన మరో కీలక నేత చల్లాపల్లి నరసింహారెడ్డి సైతం పార్టీలో అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. గత కొంత కాలంగా పార్టీలో జరుగుతోన్న పరిణామాల పట్ల ఆయన అసహనంతో ఉన్నప్పటికీ అయితే దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ఆయన, అలాగే సర్దుకుపోతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో పార్టీ నుంచి కీలక నేతలు బయటకు వెళ్లిపోతుండటం పార్టీ శ్రేణులనూ కలవర పెడుతోంది.

సంపాదకీయం

editpage@suryaa.com

ముఖ్యమంత్రిని బందిపోటు దొంగ అన్న హెడ్మాస్టర్

భోపాల్: ప్రభుత్వ ఉద్యోగులు అన్నాక కొంచెం జాగ్రత్తగా వ్యవహరించాలి. లేదంటే అసలు ఉద్యోగానికే ఎసరు వస్తుంది. తాజాగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్ నాథ్‌ను అక్కడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ టీచర్ దోపిడి దొంగ అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సదరు టీచర్‌పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీని కాంగ్రెస్ చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో జబల్పూర్‌ల్లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ముకేశ్ తివారీ అనే హెడ్మాస్టర్ మాట్లాడుతూ..కమల్ నాథ్ ఓ బందిపోటు దొంగ అని చెప్పారు. దీన్ని ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ విషయంపై కాంగ్రెస్ నేతలు జిల్లా కలెక్టర్ చావి భరద్వాజ్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేతల ఫిర్యాదు నేపథ్యంలో టీచర్ ముకేశ్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.

మెహబూబా ముఫ్తీ కప్పగంతులు

దేశానికి కిరీటంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో గత వేసవిలో ప్రజా ప్రభుత్వం పతనమైనప్పటి నుంచి ఆ రాష్ట్రంలో రాజకీయంగా ఒక అనిశ్చితి నెలకొన్నది. రాష్ట్రంలో గత ఎన్నికల అనంతరం హంగ్ శాసనసభ ఏర్పడడంతో పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ (పిడిపి), భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆపద్ధర్మంగా చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. కాని ఆ ప్రభుత్వం నడక రకరకాల కారణాలతో సాఫీగా సాగలేదు. చివరికి నిరుడు వేసవిలో ఆ ప్రభుత్వం పడిపోయింది. అప్పుడు సుప్త చేతనావస్థలో ఉంచిన శాసనసభను గవర్నర్ రద్దు చేశారు. ఆ తరువాత రాష్ట్రం గవర్నర్ పాలనలోకి వెళ్లింది. గవర్నర్ పాలన ఆరు నెలలు సాగిన తరువాత కూడా వేరే ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు లేకపోవడంతో రాజ్యాంగం ప్రకారం అక్కడ రాష్ట్రపతి పాలన విధించారు. ఈ నేపథ్యంలో రానున్న ఐదు నెలలలో పార్లమెంటరీ ఎన్నికలతో పాటు జమ్మూ కాశ్మీర్‌లో కూడా శాసనసభ ఎన్నికలను నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. కేంద్రం ప్రకటనలో రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నేతలు ప్రజలను ఆకట్టుకునేందుకు తమ వ్యూహాలకు పదును పెట్టసాగారు.

పతన స్థితిలో తన రాజకీయ అవకాశాలను పునరుద్ధరించుకునేందుకు పిడిపి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ తనకు అలవాటు అయిన మార్గంలోనే సాగుతున్నారు. ఆమె తన భద్రత వలయంలో నుంచి బయట పడి ఈమధ్య కాలంలో దక్షిణ కాశ్మీర్‌లోకి అడుగు పెడుతున్నారు. భారత్‌కు వ్యతిరేకంగా హింసాత్మక ఆందోళనలకు నెలవుగా మారిన దక్షిణ కాశ్మీర్‌లో అల్లర్ల మృతుల కుటుంబాల పరామర్శకు ఆమె పూనుకుంటున్నారు. అటువంటి రెండు పర్యటనలలో మెహబూబా ముఫ్తీ తీవ్రవాదుల కుటుంబాలను అక్రమంగా నిర్బంధించినందుకు భద్రతా దళాలను విమర్శించాయి. తన తండ్రి, పిడిపి వ్యవస్థాపకుడు ముఫ్తీ మొహమ్మద్ సయీద్ సొంత పట్టణం బిజ్‌బెహరాలో ఆయన మూడవ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఒక రాజకీయ ర్యాలీలో ఆమె ప్రసంగించారు. వాస్తవానికి కొంత విరామం తరువాత కాశ్మీర్‌లో ఆమె హాజరైన మొదటి ర్యాలీ. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 2016లో తాను దురదృష్టవశాత్తు చేసిన వ్యాఖ్యలకు ఆమె క్షమాపణ చెప్పారు కూడా.

తనకు ఒకప్పటి కంచుకోటలో పూర్వ వైభవం పొందేందుకు మెహబూబా అనుసరిస్తున్న వ్యూహంలో ఈ క్షమాపణ కీలక అస్త్రం కావచ్చు. ఆమె ఆ ప్రయత్నంలో తన పాత తురఫ్ కార్డునే ఉపయోగిస్తున్నట్లున్నారు. కాశ్మీర్ తీవ్రవాదులను బుజ్జగిస్తున్నట్లుగా వేర్పాటువాదంపై సరళ వైఖరిని, భద్రతా దళాల ద్వారా మానవ హక్కుల ఉల్లంఘనపై కఠిన వైఖరిని అనుసరించడం ఆమె ఇది వరకు చేశారు. పాకిస్తాన్, వేర్పాటువాదులను భాగస్వాములను చేయడం ద్వారా కాశ్మీర్ వివాదానికి రాజకీయ పరిష్కారం కనుగొనాలని కూడా ఆమె గట్టిగా కోరుతున్నారు. 1990 దశకం చివర్లో ఆమె తండ్రి పిడిపిని ఆనువంశిక నేషనల్ కాన్ఫరెన్స్‌కు బలమైన ప్రత్యర్థిగా రూపుదిద్దారు. కాశ్మీర్‌లో భారత అనుకూల, వేర్పాటువాద శక్తులకు దూరంగా మధ్యేవాద రాజకీయ వైఖరిని ఆయన అనుసరించారు. అయితే, సైద్ధాంతికంగా పూర్తి విరుద్ధమైన బిజెపితో పొత్తుతో 2015లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత పిడిపికి వీర విధేయులు దూరమయ్యారు. బిజెపితో పొత్తు విచ్ఛిన్నమైన తరువాత మెహబూబాకు కష్టాలు మరింత పెరిగాయి. ఆమె నాయకత్వ సరళిని ప్రశ్నిస్తూ మాజీ ఎంఎల్‌ఎలు కొందరితో సహా సీనియర్ నేతలు పలువురు పిడిపి నుంచి నిష్క్రమించారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక, పంచాయతీ ఎన్నికలను ఆమె బహిష్కరించడం ఆమె పార్టీ బలాన్ని మరింత క్షీణింపచేసింది.

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రిగా మెహబూబా ముఫ్తీ క్రితం సంవత్సరం మే నెలలో అన్న మాటలకు ఆమె ప్రస్తుత వైఖరి పూర్తి విరుద్ధంగా ఉన్నది. కాశ్మీర్ ప్రజలను ఊబిలో నుంచి బయట పడేయగల సత్తా ప్రధాని నరేంద్ర మోడీకే ఉందని అప్పట్లో మెహబూబా ముఫ్తీ అన్నారు. ప్రధాని తగిన ఆదేశాలు ఇస్తే తప్ప కాశ్మీర్‌లో శాంతి పునరుద్ధరణకు చర్చల ప్రక్రియ ప్రారంభించేందుకు సన్నాహకాలకు నాంది పడదనడంలో సందేహం ఏమాత్రం లేదు. దాయాది దేశం పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం, గూఢచారి సంస్థ ఐఎస్ఐ, వాటి అండ ఉన్న ఉగ్ర సంస్థల ధర్మమా అని కాశ్మీర్ లోయ అంతటా అస్తవ్యస్త పరిస్థితులు బాగా పాతుకుపోయాయి. సరిహద్దు ఆవలి నుంచి లభిస్తున్న ప్రేరణతో సాయుధులైన తీవ్రవాదులు పూర్తి స్థాయిలో సాగిస్తున్న హింసాకాండను అరికట్టే సామర్థ్యం, హంగులు రాష్ట్ర పోలీస్ బలగాలకు లేకపోవడమే ఇందుకు కారణం. ముఫ్తీ అన్న ఆ మాటలను బట్టి తనది చాలా దయనీయ స్థితి అని ఆమె వేదాంత ధోరణిలో అంగీకరిస్తున్నట్లు కనిపించింది. ఆమె రాజకీయ నాయకత్వం ఎంతటితో కూడా ఇది సూచిస్తోంది. పార్లమెంట్‌లో తమ ఎన్‌డిఎకు గల బలాన్ని పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌ను ఊబి నుంచి రక్షించే సత్తా ఉన్న ఏకైక నేత నరేంద్ర మోడీయేనని మెహబూబా ముఫ్తీ సూచించారు. ఆమె మళ్లీ ఈ విధంగా వ్యవహరించడం ఆమెకు ఏమాత్రం సముచితం కాదు.

సూర్య లేఖ

హేతువాద పితామహుడు త్రిపురనేని

తెలుగుసాహిత్యంలో ప్రజాకవి వేమన తర్వాత సమాజంలో పాతుకుపోయిన మూఢ నమ్మకాలను చీల్చిచెండాడిన వ్యక్తి కవిరాజు త్రిపురనేని రామస్వామి. ముఖ్యంగా పురాణాలు రామాయణ-భారతాలు, గీత ప్రభావం సమాజంపై ఉంది. వాటి ప్రభావం నుండి బయటపడనిదే మూఢ నమ్మకాలు పోవని భావించిన త్రిపురనేని ఆ పునాదులను బద్దలు కొట్టేందుకు మత గ్రంధాలైన రామాయణం, భారతం, గీతలపై గురిపెట్టి అందులోని మురికిని, కాలుష్యాన్ని దుర్గంధాన్ని ఎత్తిచూపారు.

కృష్ణా జిల్లా అంగలకుదురులో 1887 జనవరి 15న రైతు కుటుంబంలో జన్మించారు. సూద్రునికి సంస్కృతం నేర్పరాదన్న నియమాన్ని చిన్నప్పుడే ఎదుర్కొన్నాడు. చివరికి సంస్కృతం నేర్చుకుని బాల్యంలోనే చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి గార్లతో కలసి శతావధానాలు చేశారు. 1914లో డబ్లిన్ వెళ్ళి బారిస్టరు చేసారు. 1922లో తెనాలిలో లాయరుగా చేరారు. 1925 నుండి తెనాలి మునిసిపల్ ఛైర్మనుగా రెండుసార్లు ఎన్నికయ్యారు. చాలా సమయ స్ఫూర్తిగా, చతురతతో మాట్లాడేవారు. 1926 నుండి మూడుసార్లు ఆంధ్ర యూనివర్సిటీకి సెనేట్ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1929లో ఆంధ్ర మహాసభ వారు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు ప్రతిపాదించగా కడప కోటిరెడ్డి అధ్యక్షతన త్రివురేనిరామస్వామికి కవిరాజు బిరుదు ప్రదానం చేశారు. 1942 ఏప్రిల్ 25న గుడివాడలో కవిరాజును గజారోహణంతో ఊరేగించారు. ఆయన రాసిన గ్రంధాలలో సూత పురాణం ప్రముఖమైంది. దేవుళ్ళకే కూడులేదని సూత పురాణం రెండోపద్యంలో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఇలిల్లు_ దిరిగెడు తిరిగెడి ఇల్లాలు కోసమై దైత్యారివురుర తరలుచుండ, పొట్టకూడునులేక కట్టుబట్టయులేక త్రివురారి ముష్టికై తిరుగుచుండ, పెండ్లిపేరంటం పెద్దదిక్కులేక క్రీస్తు సిలువపై ట్రెళ్ళుచుండ, క్రవ్వించి రేగు శత్రువులcగాంచి మహమ్మదిరుగురికి గుడారమెత్తుచుండ, వీరిపాల్పడి నెను మొరపెట్టుకొన్న, చెంతకుచేరి నాగోదు చెప్పుకున్న,అర్తురా !తీర్తురా !అడియాసగాక ఇట్టివారికి జోతలుపెట్టు తేల అనిచాలాచక్కగా దేవుళ్ళదీనగాథను వివరించారు. ఇంకా పౌరోహిత్యానికి మరణశయ్య అన్నట్లుగా మంత్రాల రహితంగా వివాహాలనుప్రవేశపెట్టారు. కురుక్షేత్ర సంగ్రామం, ఖునీ, కుప్పుస్వామిశతకం, భగవద్గీత, మొదలైనెన్నో గ్రంధాలు రాశారు. చివరికి అతి పిన్న వయసులో 1943 జనవరి 16న కన్ను మూశారు. ఈ నెల 15న ఒంగోలులోని ప్రెస్ క్లబ్‌లో హేతువాద సంఘం కవిరాజు జయంతి సభ నిర్వహిస్తోంది.

– నార్నె వెంకట సుబ్బయ్య, హేతువాద సంఘం

ఓట్ల వేటలో సమిధలు ఓటర్లేనా !



ఇస్మా రాజేష్‌బాబు,
'సూర్య' అమరావతి బ్యూరో చీఫ్,
96520 39780

- సాధ్యం కాని హామీలతోనే జనంలోకి
- సంక్షేమ పథకాలే ఆలంబనగా టీడీపీ
- రైతు బాటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
- కొత్తతరం రాజకీయమంటున్న జనసేనాని

'సార్వత్రిక ఎన్నికల వేళ నవ్యాంధ్రలో రాజకీయ పార్టీలు ఇస్తున్న హామీలు నెరవేరుతాయా ? లేదా ? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎన్నికల సమయంలో పార్టీలు ఇచ్చే అన్ని హామీలకు సరిపడా రాష్ట్ర బడ్జెట్ సరిపోతుందా అన్నది ఆలోచించకుండా ఎడాపెడా ఓటర్లను మభ్యపెట్టేలా నేతలు ప్రకటించే వరాలు నీటి మూటలుగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం అధికార పార్టీ నవ్యాంధ్రలో అమలు చేస్తున్న రైతు రుణమాఫీకి భిన్నంగా వైఎస్ఆర్‌సీపీ రైతులకు పెట్టుబడిసాయం రూ.12,500 ఇస్తామని ప్రకటించి ఎన్నికల బరిలోకి దిగుతోంది. ఈసారి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బరిలోకి దిగుతామని ప్రకటించిన జనసేనాని పవన్‌కళ్యాణ్ డబ్బుతో పనిలేకుండా కొత్తతరం రాజకీయాలకు నాంది పలుకుతామని చెబుతున్నారు. రాజకీయ పార్టీల ఓట్ల వేటలో చివరకు ఓటర్లే సమిధలుగా మారే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు...'

బడుగు, బలహీన వర్గాల మద్దతు లేకుండా ఏ రాజకీయ పార్టీ అయినా మనుగడ సాధించడం కష్టం. అందుకే ఎన్నికల సమయంలో వారి ఓట్లను పొందేందుకు ఎత్తుగడలు వేస్తుంటాయి. ఈ ఎత్తుగడల్లో భాగంగా అణగారిన వర్గాలకు వల వేస్తాయి. ప్రస్తుతం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర బడ్జెట్ సరిపోతుందా ? లేదా అన్న విషయాన్ని పక్కనపెట్టి అధికారమే పరమావధిగా హామీల వర్షం కురిపిస్తున్నాయి. పేదలకు ఇస్తున్న పింఛన్లతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన స్కాలర్‌షిప్‌లకు ఏటా కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. ఇక విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ కూడా అరకొరగానే ఉంటోంది. రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని పదేపదే ప్రకటించే పార్టీలు ఎన్నికల సమయంలో వారికి ఇస్తున్న హామీలను తరువాత పట్టించుకోవడంలేదు. రైతు ఆత్మహత్యలు జరుగుతున్నా వారికి అందే సాయం అరకొరగానే ఉంటోంది. ఇక డబ్బులపై వ్యామోహం లేదని చెబుతున్న ప్రతిపక్ష నేత జగన్ ఒక్కసారి అధికారం ఇస్తే 30 సంవత్సరాలు ప్రజలకు మంచి చేస్తాననడం వెనక అధికారకాంక్ష లేదా అన్న



ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. వ్యవసాయానికి పగటిపూట 9గంటల ఉచిత విద్యుత్‌తోపాటు రైతులకు బ్యాంకుల నుంచి వడ్డీలేని పంట రుణాలు, ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.12,500 వంతున సాగు పెట్టుబడి, ఉచితంగా వ్యవసాయ బోర్లు, రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, సాగుకు ముందే పంటల కొనుగోలు ధరల వెల్లడి, ఆత్మహత్య చేసుకున్న ఒక్కో రైతు కుటుంబానికి వైఎస్ ఆర్‌బీమా కింద రూ.5లక్షల చెల్లింపు వంటి హామీల అమలు సాధ్యాసాధ్యాలపై జోరుగా చర్చ సాగుతోంది.

ఇప్పటికే హద్దులు మీరిన పద్దు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం ఓవర్‌డ్రాఫ్ట్‌లో ఉంది. రిజర్వుబ్యాంకు నిల్వల్లో రాష్ట్రం ఇప్పటికే ఆదాయాన్ని మంచి అదనపు నిధులను వాడుకుంది. ఓ వైపు పెద్దమొత్తంలో చెల్లింపులు చేయాల్సి ఉంది. రాబడులు లేవు. ఇప్పటికే పరిమితికి మించి నిధులను వాడేశారు. చేబదులు, ట్రెజరీ బయానాలు సైతం దాటి అదనంగా రూ.450కోట్లు వాడారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ వద్ద రూ.8వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రూ.450కోట్ల ఓవర్‌డ్రాఫ్ట్ ఉండడంతో ఆ మొత్తంపై ఆరు శాతం వరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే దాదాపు ఏడు పనిదినాల వరకు ఈ ఓవర్‌డ్రాఫ్ట్ కొనసాగుతోంది. నూతన రాజధాని నిర్మాణానికి రూ.1,09,000కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఇందులో కనీసం రూ.37,437 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 15వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు.

2 లక్షల కోట్లు దాటనున్న బడ్జెట్

గత ఏడాది బడ్జెట్‌ను రూ.1,93,00 కోట్లతో ప్రభుత్వం శాసనసభలో ప్రతిపాదించింది. ఆ బడ్జెట్ ఈ సారి రూ.2లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది. కేవలం ఒక్క నిర్వహణ వ్యయమే ప్రతి సంవత్సరం 5 శాతం అదనంగా ఉంటోంది. అదీ కాక ఉద్యోగులకు, పింఛనుదారులకు రెండు డిఏలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇతరత్రా కేటాయింపులను పెంచక తప్పని పరిస్థితి ప్రభుత్వానిది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు అంచనాలకు మించి రాష్ట్ర సొంత ఆదాయాలు సమకూరాయి. ఆ స్థాయిలో ఆదాయం వచ్చినా ఆర్థిక ఇబ్బందులు మాత్రం తప్పలేదు. రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రం రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉందని కేంద్రానికి నివేదిక పంపితే ఇప్పటి వరకు రూ.3,950 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఉద్యోగులకు కరవు భత్యం పెంపు వల్ల ప్రతినెలా ప్రభుత్వంపై రూ.69.91 కోట్లు భారం పడుతోంది. అలాగే ప్రతి ఏటా రూ.838.92 కోట్ల మేరకు భారం పడుతుంది. రైతు సంక్షేమంలో భాగంగా రూ.24వేల కోట్ల రుణ ఉపశమనంలో రూ.15,038 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశారు. అలాగే కౌలు రైతులకు రూ.3,098 కోట్ల రుణాలను ఇవ్వడం దేశంలోనే చరిత్ర అని ప్రభుత్వం చెబుతోంది. ఎన్‌టిఆర్ భరోసా కింద 47,31,774 మందికి పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. నాలుగు సంవత్సరాల్లో ప్రజల సంక్షేమానికి రూ.5,20,237 కోట్లు ఖర్చుచేశారు. అంగన్‌వాడీలు, వారి సహాయకుల జీతాలు, ఆశావర్కర్లు, హోంగార్డుల జీతాల పెంపుతో ప్రభుత్వంపై కోట్ల రూపాయల భారం పెరిగింది. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ వచ్చే ఏడాది నుంచి మరింత పెంచి ఇస్తామని రాజకీయ పార్టీలు ఓటర్లకు హామీ ఇస్తున్నాయి.

భారీ సభలతో బాబు ప్రణాళిక

మరోవైపు ప్రధాని నరేంద్రమోడీ వ్యతిరేక కూటమి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వేగవంతం చేశారు. రాహుల్‌గాంధీతోపాటు శరద్‌పవార్, కేజ్రీవాల్‌తో మంతనాలు జరిపి 19న కోల్‌కతాలో నిర్వహించే ర్యాలీకి పెద్ద సంఖ్యలో నేతలు తరలివచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు. వచ్చే నెలలో అమరావతిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు సాగుతున్నాయి. మొత్తం మూడు దశల్లో కూటమి సంఘటితమయ్యేలా బాబు ప్రతిపక్షాల నేతలతో వడివడిగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో బహిరంగంగా కలిసి పనిచేసే పార్టీలలో తెలుగుదేశం, ఎన్‌సీపీ, ఆర్‌జేడీ, డీఎంకే, ఆర్‌ఎల్‌ఎస్‌పీ, ఇండియన్ ముస్లిం లీగ్, జేఎంఎం, జనతాదళ్ (ఎస్), ఆర్‌ఎల్‌డీ, నేషనల్‌కాన్ఫరెన్స్ ఉన్నాయి. ఎన్నికల తేదీలు ప్రకటించాక టీఎంసీ, సమాజ్‌వాడీ, బీఎస్‌పీ కూడా రావచ్చు. ఎన్నికల తరువాత పలు పార్టీలు కూటమిలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ మూడు దశల్లోనూ బీజేపీ వ్యతిరేకపార్టీలే అధికంగా ఉన్నందున కూటమి సంఘటితమవుతుందని అంటున్నారు.

రాజకీయాలు వ్యాపారం కాదంటున్న పవన్

2019 సార్వత్రిక ఎన్నికల కోసం పవన్‌కళ్యాణ్ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నాల్లో పవన్ తలమునకలయ్యారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న జనసేనాని పార్టీ మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని, వామపక్షాలతో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతామని కూడా ప్రకటించేశారు. అయితే తన ప్రచారంలో తెలుగుజాతి కీర్తి ప్రతిష్టను నలుదిశలా చాటిచెప్పిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుపై చేసిన సంచలన వ్యాఖ్యలపై తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు. ఎన్టీఆర్ గతంలో మెదక్‌లో కుక్కను నిలబెట్టినా గెలుస్తుందని మాట్లాడారని, ఆ ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారన్న ట్వీట్ దుమారం రేపుతోంది. తన వెనుక లక్షలాదిమంది జనసైనికులు ధవళేశ్వరం అయినా, అనంతపురంలో అయినా వచ్చారని, అయినా తాను వారిని తలకెక్కించుకోనని పవన్ వ్యాఖ్యానించినట్లు జనసేన పార్టీ ట్వీట్ చేసింది. పవన్ తన పార్టీ గురించి, తన గురించి ప్రచారం చేసుకోవాలి కానీ, తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన ఎన్‌టిఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం పట్ల అభిమానులు మండిపడుతున్నారు. అలాగే ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటుకన్నా ముందే తన కామన్‌మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినట్లు చెబుతున్నారు. 2003లోనే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని, తనకు రాజకీయాలు వ్యాపారం కాదని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో డబ్బు ప్రభావిత రాజకీయాలు పెరిగాయని, ఏపీకి మేలు చేసేందుకే గతంలో మోడీకి మద్దతు ఇచ్చినట్లు పవన్ చెబుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల గోదాలోకి దిగిన అన్ని రాజకీయ పార్టీలు విజయం సాధించేందుకు ఇక ఎన్ని ఎత్తులు వేస్తాయన్నది వేచి చూద్దాం మరి.

ఆశలపల్లకిలో కాంగ్రెస్



సయ్యద్ నిసార్ అహ్మద్
సూర్య-పొలిటికల్ బ్యూరో
సెల్-780 101 9343

- హోదా అస్త్రంపైనే ఆశలు
- ఊపిరి పోసిన రాహుల్‌గాంధీ తొలి సంతకం హామీ
- తొణకక..బెణకక ముందుకు
- సీనియర్ నేతల రాక...మరి కొందరి నిష్క్రమణ
- పార్టీ నేతలు చేజారినా హస్తం నాయకత్వంలో కోల్పోని ఆత్మవిశ్వాసం
- బలంగా పెరుగుతున్న ఓటు బ్యాంకు

జాతీయ స్థాయిలో తమ పార్టీకి పెరుగుతున్న ఆదరణతో ఏపీ కాంగ్రెస్ శ్రేణుల్లో ధీమా పెరుగుతోంది. తమకు వ్యతిరేకంగా పుట్టుకొచ్చిన టీడీపీ స్నేహస్తం ఇవ్వడం వంటి పరిణామాలు హస్తం నేతల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పనైపోయిందన్న ప్రచారం సాగుతున్న సందర్భంలో టీడీపీ స్నేహస్తం అందించడం సహజంగానే హస్తం ఇంకా బలంగా ఉందన్న సంకేతం ప్రజల్లోకి వెళ్లేలా చేసింది. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆత్మస్థైర్యం నింపే అంశంగానే చెప్పవచ్చు. పార్టీ తెలంగాణలో కాంగ్రెస్‌తో జతకట్టి ఓడినా ఏపీలోనూ కలిసి పోవడం కోసం టీడీపీ సిద్ధంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కానీ పొత్తు ఉండకపోవచ్చు, పరోక్షంగా సహకరించుకోవచ్చు అన్నది తాజా సంకేతం.

ఈ పరిస్థితుల్లో దేశ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏపీకి ప్రత్యేక హోదాపై ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేసిన హామీ ప్రకటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ కోలుకొనే పరిస్థితికి వస్తోందని చెప్పవచ్చు. ఈ పరిణామాలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించే అవకాశాలున్నాయని చెప్పలేకున్నా, తన వంతుపాత్ర వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ప్రదర్శిస్తుందన్నది రాజకీయ విశ్లేషకుల భావన. రాష్ట్రవిభజన నిర్ణయంతో ఇక కాంగ్రెస్ పార్టీ విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తుడుచుకుపెట్టుకుపోయిందన్న పరిస్థితి నుంచి కాస్త ప్రస్తుతం కోలుకొంటుందని చెప్పవచ్చు. కాకలు తీరిన సీనియర్ నేతలు పార్టీకి దూరమైనా వ్యూహరచనలో దిట్టుడైన కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు పదునైన వ్యూహాలతో ఏపీ పీసీసీ రథసారథిగా ఉన్న ఎన్.రఘువీరారెడ్డి పోరాటపటిమతో తుడిచిపెట్టుకొని పోయే పరిస్థితి నుంచి కాంగ్రెస్ పార్టీ ఆశాజనకమైన వాతావరణంలోకి వచ్చింది. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీ తీవ్ర ప్రభావం చూపుతుందన్నదన్నది చెప్పలేకపోయినా ఇక కాంగ్రెస్ పార్టీ ఉండదు అన్న పరిస్థితిలోనుంచి మాత్రం ఈ ఇద్దరు నేతలు హస్తంను గట్టెక్కించారు అనడంలో ఎలాంటి సందేహంలేదు. కేంద్రంలో బీజేపీకి బలమైన ప్రత్యర్థిగా కాంగ్రెస్ ఎదగడంతో ఏపీలోనూ ఆ పార్టీకి ఆదరణ పెరుగుతూ వస్తోందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో, ఏపీకి ప్రత్యేక హోదా, విభజన బిల్లులోని హామీల అమలు వంటి వాటిపై కేంద్రంలో బీజేపీ సర్కార్‌ను తీవ్రస్థాయిలో విమర్శించడం, వాటిపై ఆందోళనలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సఫలీకృతమైంది. దీంతో గతేడాది 2016 కంటే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తన పునాదులను ఏపీలో పదిలం చేసుకోవడంలో సఫలీకృతమవుతోంది. ఇదే తరుణంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ గొడుగు కిందకు టీడీపీ చేరడంతో సహజంగానే ఏపీలో కాంగ్రెస్ పాత్ర కీలకంగా మారింది. అదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి, కర్నూలుజిల్లాకు చెందిన సీనియర్ నేత బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇలా సీనియర్ల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం పెరిగింది. టీడీపీకి కాంగ్రెస్‌కు దగ్గరవ్వడం వల్ల హస్తం నేతలు కొందరు జనసేనలోకి కూడా వెళ్లారు. అయినా ఏపీకి ప్రత్యేక హోదా అంశమే తమకు వచ్చే ఎన్నికల్లో కాపాడుతుందని వారు ధీమాను వ్యక్తంచేస్తున్నారు.

హస్తంకు ఆయువుగా మారిన కేవీపీ

రాష్ట్ర విభజన నిర్ణయంతో సర్వంకోల్పోయిన హస్తంపార్టీకి ఆ పార్టీ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు ఆయువుగా మారారు అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం వైసీపీ కంటే ఒక అడుగుముందుకేసీ కేవీపీ రామచంద్రరావు వేస్తున్న వ్యూహాలు కాంగ్రెస్‌కు జీవంపోస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, రాష్ట్రవిభభజన బిల్లులోని హామీలు ఇలా అనేక అంశాలలో కేవీపీ వ్యూహాలు కాంగ్రెస్ పార్టీకి అస్త్రాలుగా కలిసొస్తున్నాయి. ఏపీలో ప్రత్యేక హోదా అజెండా తెరపైకి తేవడంలోనే కాదు ఆ అంశం మరుగున పడకుండా సజీవంగా ఉండేలా చేయడంలో కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు వ్యూహరచన ప్రధానంగా చెప్పవచ్చు. ఏపీకి ప్రత్యేక హోదా నినాదం టీడీపీ, బీజేపీ సర్కార్ ఏర్పడ్డ తొలినాళ్లలో తెరపైకి రాగా ఆ తరువాత అది మరుగునపడే పరిస్థితులు నెలకొన్న తరుణంలో రాజ్యసభలో కేవీపీ రామచంద్రరావు ఆ అంశంపై ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లు హోదా అంశానికి తిరిగిజీవం పోసింది. దీంతో ప్రత్యేక హోదా అంశాన్ని మర్చిపోయిన అన్ని పార్టీలు వాటిని మళ్లీ స్మరించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అస్త్రాలు ప్రభు త్వంపై ఎక్కిపెట్టేటప్పుడు సమయం, సందర్భాలను చూసి పదునుపెట్టాలన్న విషయాన్ని కేవీపీ రామచంద్రరావు తన చర్యల ద్వారా చేపట్టి హస్తం పార్టీకి బలంగా మారారు. తమిళనాడులోని సంప్రదాయపడుగు జల్లికట్టును సుప్రీం కోర్టు నిషేధిస్తే ఆ రాష్ట్ర సీఎంతో పాటు ప్రతిపక్షపార్టీలన్నీ ఏకమై కేంద్రంపై ఒత్తిడి తెచ్చాయి. జల్లికట్టు జరిగేలా కేంద్రంపై ఒత్తిడిపెంచి సఫలీకృతమయ్యాయి. సరిగా ఆ సమయంలో కేవీపీ రామచంద్రరావు ఏపీకి ప్రత్యేక హోదాపై కేంద్ర, రాష్ట్రాలకు లేఖలు రాయడంతో పాటు ఏపీకి ప్రాణవాయివుగా ఉన్న ఈ అంశంపై జల్లికట్టు తరహాలో పోరాటం చేయాల్సి ఉందని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం బలంగా మారడానికి కేవీపీ చేసిన వ్యూహరచన కారణమని చెప్పవచ్చు. ఇలా కాంగ్రెస్ పార్టీకి కేవీపీ రామచంద్రరావు పునర్జీవం చేయడంలో తన వంతు పాత్రను విశేషంగా పోషిస్తున్నారు. ఇక పోలవరం ప్రాజెక్టుకు అసలు అంకురార్పణంచేసిందే కాంగ్రెస్ పార్టీ అని సాక్ష్యాలతో ప్రభుత్వానికి లేఖలు రాసి ఇరకాటంలో నెట్టడంలో కేవీపీ సఫలీకృతం అయ్యారు. దీంతో కాంగ్రెస్‌కు పోలవరం ప్రాజెక్టు క్రెడిట్‌ను తెచ్చిపెట్టే విషయంలో కేవీపీ పాత్ర కీలకమైంది. ఇలా కాంగ్రెస్ పార్టీకి అన్నీతానై కేవీపీ రామచంద్రరావు పరోక్షంగా నాయకత్వం వహిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

రథసారథి రఘువీరారెడ్డి భేష్ ?

పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు ఏపీపీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి సాగిస్తున్న విశ్వప్రయత్నాలు కాస్తో, కూస్తో ఫలిస్తున్నాయి. నిరంతరం ప్రజాపోరాటాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు వెళ్లేలా చేయడంలో ఎన్.రఘువీరారెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఆ పార్టీకి కొంతమేర కలిసొస్తున్నా ఇంకా పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నేతలు ఆ స్థాయిలో జనంలోకి వెళ్లకపోవడం పార్టీకి మైనస్‌గా మారుతోంది. స్టార్ ఇమేజ్ ఉన్న చిరంజీవి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనకపోవడం, సినీమాలకు పరిమితం కావడం, ఒకప్పుడు కేంద్ర మంత్రులుగా తమ ఇలాఖాలో హవా నడిపించిన సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా చురుకైన పాత్ర పోషించకపోవడం కాంగ్రెస్ పార్టీకి మైనస్‌గా మారుతోంది.

సీనియర్లే అండా ?

రాష్ట్రవిభజన నిర్ణయంవల్ల కాంగ్రెస్ పార్టీని వీడి ఏపీలోని చాలా మంది నేతలు టీడీపీ, వైసీపీలలో చేరినా ఇంకొంత మంది నేతలు ఏ పార్టీలో వెళ్ల లేక కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోయారు. కాంగ్రెస్‌లో భవిష్యత్తులేదని నాడు తెలినా తమ స్థాయిని దిగజార్చుకొని టీడీపీ, వైసీపీలోకి వెళ్లలేమని కొందరు సీనియర్లు కాంగ్రెస్‌లోనే ఉండిపోయారు. కానీ కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని తప్పడంతో, జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ దీనిపై పోరాడటం ఏపీ హస్తం నేతల్లో నూతనోత్సాహం పెంచింది. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండి మౌనంగా ఉన్న నేతలు సైతం ఏపీకి ప్రత్యేక హోదా అంశం సెంటిమెంటుగా మారుతున్న తరుణంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న సందర్భాలు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని కూడా కాంగ్రెస్ అధిష్ఠానం తిరిగి పార్టీలో చేర్చుకొంది. దీంతో చిత్తూరుజిల్లాలో కాంగ్రెస్‌లో ఆశలు పెరిగాయి. అదే విధంగా కర్నూలుజిల్లాలో కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి మళ్లీ చురుకైన పాత్ర పోషిస్తుండటం, అదే జిల్లాకు చెందిన పేరు మోసిన నేత బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కూడా ఆయన కాంగ్రెస్‌లోకి తీసుకురావడంతో ఆ జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీలో ధీమా పెరుగుతోంది. మరోవైపు అనంతపురం జిల్లాలో ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి శైలజానాథ్ కూడా ఉండటంతో ఆ జిల్లాలోనూ హస్తం నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇంకా పార్టీలోని సీనియర్ నేతలు పళ్లం రాజు, వట్టి వసంత్‌కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అదే సంధ్బంలో వచ్చే ఎన్నికల నాటికి టీడీపీ, వైసీపీలో టిక్కెట్లు దక్కని నేతలు జనసేన వైపు కంటే తమవైపే ఎక్కువగా మొగ్గుచూపే అవకాశముందని కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తోంది. ఈ తరుణంలో ఆ నేతల రాకతో ఏపీలో టూ డిజిట్ స్థానాలు సాధించి సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశముంటే వాటిలోకీ రోల్ పోషించాలని హస్తం ఉవ్విళ్లూరుతోంది. అటు, ఇటు వలసల కారణంగా టీడీపీ, వైసీపీలలో పాత, వలసగా వచ్చిన కొత్త నేతల మధ్య గ్రూపు రాజకీయాలు సాగుతున్న విషయం తెలిసిందే.



ఏపీ రాజకీయాలలో పట్టుకై యత్నం ?

దేశంలో తమ పార్టీ రాజకీయ సంక్షోభం ఎదుర్కోన్నప్పుడు తనకు అండగా నిలిచిన ఒకప్పటి ఉమ్మడి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌పై కాంగ్రెస్ అధినాయకత్వం ప్రత్యేక దృష్టిసారించినట్లు సమాచారం. అందులో భాగంగానే ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో పట్టుసాధించేందుకు కాంగ్రెస్ నాయకత్వం వ్యూహాలను రచిస్తోంది. ఇక విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయానికి వస్తే రాష్ట్రవిభజన నిర్ణయం వల్ల ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయిన విషయం తెలిసిందే. అయితే అనూహ్యంగా నాలుగేళ్లలో రాజకీయ పరిణామాలు తనకు అనుకూలంగా మారుతుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా ఈ రాష్ట్రంలో పట్టుసాధించేందుకు సిద్దమవుతోంది. ఏపీకి ప్రత్యేక హోదా పేరుతోనే వచ్చే 2019 ఎన్నికల్లో అన్ని పార్టీలు పోటీకి సిద్ధమవుతున్న తరుణంలో బీజేపీపై పోరాటంతోనే అన్ని పార్టీలకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే నాలుగేళ్లగా బీజేపీతో టీడీపీ కలిసుండి ఎన్నికలు ఏడాది ముందు ఉండటంత ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చి పోరాటం చేస్తోంది. దీంతో హోదాపై టీడీపీ చేస్తున్న పోరాటంతో ఏపీలో ఆ పార్టీ ఎంతవరకు విశ్వసనీయతను సాధించుకొంటుందన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సాగుతున్న ప్రశ్న. అదే సందరక్భంలో ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ తొలినుంచి పోరాటం చేస్తున్న కేంద్రంలోని మోడీ సర్కార్‌పై తీవ్రంగా పోరాటం చేయడంలేదని, కేవలం టీడీపీనే టార్గెట్ చేస్తుందన్న విమర్శలతోపాటు ఎన్నికల అనంతరం కమలంతో దోస్తీ కడుతుందన్న ప్రచారం కూడా వై.ఎస్.జగన్‌కు కొంత మైనస్‌గా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక జనసేన పార్టీ కూడా హోదాపై, ఇతర సమస్యలపై పోరాటం చేస్తున్నా దాని ప్రభావం కొన్ని ప్రాంతాలకే పరిమితం అన్న చర్చ సాగుతోంది. దీంతోపాటు చేజారిన నేతలు, ఇతర పార్టీల నేతలు తమవైపు రావడంతో కాంగ్రెస్ అధినాయకత్వం వచ్చే ఎన్నికల్లో తన సత్తా చాటాలని, సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశముంటే తాను అందులో కీలకపాత్ర పోషించే స్థాయికి ఎదగాలని హస్తం హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకోసం ఇప్పటినుంచే తమ ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ మమ్మురం చేస్తోంది.



రూ. 1312కే అన్‌లిమిటెడ్ కాలింగ్

న్యూఢిల్లీ : మార్కెట్‌లో దూసుకువెళుతున్న రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ , వొడాఫోన్ ఆఫర్లకు అనుగుణంగా మరో ప్లాన్‌తో వినియోగదారులను ఆకట్టుకునేందుకు బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఆఫర్ ప్రకటించింది. తాజాగా ఏడాది వాలిడిటీతో ప్రీపెయిడ్ ప్లాన్‌ను సంస్థ తీసుకువచ్చింది. రూ. 1312 రీచార్జ్‌తో 365 రోజుల పాటు అన్‌లిమిటెడ్ కాలింగ్ అందిస్తోంది. ముంబయి, ఢిల్లీలో ఉన్న కస్టమర్లు మినహా దేశంలోని అన్ని సర్కిళ్ల వినియోగదారులు ఈ ఆఫర్‌లో భాగంగా అన్‌లిమిటెడ్ లోకల్, ఎస్టీడీ కాల్స్ చేసుకునే వెసులుబాటును బీఎస్ఎన్ఎల్ కల్పిస్తోంది. నూతన ప్లాన్‌లో ఉచితంగా 1000 ఎస్సెమ్మెస్‌లు, 5 జీబీ (2 / 3) డేటాను వినియోగించుకోవచ్చు. డేటా అయిపోగానే యాడ్ ఆన్ డేటా ప్యాక్‌లతో యూజర్లు ప్రత్యేక రీచార్జి చేసుకుంటే పరిమితి మేరకు డేటా వాడుకోవచ్చు. ఈ ప్లాన్ కింద ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ సర్కిళ్లలో ఉన్న యూజర్లు పాటలను రింగ్ టోన్లుగా ఎంపిక చేసుకోవచ్చు. ప్లాన్‌ను ఎంచుకున్న తొలి 90 రోజుల పాటు ఆఫర్ వర్తించనున్నది.

ఆ ఉద్యోగాల్లోకి మహిళలను తీసుకోవద్దు

● ట్రెనింగ్ విభాగానికి రైల్వే శాఖ వినతి ● భద్రతా పరమైన ఇబ్బందులు ఉన్నాయనే ఈ సూచన ● డ్రైవర్లు, పోర్టర్లు, గార్డు, ట్రాక్‌మెన్ పోస్టులు కష్టమైనవి ● కఠినమైన పనులు కావడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం

న్యూఢిల్లీ : రైల్వేలోని డ్రైవర్లు, పోర్టర్లు, గార్డు, ట్రాక్ (వి)మెన్ వంటి పోస్టుల్లో విధులు కఠినంగా ఉంటాయని, పైగా భద్రతపరమైన ఇబ్బందులు ఉన్నందున అటువంటి పోస్టులకు మహిళలను తీసుకోవద్దని ఉన్నతాధికారులు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్ విభాగానికి లేఖ రాశారు. రైల్వే శాఖలో దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులు ఉండగా వారిలో మహిళల సంఖ్య 2 నుంచి 3 శాతం వరకు ఉంది. వారిలో చాలా మంది డెస్కుల్లో, కార్యాలయాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. డ్రైవర్లు, పోర్టర్లు, గార్డులు, ట్రాక్‌మెన్ ఉద్యోగాల్లోనూ కొందరు పని చేస్తున్నారు. ఒక రైలులో సాధారణంగా ఇద్దరు డ్రైవర్‌లు మాత్రమే ఉంటారు. గార్డులు రైలు చివరి బోగీలో ఉంటారు. పోర్టర్లు స్టేషన్లలో బరువైన లగేజీలు ఎత్తాలి. రైల్వే ట్రాక్‌ల పరిశీలనకు ట్రాక్(ఉ)మన్‌లు ఒంటరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఇటువంటి సమయాల్లో వారికి ఇబ్బందులు ఎదురవుతాయనే ఇలా కోరుతున్నట్లు పేర్కొంది. ఈ విధంగా కోరడంలో మహిళల పట్ల తమకు ఎటువంటి వివక్షా లేదని, వారి భద్రత దృష్ట్యా మాత్రమే



ఈ సూచన చేస్తున్నామని పేర్కొంది. కొన్ని పోస్టుల్లో పని వాతావరణం మహిళలకు సానుకూలంగా ఉండదని, కొన్ని సమయాల్లో భద్రతపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, అందుకే ఈ పోస్టుల్లో పురుషులను మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రయినింగ్ విభాగం ఇంత వరకు స్పందించ లేదు. ఉద్యోగుల యూనియన్ మాత్రం దీనిని తప్పు పట్టుతోంది. మహిళలను తీసుకోకుండా ఉండే బదులు, వారికి సదుపాయాలను మెరుగుపరిస్తే బాగుంటుందని యూనియన్ సభ్యులు సూచిస్తున్నారు. రైల్వేలో మహిళలకు సరైన మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్లే భద్రత సాకుతో మహిళలకు ఉద్యోగాలు ఇచ్చేందుకు రైల్వే శాఖ అడ్డుపుల్ల వేస్తోందని ఆరోపించారు.

ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్



న్యూఢిల్లీ : తమ వినియోగదారులను ఆకట్టుకు నేందుకు భారతీ ఎయిర్‌టెల్ మరో కొత్త ఆఫర్ ప్రకటించింది. కస్ట మర్లు ఎంపిక చేసుకున్న బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌తో 1టీబీ బోనస్ డేటాను ఆఫర్ చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. వినియోగదారులు ఎంపిక చేసుకున్న సర్కిళ్లలో రూ. 799 ప్లాన్‌తో 500 జీబీ బోనస్ లభిస్తుందని సంస్థ సూచించింది. ఈ ఆఫర్ మార్చి 31 వరకు ఉంటుందని కంపెనీ తెలియజేసింది. రూ. 999 బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌తో నెలకు 100 ఎంబీపీఎస్ వేగంతో 250 జీబీ డేటా ఇవ్వనున్నారు. బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ రూ. 1999తో 1000 జీబీ లేదా 1 టీబీ బోనస్ డేటాను అందించనున్నట్లు కంపెనీ తెలిపింది.

కొత్త ఫీచర్లతో ఆనర్ వ్యూ 20 స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ : తమ వినియోగదారులకు చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ హువేయి సబ్ బ్రాండ్ ఆనర్ శుభవార్త అందించింది. ఈ నెల 29న భారత మార్కెట్‌లో ఆనర్ వ్యూ 20 స్మార్‌ఫోన్‌ను విడుదల చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఫోన్ ధర రూ. 40 వేలు ఉంటుందని సంస్థ తెలియజేసింది. అమెజాన్ ఇండియా, ఆనర్ స్టోర్స్ ద్వారా కస్టమర్లు ఫోన్లను కొనుగోలు చేయవచ్చని కంపెనీ సూచించింది. ఈ నెల 15 నుంచి ప్రీ బుకింగ్ ప్రారంభమవుతుందని సంస్థ తెలిపింది. చైనా మార్కెట్‌లో 25 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా సెన్సార్, 48 మెగాపిక్సెల్ రియర్ కెమెరాతో పాటు హైలైట్ ఫీచర్లు ఉన్న ఆనర్ వీ20 స్మార్ట్ ఫోన్‌ను విడుదల చేశారు. ఆనర్ వీ20 ఫోన్ రూ. 30400 ఉంటుందని కంపెనీ వెల్లడించింది.

రెడ్‌మి స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు ప్రారంభం



న్యూఢిల్లీ : తమ వినియోగదారులకు చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ సంస్థ షావోమి శుభవార్త అందించింది. భారత మార్కెట్‌లో రెడ్‌మి 6ఏ స్మార్ట్ ఫోన్‌ల అమ్మకాలు ప్రారంభమైనట్లు కంపెనీ తెలియజేసింది. తొలిసారిగా ఓపెన్ సేల్‌ను ఆరంభించినట్లు షావోమి సంస్థ తెలిపింది. అమెజాన్ ఇండియా, ఎంఐ.కాం వెబ్‌సైట్ల ద్వారా ఈ ఫోన్లను కొనుగోలు చేయవచ్చని కంపెనీ సూచించింది. 16 జీబీ స్టోరేజ్, 32 జీబీ స్టోరేజ్ వేరియంట్ రెడ్‌మి 6ఏ స్మార్ట్ ఫోన్ రూ. 5999 లభిస్తుందని సంస్థ వెల్లడించింది. రెడ్‌మి ఫోన్ ఫీచర్స్ ఇలా ఉన్నాయి. 3000 ఎంఏహెచ్ బ్యాటరీ, 2 జీబీ ర్యామ్, 16 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్ రూ. 5999, 2 జీబీ ర్యామ్, 32 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్ రూ. 6999, 3 జీబీ ర్యామ్, 32 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్ రూ. 7999, 3 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్ రూ. 8999 లభిస్తుందని షావోమి సంస్థ తెలియజేసింది.

ఎంఐ సౌండ్‌బార్ స్పీకర్లను విడుదల చేసిన షావోమి



ముంబయి : చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ షావోమి ఎంఐ సౌండ్‌బార్‌ను విడుదల చేసింది. భారత మార్కెట్‌లోకి ఎంఐ సౌండ్‌బార్ హోమ్ స్పీకర్లను ప్రవేశపెట్టినట్లు షావోమి సంస్థ తెలియజేసింది. 30 సెకన్లలో ఎంఐ సౌండ్‌బార్ స్పీకర్లు సెట్ అవుతాయి. దీనితో పాటు షావోమి రెండు కొత్త ఎంఐ ఎల్ఈడీ టీవీలను విడుదల చేసింది. రెండు 20 ఎంఎం డోమ్ స్పీకర్లు, రెండు 2.5 అంగుళాల ఊఫర్స్ ఉంటాయి.ఎంఐ సౌండ్‌బార్ ధర రూ. 4999, ఈ నెల 16 మధ్యాహ్నం 12 గంటల నుంచి స్పీకర్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది. ఎంఐ.కాం. ఎంఐ హోమ్ స్టోర్స్ ద్వారా వీటిని కొనుగోలు చేయవచ్చని సంస్థ సూచించింది. ఎంఐ టీవీ 4ఎక్స్ ప్రో 55 అంగుళాల టీవీ, ఎంఐ టీవీ 4ఏ ప్రో 43 అంగుళాల మోడళ్లను భారత మార్కెట్‌లో ప్రవేశపెట్టింది.

శాంసంగ్ గెలాక్సీ జే6 స్మార్ట్ ఫోన్‌పై మరో ఆఫర్




న్యూఢిల్లీ : తమ కస్టమర్లను ఆకట్టుకునేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ మల్టీనేషనల్ టెక్నాలజీ కంపెనీ శాంసంగ్ మరో ఆఫర్ ప్రకటించింది. శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్‌లపై ధరను భారీగా తగ్గిస్తున్నట్లు సంస్థ తెలియజేసింది. శాంసంగ్ గెలాక్సీ జే6 స్మార్ట్ ఫోన్‌పై రూ. 1000 వరకు తగ్గించినట్లు సంస్థ తెలిపింది. ప్రస్తుతం శాంసంగ్ గెలాక్సీ జే6 స్మార్ట్ ఫోన్ రూ. 10490 ధరకు అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. భారత మార్కెట్‌లో ఈ ఫోన్‌ను విడుదల చేసినప్పటి ధర రూ. 11490గా ఉండేది. అమెజాన్ ఇండియా, ఫ్లిప్‌కార్ట్, శాంసంగ్ ఇండియా ఈ-స్టోర్లలో కొత్త ధరలతో ఈ ఫోన్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలియజేసింది.

ఈ వారాన్ని నష్టాలతో ముగించిన మార్కెట్లు

● 96 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 26 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● క్యూ3 ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల అప్రమత్తత

ముంబయి : వారాంతాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగించాయి. మార్కెట్లు శుక్రవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైనప్పటికీ మధ్యాహ్నం నుంచి నష్టాల్లోకి జారుకున్నాయి. మూడవ త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తతను పాటిస్తుండడమే దీనికి కారణం. గురువారం కూడా మదుపర్ల జాగ్రత్తతో సూచీలు నష్టాలతోనే ముగిశాయి. శుక్రవారం సెన్సెక్స్ 80 పాయింట్లకు పైగా లాభంతో ప్రారంభం కాగా, నిఫ్టీ 10800 పైన ఆరంభమైంది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 96 పాయింట్లు నష్టపోయి 36009కి పడిపోయింది. నిఫ్టీ 26 పాయింట్లు కోల్పోయి 10795 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, భారతి ఇన్‌ఫ్రాటెల్, టీసీఎస్ తదితర కంపెనీలు నష్టపోయాయి. హిందా ల్కో, ఐఓసీ, ఓఎన్జీసీ, యూపీఎల్, ఐటీసీ తదితర కంపెనీలు లాభపడ్డా యి. శుక్రవారం ఎన్ఎస్ఈలో ఐటీసీ, యూపీఎల్, ఐఓసీ, ఓఎన్‌జీసీ, హిందాల్కో తదితర కంపెనీల షేర్లు లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, భారతి ఇన్‌ఫ్రాటెల్, టీసీఎస్, లార్సెన్ తదితర కంపెనీల షేర్లు నష్టపోయాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 70.54 వద్ద ట్రేడవుతోంది.



శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో
చిదంబరం భార్యపై చార్జిషీట్

● కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు ● సుదీప్తా సేన్, ఇతర నిందితులతో కలసి నళినీ కుట్ర ● సుదీప్తా సేన్ కంపెనీ ద్వారా రూ. 1.4 కోట్లు ఆమె తీసుకున్నారు

కోల్‌కతా : చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కేంద్ర మాజీ మంత్రి పి చిదంబరం భార్య నళినీపై సీబీఐ చార్జిషీట్ నమోదైంది. ఈ విషయాన్ని సీబీఐ ప్రతినిధి అభిషేక్ దయాళ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శారదా గ్రూప్ ప్రొప్రయిటర్ సుదీప్తా సేన్, ఇతర నిందితులతో కలసి నళినీ చిదంబరం నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి మాతంగ్ సిన్హ్ పై ఉన్న సెబీ, ఆర్వోసీ వంటి వివిధ సంస్థల దర్యాప్తులను లేకుండా చేయాలని ఆయన మాజీ భార్య మనోరంజన్ సిన్హ్ భావించారని, ఈ క్రమంలోనే సుదీప్తా సేన్‌కు నళినీ చిదంబరంను పరిచయం చేసినట్టు చెప్పారు. సుదీప్తా సేన్ కంపెనీ ద్వారా నళినీ చిదంబరం రూ. 1.4 కోట్లు అందుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయని అభిషేక్ దయాళ్ వివరించారు. కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టులో ఆమెపై ఈ చార్జిషీట్ దాఖలు చేసినట్టు తెలియజేశారు.



ఇకపై రైలు బయలుదేరిన తరువాత
ఖాళీ ఉన్న బెర్తుల వివరాలు తెలుసుకోవచ్చు

● హెచ్‌హెచ్‌టీ వ్యవస్థ అందుబాటులోకి ● రైలు కదిలాక రిజర్వేషన్‌పై ఆరా తీయచ్చు ● దక్షిణ మధ్య రైల్వే ప్రయోగాత్మకంగా అమలు



హైదరాబాద్ : రైల్వే రిజర్వేషన్ అనగానే కన్‌ఫర్మేషన్, వెయిటింగ్ లిస్టు, చార్ట్ ప్రిపేర్... ఇవే ఇప్పటి వరకు మనకు తెలిసిన అంశాలు. రైలు కదిలిన తరువాత ఆయా బోగీల్లో చాలా ఖాళీలు ఉన్నా మనకు తెలిసే అవకాశం లేదు. టీటీ వద్దకు వెళ్లి రిక్వెస్ట్ చేస్తే ఆయన దయా దాక్షిణ్యాలపై కేటాయింపు ఆధారపడి ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగా రైలు కదిలిన తరువాత ఎక్కడ ఉన్నా అప్పటికి ఉన్న ఖాళీ బెర్తుల వివరాలు తెలుసుకునే సదుపాయాన్ని దక్షిణ మధ్య రైల్వే తన ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం హ్యాండ్ హెల్డ్ టెర్మినల్స్ (హెచ్‌హెచ్‌టీ) వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ ఇండియా మిషన్‌లో భాగంగా తొలిసారి ఈ వ్యవస్థను దక్షిణ మధ్య రైల్వేలో డివిజనల్ రైల్వే మేనేజర్ అమిత్ పరదాన్ గురువారం ప్రారంభించారు. హెచ్‌హెచ్‌టీ పరికరాల ద్వారా రైలు ప్రయాణంలో టిక్కెట్లను తనిఖీ చేయనున్నారు. దీనితో రిజర్వేషన్ చేయించుకునే ప్రయాణికుల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. ఆయా స్టేషన్ల మధ్య ఖాళీల వివరాలు అందుబాటులోకి వచ్చి వాటిని కేటాయించేందుకు సులభం అవుతుంది. ఈ విధానాన్ని 51 రాజధాని, శతాబ్ది రైళ్లలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో తొలిసారి సికింద్రాబాద్ నుంచి వెళ్లే నాలుగు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దీనిని అమలు చేస్తున్నారు. ఇందు కోసం సిబ్బందికి 40 హెచ్‌హెచ్‌టీ పరికరాలు అందజేశారు.

జాన్సన్‌పై కేసు మూసేసిన సుప్రీం

బాధితులకు పరిహారంపై కోర్టు సంతృప్తి

న్యూఢిల్లీ : తుంటి ఎముక శస్త్రచికిత్సల కేసులో అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో బాధితులకు జాన్సస్ సంస్థ నుంచి పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకున్నట్లు కేంద్రం న్యాయస్థానానికి తెలియజేసింది. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు ఈ కేసును మూసివేసింది. వివరాల్లోకి వెళితే, జాన్సన్ అండ్ జాన్సన్ అనుబంధ సంస్థ విక్రయించిన హిప్ ఇంప్లాంట్స్ సరిగా లేవని, ఈ ఇంప్లాంట్స్‌ను తమ శరీరంలో అమర్చుకున్న బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. 2005 నుంచి 4500 మందికి పైగా రోగులకు జాన్సన్ సంస్థ విక్రయించిన ఈ ఇంప్లాంట్స్‌ను అమర్చారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనితో కేంద్ర ఆరోగ్య శాఖ అటు బాధితులతో, ఇటు సంస్థతో పలు దఫాలుగా చర్చలు జరిపింది. చివరకు బాధితులకు నష్టపరిహారం ఇప్పించేలా కేంద్రం ఏకాభిప్రాయానికి వచ్చింది. బాధితులకు రూ. 3 లక్షల నుంచి రూ. 1.22 కోట్ల వరకు పరిహారం ఇచ్చేలా సంస్థపై చర్యలు తీసుకున్నామని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసిన కోర్టు కేసును మూసివేసింది. అంతే కాకుండా ఈ పరిహారం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, తద్వారా బాధితులందరికీ న్యాయం జరుగుతుందని కోర్టు సూచించింది.



మోబిస్టార్ ఎక్స్1 నాచ్ స్మార్ట్ ఫోన్ విడుదల



న్యూఢిల్లీ : వియత్నాం మొబైల్ తయారీదారు మోబిస్టార్ తాజాగా భారత మార్కెట్‌లో కొత్త స్మార్ట్ ఫోన్‌ను లాంచ్ చేసింది. 2 జీబీ/3 జీబీ ర్యామ్ వేరియంట్లలో 'మోబిస్టార్ ఎక్స్1 నాచ్' లభ్యం కానున్నది. నాచ్ స్పోర్ట్స్ 5.7 డిస్‌ప్లే, 13 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా లాంటి ఫీచర్లు కలిగి ఉన్న ఈ ఫోన్ గ్రేడియంట్ షైన్, మిడ్నైట్ బ్లాక్, సఫైర్ బ్లూ అనే రంగులలో అందుబాటులో ఉండనున్నది. 2 జీబీ ర్యామ్, 16 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ గల ఫోన్ ధర రూ. 8499 ఉండగా, 3 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ గల ఫోన్ ధర రూ. 9499గా ఉంది. కొత్తగా లాంచ్ చేసిన మోబిస్టార్ డివైస్‌లతో జియో రూ. 2200 క్యాష్ బ్యాక్ ప్రకటించింది.

ఫేస్‌బుక్‌లో ఫేక్ న్యూస్ షేర్ చేసేది ఎక్కువగా వృద్ధులేనట : పరిశోధనలో వెల్లడి



న్యూయార్క్ : ఫేస్‌బుక్‌లో ఫేక్ న్యూస్‌ను ఎక్కువగా షేర్ చేసేది ఎవరో తెలిసిపోయింది. 65 ఏళ్ల పైబడిన వృద్ధులే ఫేక్‌న్యూస్‌ను ఎక్కువగా షేర్ చేస్తున్నట్టు న్యూయార్క్ యూనివర్సిటీ, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. వివిధ రకాల వయసున్న మొత్తం 3500 మందిని అధ్యయనం చేయగా ఈ విషయం బయటపడినట్టు అధ్యయనకారులు తెలిపారు. 2016లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు, ఆ తరువాత వారి ప్రవర్తనను పరిశీలించిన శాస్త్రవేత్తలు 65 ఏళ్లు పైబడిన వృద్ధులు ఫేస్‌బుక్‌లో ఎక్కువగా ఫేక్‌న్యూస్‌ను షేర్ చేస్తున్నట్టు కనుగొన్నారు. లైంగిక విషయాలు, జాతి, సంపాదన, విద్యా సంబంధ విషయాలను ఫేస్‌బుక్‌లో తప్పుగా పేర్కొంటున్నట్టు అధ్యయనకారులు గుర్తించారు. వివిధ వయసులకు చెందిన వారిలో 8.5 శాతం మంది ఫేస్‌బుక్ యూజర్లు తమ ప్రొఫైల్‌లో కనీసం ఒక్క తప్పుడు సమాచారాన్ని అయినా షేర్ చేస్తున్నారు. అలాగే, 65 ఏళ్లకు పైబడిన వారిలో 11 శాతం మంది ఫేక్‌న్యూస్‌ను పోస్టు చేస్తున్నట్టు అధ్యయనం వెల్లడించింది. అంతే కాదు, 45, 65 ఏళ్ల మధ్యనున్న వారితో పోలిస్తే రెండింతలు ఎక్కువగా వీరు తప్పుడు సమాచారాన్ని షేర్ చేస్తున్నట్టు అధ్యయనం తెలిపింది.

30 శాతం తగ్గిన ఇన్ఫీ లాభం

బెంగళూరు : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ నిరాశపరచింది. డిసెంబర్ 31తో ముగిసిన త్రై మాసికంలో సంస్థ నికర లాభం 30 శాతం క్షీణించింది. శుక్రవారం వెల్లడించిన ఫలితాల్లో ఇన్ఫీ రూ. 3610 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. 2017-18 ఆర్థిక సంవత్సరం ఇదే త్రై మాసికంలో సంస్థ రూ. 5129 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయడం గమనార్హం. అయితే, సమీక్షిస్తున్న త్రై మాసికంలో కంపెనీ ఆదాయంలో 20.3 శాతం వృద్ధి కనబరచింది. గత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రై మాసికంలో రూ. 17794 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇదే త్రై మాసికంలో ఇన్ఫీ ఆదాయం రూ. 21400కోట్లకు చేరింది.

రూ. 8260 కోట్లతో బైబ్యాక్

ఈ సందర్భంగా షేర్ల బైబ్యాక్‌కు ఇన్ఫీ బోర్డు ఆమోదం తెలియజేసింది. షేరు ధర రూ. 800 చొప్పున రూ. 8260 కోట్లు విలువ చేసే షేర్లను తిరిగి కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఇక ఒక్కొక్క షేరుకు రూ. 4 చొప్పున ప్రత్యేక డివిడెండ్‌ను కూడా సంస్థ ప్రకటించింది.

అదిరిపోయే ఆప్షన్లతో ఆపిల్ నుంచి 3 కొత్త ఐఫోన్స్

వాషింగ్టన్ : అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ యాపిల్ ఈ ఏడాది మూడు కొత్త ఐఫోన్‌లను విడుదల చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ నివేదికలో వెల్లడించింది. కొత్తగా విడుదలయ్యే మోడల్స్‌లో ఐఫోన్ ఎక్స్ఆర్ మోడల్‌కు తదుపరి వర్షన్ కూడా ఉండనున్నట్లు తెలిపింది. అలాగే కొత్త మోడల్ ఫోన్లలో సరికొత్త కెమెరా ఫీచర్లను కూడా చేర్చనున్నట్లు తెలుస్తోంది. దీనిపై యాపిల్ నుంచి ప్రకటన వెలువడలేదు. వార్తలపై కూడా స్పందించడానికి కూడా సంస్థ అందుబాటులో లేదు. చైనాలో ఐఫోన్లకు డిమాండ్ తగ్గడంతో ఇటీవల యాపిల్ షేర్లు అత్యధికంగా పది శాతం పడిపోయాయి. ఆరు సంవత్సరాలలో ఇంట్రాడేలో అత్యధికంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో కంపెనీ గత వారం యాపిల్ 12 సంవత్సరాలలో తొలిసారిగా ఆదాయానికి సంబంధించిన హెచ్చరికలు చేసింది. 2020 సంవత్సరానికి యాపిల్ పూర్తిగా ఓఎల్ఈడీ డిస్‌ప్లేకు మారుతుందని, ఎల్‌సీడీ డిస్‌ప్లేను ఆపేస్తుందని ఆ నివేదిక సూచించింది.


రూ.69 దాటిన పెట్రోల్ ధర



న్యూఢిల్లీ : అమెరికా, చైనా వాణిజ్య సంబంధాల్లో అనిశ్చితి కొనసాగుతుం డడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా కూడా చమురు ధరలు పెరిగాయి. శుక్రవారం దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో పెట్రోల్, డీజెల్ ధరలు 19 నుంచి 32 పైసల మధ్య పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో లీటర్ పెట్రోల్ ధర 19 పైసలు పెరిగి రూ. 69.07కు చేరింది. లీటర్ డీజెల్ ధర 28 పైసలు పెరిగి రూ. 62.81గా ఉంది. ముంబయిలో పెట్రోల్ ధర 19 పైసలు పెరిగింది. దీనితో లీటర్ పెట్రోల్ రూ. 74.72కు చేరింది. డీజెల్ లీటర్‌కు 30 పైసలు పెరిగి రూ. 65.73గా ఉంది. అదే విధంగా చెన్నైలో పెట్రోల్ ధర రూ. 71.67కు, లీటర్ డీజెల్ ధర రూ. 66.31కు చేరాయి. కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ ధర రూ. 71.20కు చేరగా, లీటర్ డీజెల్ ధర రూ. 64.58గా ఉంది.

జీఎస్‌టీపై గందరగోళం మా వల్లే తొలగింది

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల మంత్రులకు చిద్దూ ప్రశంస



న్యూఢిల్లీ : ఏడాదిన్నర క్రితం వస్తు, సేవల పన్నును అమలులోకి తెచ్చిన తరువాత నుంచి జీఎస్‌టీలో ఎన్నో మార్పులు చేర్పులు జరిగాయి. ప్రతి జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలోనూ వస్తువులపై పన్ను తగ్గింపు, మినహాయింపులు వంటివి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. గురువారం జరిగిన సమావేశం లోనూ చిరు వ్యాపారులకు ఊరట కలిగించేలా వస్తు, సేవల పన్నులో కొన్ని మినహాయింపులను ప్రభుత్వం కల్పించింది. వస్తు, సేవల పన్ను విధింపునకు ప్రాతిపదికగా తీసుకునే వ్యాపారుల వార్షిక టర్నోవర్‌ను రూ. 40 లక్షలకు పెంచింది. అయితే ఈ మార్పులన్నీ తమ పార్టీ వల్లే జరిగాయని కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం అన్నారు. జీఎస్‌టీ అమలుతో ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల మంత్రులే తొలగించారని ట్విటర్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు. 'ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని జీఎస్‌టీ మండలి తొలగిస్తూ వస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ఆర్థిక శాఖ మంత్రులు మండలి సమావేశాల్లో చురుగ్గా పాల్గొంటూ కీలక సూచనలు చేస్తున్నారు. గురువారం సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వెనుక కూడా వారి పాత్ర ఎంతో ఉంది. తాజా నిర్ణయాలతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కొంత ఊరట లభించింది. కాంగ్రెస్ రాష్ట్రాల ఆర్థిక శాఖ మంత్రులకు ధన్యవాదాలు' అని చిదంబరం వరుస ట్వీట్లు చేశారు.


మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి : మంత్రి నక్కా ఆనందబాబు

విజయవాడ, సూర్య బ్యూరో: విద్యార్థులు విద్యలోనే కాకుండా ఆటల్లో కూడా రాణించే విధంగా ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని ఆ అవకాశాలను అందివుచ్చుకోవాల్సిన అవశ్యకత విద్యార్థులపై ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. శుక్రవారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సాంఘిక, గిరిజన సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యార్థుల బాల, బాలికల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో మంత్రి నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ మూడు రోజుల నుంచి జరిగిన క్రీడా పోటీలలో సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యార్థులు 1400 మంది క్రీడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. మొదటిసారి గురుకుల సొసైటీ విద్యాలయాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహద పడతాయ న్నారు. ఒక చదువులోనే కాదు అన్ని రంగాలలో విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్స హిస్తుందన్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యా సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యార్థులు గతంలో అనేక రికార్డులు నెలకొల్పుతున్నారన్నారు. వేలాది కోట్ల రూపా యలు ఖర్చు చేసి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను విద్యార్థులు అందివుచ్చుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు ఎ.ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పోటీలతో నైపుణ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే అవకాశాలను అందివుచ్చుకోవా లన్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి కల్నల్ రాములు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లోనూ అవసరమైన శిక్షణ ఇవ్వాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా ఈ పోటీల నిర్వహణ జరుగుతోందన్నారు. ఇక నుంచి ప్రతి ఏడు ఇలాంటి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే ఏదైనా సాధించి అత్యున్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు.



మీ మన్ కీ బాత్ వినడానికి వచ్చా : రాహుల్

- కాంగ్రెస్ అధ్యక్షుడిగా తొలిసారి యుఎఇకి రాహుల్
- భారతీయ కార్మికులకు అభినందనలు
- మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రస్తావించిన రాహుల్
- యూఏఈ వ్యాపారవేత్తలతో సమావేశం



దుబాయ్: ప్రధాని నరేంద్ర మోడీపై రాహుల్ గాంధీ వ్యంగ్య బాణాలు రువ్వారు. నేను దుబాయ్‌కు వచ్చింది నా మన్ కీ బాత్ చెప్పడానికి కాదు..మీ మన్ కీ బాత్ వినడానికి అంటూ ఇక్కడి భారతీయ కార్మికులనుద్దేశించి రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా తొలిసారి యుఎఇకి వచ్చిన రాహుల్ గాంధీకి దుబాయ్ విమానాశ్రయంలో ప్రవాస భారతీయులు ఆత్మీయ స్వాగతం పలికారు. యుఎఇలో కష్టపడుతూ భారతదేశానికే గర్వకారణంగా నిలిచిన భారతీయ కార్మికులను ఆయన అభినందించారు. ప్రతి మతం, రాష్ట్రం, కులం పేర్లకు మీరు వన్నెతెచ్చారంటూ ఆయన కీర్తించారు.ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రతి నెల నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, తాను ఇక్కడకు తన మనసులోని మాటను చెప్పడానికి రాలేదని, మీ మనసులో మాటను తెలుసుకోవడానికే వచ్చానని రాహుల్ చెప్పారు. దీనికి ముందు రాహుల్ ఇక్కడి వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు.

ఏప్రిల్‌లో చంద్రయాన్-2

- వెల్లడించిన ఇస్రో ఛైర్మన్ శివన్
- కొన్ని రకాల పరీక్షలు మిగిలి ఉన్నాయని వెల్లడి
- 2017 జనవరి తొలి వారంలోనే జరగాల్సిన ప్రయోగం
- రెండేళ్లుగా వాయిదా పడుతున్న చంద్రయాన్-2
- రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థతో కలిసి ఇస్రో ప్రయోగం



న్యూఢిల్లీ: చంద్రయాన్-1 ప్రయోగం నిర్వహించిన వెంటనే రెండో ప్రయోగానికి సన్నాహాలు మొదలయ్యాయి. అయినా తొలి దశ పూర్తయి దశాబ్దం గడిచినా రెండో ప్రయోగం ఇంకా పూర్తికాలేదు. చంద్రయాన్-2 ప్రయోగాన్ని ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించనున్నట్టు ఇస్రో ఛైర్మన్ శివన్ వెల్లడించారు. ఏప్రిల్ చివర వారం వరకూ ప్రయోగం నిర్వహించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ముందు అనుకున్న ప్రకారం జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రయోగం నిర్వహించాలని భావించారు. అయితే, కొన్ని రకాల పరీక్షలు మిగిలి ఉన్నందున మార్చి-ఏప్రిల్లో చంద్రయాన్-2 ప్రయోగం నిర్వహించలేమని అన్నారు. ఇవన్నీ పూర్తిచేసి ఏప్రిల్ చివరి వారంలోనే ప్రయోగించడానికి అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నామని తెలిపారు. గత రెండేళ్లుగా చంద్రయాన్-2 ప్రయోగం వాయిదా పడుతూ వస్తోంది. చంద్ర యాన్-1 ప్రయోగం నిర్వహించిన వెంటనే రెండో ప్రయోగానికి సన్నాహాలు మొదలయ్యాయి. అయినా తొలి దశ పూర్తయి దశాబ్దం గడిచినా రెండో ప్రయోగం ఇంకా పూర్తికాలేదు. దీన్ని తొలుత 2017 జనవరి తొలి వారంలోనే ప్రయోగించాలని భావించినా కుదరలేదు. దీంతో 2018కి వాయిదా పడింది. అయినా సాధ్యం కాకపోవడంతో 2019 ఏప్రిల్‌లో ప్రయోగం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి.. అన్ని పూర్తిచేసి ఏప్రిల్ చివరి వారంలో ప్రయోగిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రష్యా అంతరిక్ష పరిశోధన సంస్థతో కలిసి ఇస్రో పనిచేస్తోంది. భారత్ తయారు చేసిన లునార్ అర్బిటర్, రోవర్‌తో పాటు రష్యాకు చెందిన లాండర్‌నూ రాకెట్ ద్వారా చంద్రుడిపైకి పంపుతారు. దీని ద్వారా వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానం, కొత్త ప్రయోగాలకు అవకాశం ఏర్పడుతోందని ఇస్రో భావిస్తోంది. జీఎస్ఎల్వీ ద్వారా ఇస్రో పంపిన రోవర్ చంద్రుని ఉపరితలంపై దిగి అక్కడి మట్టి, రాళ్ల నమూనాలను సేకరించి అక్కడే రసాయన విశ్లేషణ చేస్తుంది. ఈ సమాచారం చంద్రయాన్-2 ద్వారా భూమికి చేరుతుంది. చంద్రుడి అధ్యయనానికి ఇస్రో పంపిన తొలి మానవ రహిత నౌక చంద్రయాన్-1. దీనిని 2008 అక్టోబరు 24న పీఎస్ఎల్వీ ద్వారా దీనిని ప్రయోగించారు. సుమారు 1304 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం రిమోట్ సాయంతో పనిచేస్తుంది.

హైదరాబాదు అభివద్ధిలో అసాధ్యాన్ని సాధ్యం చేసి నిరూపించా



అమరావతి, సూర్య బ్యూరో : హైదరాబాదు అభివద్ధిలో అసాధ్యాన్ని సాధ్యం చేసి నిరూపించాను అదే స్ఫూర్తితో అమరావతి అభివద్ధికి నడుం బిగించానని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరి మండలం కాజ గ్రామంలో సాహితీ వెంచర్లో శుక్రవారం టెక్నో టవరుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైద రాబాద్ అభివద్ధికి పరిశ్రమలు పెట్టండని తను ఇతర దేశ పారిశ్రామిక వేత్తలు అడిగినప్పుడు హైదరాబాదు రావటానికి కనీస సౌకర్యాలు కూడా లేవని ఆ రోజు వారు అన్నారు. వారు అన్న మాట మీద కసిగా ప్రయత్నం చేసి అంతర్జాతీయ స్థాయిలో శంషాబాద్ ఎయిర్ నిర్మాణం చేశామన్నారు. నేను చేస్తున్న అభివద్ధి పనులు చూసి అమరావతి అభివద్ధికి అనేక మంది ఇతర ప్రాంతాలు దేశాల నుంచి పారిశ్రామికలు వస్తున్నారన్నారు. రానున్న కాలంలో అమరావతి ఐటీ రంగంలో దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో కూడా నెంబర్‌వన్‌గా మారుతుందన్నారు. అమరావతికి ప్రజల సహకారంతో పాటు పారిశ్రామికవేత్త సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నామని గతంలో రెండు వందల రూపాయల పెన్షన్‌ని ఈరోజు ఏకంగా 2000 పెంచడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి మొబైల్ ఫోన్ ఇచ్చి అన్నిరకాల సదుపాయాల యాప్ ద్వారా ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు.


30 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి, సూర్య బ్యూరో : ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు 9 రోజులపాటు సభ సమావేశం కానుంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కోసం ఈ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా ఖర్చు చూపించే అవకాశాలు ఉన్నాయి. పింఛన్లు రెట్టింపు చేస్తామంటూ సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన నేపథ్యంలో ఆమేరకు కేటాయింపులు జరగనున్నాయి. ఫిబ్రవరి 5న రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. చిట్టచివరి సమావేశాలు కావడంతో, సమావేశాల ప్రారంభంలో గవర్నర్ నరసింహన్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించే అవకాశముంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సర ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2లక్షల కోట్ల రూపాయలు దాటనుంది. గతేడాది బడ్జెట్ రూ.1,93,000కోట్లు.

పాత్రికేయుడి హత్య కేసులో డేరా బాబా దోషి

- తీర్పు చెప్పిన పంచకుల స్పెషల్ సీబీఐ కోర్టు
- బాబాతోపాటు మరో ముగ్గురు దోషులని కోర్టు నిర్ధారణ
- సచ్ పేరుతో పత్రికను నడిపిన ఛత్రపతి పూరా
- డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో అక్రమాలపై వార్త ప్రచురణ
- 2002లో గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో గాయపడి మృతి



న్యూఢిల్లీ : డేరా బాబా గుర్మీత్ రామ్ రహీం సింగ్ ఓ హత్య కేసులో దోషి అని పంచకుల స్పెషల్ సీబీఐ కోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. పాత్రికేయుడు రామ్ చందర్ ఛత్రపతి హత్య కేసులో బాబాతోపాటు మరో ముగ్గురు దోషులని కోర్టు నిర్ధారించింది. వీరికి శిక్షలను ఈ నెల 17న ఖరారు చేయనున్నట్లు తెలిపింది. ఛత్రపతి పూరా సచ్ పేరుతో ఓ పత్రికను నడిపేవారు. తన పత్రికకు ఓ గుర్తు తెలియని వ్యక్తి లేఖ రాశారని, డేరా సచ్చా సౌదా ప్రధాన కేంద్రంలో బాలికలు, మహిళలు లైంగిక దోపిడీకి గురవుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారని చెప్తూ, ఆ వివరాలను ప్రచురించారు. అనంతరం 2002 అక్టోబరులో ఛత్రపతి గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో గాయపడి, ఆ తర్వాత మరణించారు. ఛత్రపతి హత్యపై 2003లో కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తును 2006లో సీబీఐకి అప్పగించారు. 2017 ఆగస్టు 25న కోర్టు ఇచ్చిన తీర్పులో డేరా బాబా రామ్ రహీం ఇద్దరు సాధ్వీలపై అత్యాచారం కేసులో దోషిగా ప్రకటించింది. 20 ఏళ్ళ జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం ఆయన రోహ్‌తక్‌లోని సునరియా జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.

పేదింట జోష్‌గా 'పెళ్లిళ్లు'!

- ఆడపిల్ల పుడితే సౌభాగ్యం అనే పరిస్థితి
- 25%పైగా లబ్ధిదారులు మైనారిటీ వర్గాలే
- దరఖాస్తుల పరిశీలన జాప్యంపై ఆగ్రహం
- సమస్య పరిష్కరించాలని పలు వినతులు
- బ్యాంకులలో చెక్కుల జమకు నిర్ణయంత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఆడపిల్ల పుట్టిం దంటే ఆ ఇంటికి భారంగా మారిన రోజులు పోయాయి. ఆడపిల్ల పుడితే ఆ ఇంటికి లక్ష్మిదేవత వచ్చిందంటూ సంబరపడిపోతున్నారు. గతంలో ఆడపిల్ల పుట్టిందంటే పెళ్లిళ్లకు అయ్యే ఖర్చుకు భయపడి భ్రూణహత్యలకు పాల్పడేవారు. దీన్ని నివారించటం, బాల్యవివాహాలు అరికట్టాలన్న ఉద్దేశంతోరాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులసంఖ్య పెద్దఎత్తున పెరుగుతోంది. వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతులు, అసంఘటిత కార్మికులు, అత్యల్ప వేతనాలున్న తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులు వస్తున్నాయి. రాష్ట్రవ్యా ప్తంగా దరఖాస్తులు ఐదు లక్షలు దాటగా... ఇప్పటికే 4 లక్షల మందికి సాయం అందింది. ఎన్నికల కోడ్ ముగి యడంతో పెండింగ్ దరఖాస్తుల్ని వెంటనే పరిష్కరించాలంటూప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో బాల్యవివాహాలు తగ్గాయని సెస్, యునిసెఫ్ అధ్యయనాలు పేర్కొన్నాయి.

పెరిగిన సాయం : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆడపిల్లలకు 2014 అక్టోబరు 2 నుంచి ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. తొలుత రూ.51 వేల చొప్పున సాయం అందించింది. బీసీ, ఈబీసీలకూ ఈ పథకాన్ని అమలు చేసిన అనంతరం సాయాన్ని రూ.75,116కి పెంచింది. ప్రస్తుతం రూ.1,00,116చొప్పున అందిస్తోంది. తొలుత షాదీముబారక్‌లో కొన్ని అవకతవకలు చోటుచేసుకో వడంతో పలు మార్పులు చేశారు. లబ్ధిదారుల్లో బీసీలు, మైనార్టీలు అగ్రస్థానంలో ఉన్నారు. మొత్తం లబ్ధిదారుల్లో 25 శాతానికిపైగా లబ్ధిదారులు మైనార్టీలే. పరిష్కారంలో కొంత ఆలస్యం ఏటా లబ్ధిదారులు, అందుతున్న దరఖాస్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అయితే వీటి పరిష్కారం ఆలస్యమవుతోంది. వివాహం జరిగే సమయానికి చెక్కులు ఇవ్వాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. దరఖాస్తు సమయంలో చేస్తున్న పొరపాట్లతో కొన్నిచోట్ల తిరస్కారానికి గురవుతున్నాయి. మరికొన్ని దరఖాస్తులు రెండు, మూడు నెలలవుతున్నాపరిశీలనకు నోచుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఈ ఏడాదిలోనే 2 లక్షలకు పైగా.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కిందఆర్థిక సాయం కోసం దరఖాస్తులు భారీగా పెరుగుతున్నాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే 2.12 లక్షలు దాటాయి. వాటిలో ఇప్పటికే లక్షమందికి సాయం అందింది. ఈ పథకం తమ పిల్లల వివాహానికి ఎంతో ఆసరాగా ఉంటోందని లబ్ధిదారులు పేర్కొంటున్నా రు. ఇదే విషయాన్ని యునిసెఫ్, సెస్ సర్వేల్లోనూ వెల్లడించారు. 18 ఏళ్లు దాటినయువతులకే పథకం వర్తిస్తుందన్న నిబంధన పెట్టడంతో బాల్యవివాహాలకు అడ్డుకట్ట పడిందని ఎస్సీ సంక్షేమశాఖ కమిషనర్ కరుణాకర్‌తెలిపారు. ఇక చెక్కుల పంపిణీ ఎన్నికల కోడ్ సమయంలో లబ్ధిదారులకు నేరుగా చెక్కులు పంచేందుకు వీల్లేకపోవడంతో బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నిర్ణయించారు. కొత్తప్రభుత్వం ఏర్పాటు కావడంతో మళ్లీ చెక్కులద్వారా సాయం అందించనున్నారు.పాత పద్ధతిలో ఎమ్మెల్యే అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే మంజూరై, బిల్లు సిద్ధమైన లబ్ధిదారులకు సహాయం బ్యాంకు ఖాతాల్లో జమకానుంది. పెండింగ్ దరఖాస్తులకు,కొత్తగా తీసుకుంటున్న వాటికి ఎమ్మెల్యేల చేతుల మీదుగా చెక్కులు ఇవ్వనున్నారు.

మొదటి పేజీ తరువాయి

భరోసా రెట్టింపు

తిరిగి కేంద్రం తిరిగి తీసుకోవడం రాష్ట్రానికి శరాఘాతం అయినప్పటికీ పేదల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. 2014 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ప్రారంభమైన 'ఎన్టీఆర్ భరోసా' పథకం తాజా పెంపుతో రాష్ట్ర సంక్షేమ చరిత్రలో కొత్త అధ్యాయన్ని లిఖించనుంది. ఇప్పటికే రాష్ట్రంలో అమలవుతున్న ఎన్టీఆర్ భరోసా పథకం దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా రికార్డు స ష్టించింది. ఏ రాష్ట్రంలోనూ లేనంతగా 54 లక్షల మందికి జీవనభ తిని అందిస్తోంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లల్లో రూ.24,618 కోట్లు ఖర్చు చేసింది. జన్మభూమి ఆరవ విడతలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్తగా మరో 3,50,000మందికి పెన్షన్ మంజూరు చేయాలని నిర్ణయించింది. తాజాగా పెంచిన అదనపు పెన్షన్ ను ఫిబ్రవరి నెల కొత్త పెన్షన్ తో కలిపి చెల్లిస్తారు. దీని ప్రకారం జనవరిలో ఇప్పటికే రూ.1000 పెన్షన్ తీసుకున్న పింఛన్ దారులు ఫిబ్రవరి నెలలో రూ.3వేలు పెన్షన్ పొందుతారు. ఆ తర్వాత నెల నుంచి యథావిధిగా కొత్త పెన్షన్ చేతికందుతుంది. గత ప్రభుత్వంలో ఉన్న పించన్ మొత్తాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయగానే 5రెట్లు పెంచగా... ఇప్పుడు ఏకంగా పింఛన్ ను రెట్టింపు చేశారు. పింఛన్ ను నెలకు రూ.2వేలు చేయడంపై వ ద్ధుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సమాజంలో కుటుంబ సభ్యుల ఆదరణ కరవై, వయసు పై బడటంతో పనిచేయడానికి శరీరం సహకరించక దుర్భర జీవితాలను అనుభవించే వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు,గీత కార్మికులు వంటి లక్షలాది మందికి పింఛన్ భరోసా పెరిగింది. తాజా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లో 54 లక్షల మందికి ప్రభుత్వం పింఛన్లను ఇస్తుండగా, వారిలో వద్ధులే 24,22,444 మంది ఉన్నారు. ఇక వితంతువులు 20,13,808 మంది, దివ్యాంగులు 6,41,820 మంది, చేనేత కార్మికులు 6,41,820 మంది, కల్లుగీత కార్మికులు 28,011 మంది, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు 32,979 మంది, ట్రాన్స్ జెండర్లు 1,665 మంది, 45,358 మంది మత్స్యకారులు, ఒంటరి మహిళలు 1,12,471 మంది, 8,044 మంది డయాలసిస్ వ్యాధిగ్రస్తులు పెన్షన్ తీసుకుంటున్న వారి జాబితాలో ఉన్నారు. వివిధ వర్గాలకు ఫిబ్రవరి నుండి ఇవ్వబోయే పింఛన్లు వ ద్ధులు 24,22,444, వితంతువులు 20,13,808, దివ్యాంగులు 6,41,820, చేనేత కార్మికులు 1,07,992, కల్లుగీత కార్మికులు 28,011, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు 32979, ట్రాన్స్ జెండర్లు 1665, మత్స్యకారులు 45,358, ఒంటరి మహిళలు 1,12,471, డయాలసిస్ రోగులు 8044, మొత్తం 54,14,592.

కేంద్రం సహకరిస్తే మరింత అభివృద్ధి

వడ్డీలేని రుణాలు ఇచ్చామని చంద్రబాబు చెప్పారు. నెల్లూరు జిల్లాలో కేవలం 3 స్థానాల్లోనే గెలిపించారని, అయినా జిల్లాపై ఎవ్వుడూ వివక్ష చూపలేదన్నారు. ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీళ్లు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

పసువు, కుంకుమ పేరుతో మహిళలకు ఇళ్ల పట్టాలు

నెల్లూరు: పసువు, కుంకుమ పేరుతో మహిళలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల జారీలో అవినీతికి చోటు లేకుండా చేశామన్నారు. రక్ష పేరుతో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ ఇస్తున్నామని సీఎం చెప్పారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మనకు నిజమైన పండుగని అన్నారు. ఆదివారం కూడా పనిచేసిన అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. బోగోలుకు గిరిజన గురుకులపాఠశాల మంజూరుచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. గ్రామసభల నిర్వహణలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

వద్ధులు, వితంతువులు పింఛను సొమ్ము రెట్టింపు : పింఛనుదారులకు సీఎం చంద్రబాబు సంక్రాంతి కానుక అందించారు. నెలనెలా వద్ధులు, వితంతు వులకు ఇస్తున్న పింఛను సొమ్ము రెట్టింపు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రజలకు ఇదే తన సంక్రాంతి కానుక అని తెలిపారు. పాత, కొత్త పింఛన్లు కలిపి ఫిబ్రవరి నెలలో రూ.3వేలు అందిస్తామన్నారు. మార్చి నుంచి అంతా రూ.2వేలు పింఛను తీసుకుంటారని స్పష్టంచేశారు. బోగూరు కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వద్ధులు, వితంతువులు, దివ్యాంగులెవరూ అధైర్యపడొద్దని అప్పట్లో రూ.200గా ఉన్న పింఛనును రూ.1000కి పెంచామన్నారు.

మొదటి పేజీ తరువాయి

బ్రహ్మాస్త్రమా? భస్మాసుర హస్తమా?



సంఘితమైతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తీవ్ర నష్టంవాటిల్లే ప్రమాదముంది. నామమాత్రంగానున్న అగ్రవర్ణాలను మచ్చికచేసుకొనేందుకు మెజార్టీగా ఉన్న అణగారిన వర్గాలను బీజేపీ దూరంచేసుకొంటోందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. నేటికీ దేశంలో అగ్రవర్ణాలే రాజకీయాలు శాసిస్తున్నాయన్న వాదనవుంది. ఈ కారణం చేతనే బీజేపీ అగ్రవర్ణాలను మచ్చికచేసుకోవాలని యోచిస్తోందన్న వాదన కూడావుంది. ప్రస్తుతం దేశంలో అన్ని రాష్ట్రాలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు చైతన్యమవుతున్న తరుణంలో ఇబీసీ రిజర్వేషన్లు బీజేపీకి తీవ్రనష్టంచేకూర్చే అవకాశముందని తెలుస్తోంది. అదెలా అంటే ఓసారి ఇబీసీ రిజర్వేషన్ల కల్పన తీరును పరిశీలించాలి.

లెక్క తప్పుతోంది ఇక్కడే? : దేశంలోని మొత్తం జనాభా తీసుకున్న వివిధ రాష్ట్రాల వారీగా కొన్ని రాష్ట్రాలలో ఓసీలు 15శాతం ఉండగా, మరికొన్ని రాష్ట్రాలలో 10శాతం లోపే ఉన్నారు. ఈ నేపథ్యంలో మోదీ సర్కార్ ఇబీసీ రిజర్వేషన్ల పేరుతో అగ్రవర్ణాల వారికి పది శాతం కోటా ఇస్తే మొత్త ఓసీ జనాభా లబ్ధిపొందే అవకాశముంది. ఇలా అగ్రకులాల వారు మళ్లీ మొత్తంగా విద్యా, ఉద్యోగాల్లో తమ ప్రభల్యాన్ని పెంచుకొని అణగారిన తమపై మళ్లీ ఆధిపత్యం చలాయించే అవకాశముందని ఓబీసీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే గత కొన్నేళ్ల కిందట అగ్రవర్ణాల పెత్తందారి విధానానికి వ్యతిరేకంగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు రిజర్వేషన్ల కోసం పోరాటాలు జరిపారు. ఫలితంగా ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 8.5శాతం మొత్తంగా వీరికి 22.5 రిజర్వేషన్లు, మండల కమిషన్ ద్వారా ఓబీసీలకు 27 రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించడం అంటే వారికి పెత్తనాన్ని తిరిగి అప్పగించడమేనని దళిత, ఎస్టీ, బీసీ వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఉదాహరణకు తెలంగాణలో మెజార్టీ జనాభా 57శాతం బీసీలు ఉన్నారు, ఓసీలు 10శాతం మాత్రమే ఉన్నారు. ఇక మిగిలిన జనాభా ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీలు. మోడీ సర్కార్ తీసుకొన్న నిర్ణయం ప్రకారం ఇబీసీ 10శాతం రిజర్వేషన్ల కోటా కింద తెలంగాణ రాష్ట్రంలోని అగ్రవర్ణాలంతా రిజర్వేషన్లకు అర్హులు అవుతారు. ఇక ఏపీలో బీసీలు 52శాతం, ఓసీలు 15శాతం. ఇక మిగిలిన జనాభా ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిష్టియన్, మైనార్టీలు. ఇక్కడ కూడా అగ్రవర్ణాలలోని 70శాతం మంది ఈ పదిశాతం ఇబీసీ రిజర్వేషన్ కింద లబ్ధిపొందుతారు. అగ్రవర్ణాలలో స్వల్ప జనాభా తప్పా మెజార్టీ జనాభా అంతా అర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఇలా ఏ రంగంలో చూసినా బలంగా ఉన్నారు. ఓసీలలోని నామమాత్రపు జనాభా మాత్రమే పేదరికంలో ఉన్నారని, వారిని ప్రత్యేక ఆర్థిక ప్రోత్సాహక పథకాల వల్ల అభివృద్ధి చేయోచ్చన్న వాదన కూడా బీసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల మేధావులు, ప్రజా ప్రతినిధులు చేస్తున్నారు. పదిశాతం ఇబీసీ రిజర్వేషన్ కోటా ద్వారా 10శాతంగా, 15శాతంగా ఉన్న అగ్రవర్ణ మొత్తం జనాభాకు లబ్ధిచేకూర్చే ప్రయత్న చేస్తోందని, కానీ తమ జనాభా ధామాషా ప్రకారం విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌ను కేంద్రం విస్మరిస్తోందని బీసీ వర్గాలు మండిపడుతున్నాయి. బీసీలు వ్యక్తంచేస్తున్న అభిప్రాయంలో ఎలాంటి తప్పులేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. కారణం రిజర్వేషన్లు 50శాతం దాటరాదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పే బీజేపీ నాయకత్వం ప్రస్తుతం ఇబీసీ 10శాతం కోటా కింద అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కేటాయించడం వల్ల 50శాతం కోటా దాటింది. ఇక్కడ అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో 50శాతం రిజర్వేషన్ల కోటా దాటకూడదని సుప్రీం తీర్పును పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం తమ రిజర్వేషన్ కోటా పెంపు విషయంలోనే ఎందుకు పట్టించుకొంటుందని బీసీలు మండిపడుతున్నారు. ఇలా అగ్రవర్ణ పేదలకు ఇబీసీ కింద పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా తమను నష్టంచేసి, అగ్రవర్ణ ఆధిపత్యం పెంచడమేనని బీసీలు విమర్శిస్తున్నారు. అందుకే ఆ వర్గాలు ఇబీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇక ఇబీసీ రిజర్వేషన్ల కోటాను మెజార్టీ పార్టీలు ఆహ్వానించినా ఇబీసీ కింద పెట్టిన నిబంధనల ప్రకారం దేశంలో ఎంతమంది లబ్ధిపొందుతారు అన్న జాబితా లేకుండా హడావుడిగా వీటిని ఆమోదిస్తే ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయా పార్టీలు ఆహ్వానిస్తున్నాయి. ఇదిలావుంటే దేశంలో ఇప్పటి వరకు 49.5 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5శాతం, ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలవుతోంది. 10శాతం పెంపుతో మొత్తం రిజర్వేషన్లు 59.5 శాతంకు చేరనుంది. అయితే రాష్ట్రావారీగా ఈ లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలలో 50శాతం మించి రిజర్వేషన్లు అమలవుతున్న విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. కులాల రిజర్వేషన్లను కనుమరుగుచేసే యోచన? : కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలో సంపూర్ణ మెజార్టీతో బీజేపీ అధికారంలోకి రాగా బీసీ రిజర్వేషన్లు తగ్గించేలా అగ్రవర్ణ పేదలకు కూడా ప్రస్తుతం అమలయ్యే రిజర్వేషన్లలోనే కోటా కేటాయించే ప్రయత్నం చేశారు. ఇటీవల గుజరాత్ ప్రభుత్వం అక్కడి బీసీ రిజర్వేషన్లను పెంచకుండా ఉన్న కోటాలోనే పదిశాతం అగ్రవర్ణ పేదలకు కోటా కేటాయించారు. కానీ దీనిని కోర్టు కొట్టేసింది. ఒకవేళ ఈ రిజర్వేషన్లు అమలు అయివుంటే ఆ రాష్ట్రంలో అగ్రవర్ణ పేదలు తమ కోటాలోకి రావడం వల్ల బీసీలకు అన్యాయం జరిగేది. తొలినుంచి ఇలాంటి స్వభావమున్న బీజేపీ ఈ సారి ఈబీసీ కోటా పేరుతో కులాల రిజర్వేషన్లను రద్దుచేసే కుట్ర బీజేపీ చేస్తోందని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రిజర్వేషన్లను సమీక్షించి రద్దుచేయాలి అని ఆర్ఎస్ఎస్ నేత మోహన్‌భగవత్ పలు సందర్భాలలో వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇబీసీ కోటా పేరుతో కుల ఆధారిత రిజర్వేషన్లను రద్దుచేసే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు నేరుగా రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు లభించాయి. కానీ బీసీ రిజర్వేషన్ల కోసం మన దేశంలో కొన్ని నిబంధనలు పెట్టారు. అవే సామాజికంగా, విద్యాపరంగా వెనకబడివుంటే వారు ఏ కులము గానీ సమూహం గానీ లింగ, ప్రాంతం, మతం వివక్ష లేకుండా రిజర్వేషన్లు కల్పించాలి. అగ్రవర్ణ పేదలు సామాజికంగా, విద్యాపరంగా వెనకబడిలేరు. అగ్రవర్ణ పేదలు ఇబీసీ పేరుతో రిజర్వేషన్లలోకి రావడం ద్వారా నేటికీ సామాజిక వెనకబాటుతనం ఎదుర్కొంటూ, విద్యాపరంగా ఇప్పుడిప్పుడు ఎదుగుతూ ఉన్న ఎస్సీ, ఎస్టీ, ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్న కులాలు, వర్గాలను అణిచేస్తాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సామాజికంగా, విద్యాపరంగా బలంగా ఉన్న అగ్రవర్ణాలు ఇబీసీ పేరుతో రిజర్వేషన్లలోకి వస్తే వారితో పోటీపడి, వారి ప్రభావం ఎదుర్కోవడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యంకాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఒకవేళ మోదీ సర్కార్ సబ్‌కాసాథ్ సబ్‌కా వికాస్ పేరుతో అన్ని వర్గాలకు న్యాయంచేయదల్చితే దేశంలోని వివిధ కులాలు, వర్గాల వారిగా వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు ఇతరులకు న్యాయం జరుగుతుందని వెనకబడిన వర్గాల మేధావులు పేర్కొంటున్నారు.




నవ్యలంకలో పడవల పోటీలు: కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ, సూర్య బ్యూరో : దివిసీమలోని నాగాయలంక మండలం నవ్యలంకలో ఈనెల 12వ తేదీ నుంచి 14 వరకు మూడు రోజుల పాటు సంప్రదాయ పడవల పోటీలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పడవల పోటీల్లో మొత్తం 72 బందాలు పాల్గొంటున్నాయని, వీటిలో ఆరు మహిళా బందాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కో బందానికి రూ.4 వేల ప్రోత్సాహ పారితోషకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతుల కింద రూ.25 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల చొప్పున అందించనున్నట్లు వెల్లడించారు.

గాలిపటాలు, సాంస్క తిక కార్యక్రమాలు...

ఈనెల 12, 13 తేదీల్లో ప్రత్యేక సాంస్క తిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. పడవల పోటీలతో పాటు ఒంటెలు, గుర్రపు స్వారీ, పారా సైకిలింగు ఉంటాయన్నారు. సంగీత విభావరి, మిమిక్రీ, వాటర్ స్పోర్ట్సు, గాలి పటాలు, ముగ్గుల, గ్రామీణ ఆటల పోటీలు ఉంటాయన్నారు. చిన్నారులకు ప్రత్యేక ఆటల పరికరాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. నాగాయలంక నుంచి నవ్యలంకకు ప్రయాణ సదుపాయం ఉంటుందన్నారు. భద్రత, రక్షణ మధ్య పడవల పోటీలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో విజయవాడ, నూజివీడు ఉపకలెక్టర్లు మిషాసింగ్, స్వప్నిల్ దినకర్, మచిలీపట్నం, గుడివాడ ఆర్డీఓలు ఉదయ్‌భాస్కర్, సత్యవాణి, పర్యటక శాఖ ఈడీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రష్యా సాంకేతికత



- త్వరలో రానున్న ప్రతినిధి బందం
- అంచనాలపై కసరత్తు
- వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆలోచన
- మధ్యంతర నివేదిక అందించిన సిస్ట్రా ప్రస్తుతం నిర్మాణ వ్యయంపై కసరత్తు



విజయవాడ, సూర్య బ్యూరో :బెజవాడలో చేపట్టనున్న మెట్రో ప్రాజెక్టు నివేదిక ఎట్టకేలకు ఒక కొలిక్కి చేరింది. మెట్రో ప్రాజెక్టు అంచనాలపై కసరత్తు జరుగుతోంది. వచ్చేనెలాఖరుకు ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చిలో దీనికి సంబంధించిన టెండర్లను పిలవాలని అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) భావిస్తోంది. ఇప్పటికే బెజవాడ మెట్రో ప్రాజెక్టుపై మధ్యంతర నివేదిక అందించిన విషయం తెలిసిందే. అయితే ప్రాజెక్టు వ్యయాన్ని తగ్గించేందుకు వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆలోచిస్తున్నారు. దీనికి సంబంధించి రష్యాకు చెందిన ఓ ప్రతినిధి బందంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకసారి విజయవాడ వచ్చిన ఆ బందం మరోసారి మెట్రో ప్రాజెక్టును పరిశీలించేందుకు రానుంది. జక్కంపూడి కారిడార్‌కు ఈ నూతన సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించాలని భావిస్తున్నారు. దీనివల్ల నిర్మాణ వ్యయం భారీగా తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇటీవల మధ్యంతర నివేదిక అందించిన సిస్ట్రా ప్రస్తుతం నిర్మాణ వ్యయంపై కసరత్తు చేస్తోంది. విజయవాడ నగరం, రాజధాని అమరావతి అనుసంధానిస్తూ నిర్మించే మెట్రో ప్రాజెక్టు కొంతభాగం ఆకాశమార్గంలోనూ, కొంతభాగం రహదారి మీద నిర్మాణం ప్రతిపాదించారు. విజయవాడ నగరంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయాలని, రాజధాని అమరావతి ప్రాంతంలో రహదారి మీదే మెట్రో కారిడార్ నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. తాజా ప్రతిపాదనలతో మెట్రో స్వరూపం పూర్తిగా మారిపోయింది. పీఎన్‌బీ బస్టాండు నుంచి గన్నవరం వరకు ఒక కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. బందరు రోడ్డులో మార్పులేదు. మరో కారిడార్ జక్కంపూడి వరకు నిర్మాణం చేస్తారు. రాజధాని అమరావతికి వెళ్లే కారిడార్ కష్ణాకాలువ కూడలి వరకు నిర్మిస్తారు. ఈ నాలుగు కారిడార్‌లు ఎలివేటెడ్ తరహాలో ఉంటాయి. ఈ ప్రాంతంలో ఇప్పటికే నగరం విస్తరించడం వల్ల ప్రస్తుతం తేలికపాటి మెట్రో ఏర్పాటు చేసుకున్నా, భవిష్యత్తులో మెట్రోగా మార్పు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. కేసీ జంక్షన్ నుంచి రాజధానికి ఒక కారిడార్ నిర్మాణం చేయాలని తాజాగా ప్రతిపాదించారు. ఇక్కడ ఆరు వరసల రహదారి విశాలంగా ఉండటంతో ఎలివేటెడ్ కారిడార్ కాకుండా రోడ్డు మీద (ఎట్‌గ్రిడ్డ) మెట్రో ట్రాక్ ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం రాజధాని రహదారులపై అంతగా ట్రాఫిక్ ఉండదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనివల్ల ఖర్చు తగ్గుతందని నిపుణులు తమ అభిప్రాయం వెల్లడించారు. మధ్యంతర నివేదికపై పురపాలక, పట్టణాభివద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్, ఏఎంఆర్‌సీ ఎండీ రామకష్ణారెడ్డి, ఇంఛార్జి కలెక్టర్ విజయకష్ణన్, వీఎంసీ కమిషనర్ నివాస్‌లు రుణం అందించే కెఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధులతోనూ, సిస్ట్రా బందంతోనూ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. రహదారిపై ట్రాక్ నిర్మాణం సీఎం అంగీకరిస్తారో లేదో అన్న అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతస్థాయి బందం మరో రెండు రోజులు చర్చించనుంది. అమరావతి మెట్రో ప్రాజెక్టు రెండు దశల్లో నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. మొదట గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా అమరావతికి కారిడార్ నిర్మాణం చేయాలని మంత్రి పి.నారాయణ ప్రతిపాదించారు. తర్వాత పెనమలూరు కారిడార్ నిర్మాణం చేయాలని, రెండో దశలో జక్కంపూడి ప్రాంతానికి వలయాకారంలో నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. అయితే ప్రస్తుతం అమరావతికి ప్రయాణికుల సంఖ్య సరిపోదని భావిస్తున్నారు. దీంతో మొదటి దశలో గన్నవరం పీఎన్‌బీ, ఏలూరు రోడ్డు కారిడార్, పెనమలూరు వరకు బందరు కారిడార్ నిర్మాణం చేయాలని ప్రతిపాదిస్తున్నారు. రెండో దశలోనే అమరావతికి, జక్కంపూడికి ఉంటుందని చెబుతున్నారు. రష్యన్ సాంకేతిక పరిజ్ఞానం వల్ల 50 శాతం వ్యయం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. జక్కంపూడి కారిడార్ ఈ తరహాలో నిర్మాణం చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలిసింది. రష్యాలో ట్రైస్ సాంకేతికతను వినియోగిస్తారని చెబుతున్నారు. దీనికి సంబంధించి ఆ దేశానికి చెందిన ప్రతినిధి బందం ఏఎంఆర్‌సీతో సంప్రదింపులు జరిపింది. సిస్ట్రా సంస్థతోనూ చర్చలు జరిపింది. ఇంకా దీనిపై నిర్ణయం తీసుకోలేదు. మరో సారి రష్యా ప్రతినిధి బందం రానుంది.

కేసుల కోసమే మోడీకి జగన్ అమ్ముడుపోయారు

డిప్యూటీ సీఎం కేఈ కష్ణమూర్తి



కర్నూలు, సూర్య ప్రతినిధి : జగన్ అవినీతి చక్రవర్తి అని డిప్యూటీ సీఎం కేఈ కష్ణమూర్తి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీకి అన్యాయం చేస్తున్న మోదీని జగన్ ఎందుకు ప్రశ్నించరని నిలదీశారు. కేసుల కోసమే మోదీకి జగన్ అమ్ముడుపోయారని ఆరోపించారు. సీఎం కాకముందు వైఎస్ కరెంట్ బిల్లు కూడా కట్టలేని పరిస్థితి అని...వైఎస్ సీఎం అయ్యాక వందల కోట్లు ఎలా వచ్చాయని కేఈ ప్రశ్నించారు.

జగన్‌కి సీఎం పదవే ధ్యేయం: గణబాబు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి చేసింది పాద యాత్రకాదని టీడీపీ ఎమ్మెల్యే గణబాబు విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల కష్టాలు కంటే, ముఖ్యమంత్రి పదవే ధ్యేయంగా నడిచారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు హోదాలో ఉన్న జగన్ ఎప్పుడైనా పోలవరం ప్రాజెక్టుకు వెళ్లగలిగారా? అని ప్రశ్నించారు.


వేసవి సీజన్ నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీకి కొత్తగా 84 ఏసీ బస్సులు



విజయవాడ, సూర్య బ్యూరో : రానున్న వేసవిని దష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) కొత్తగా 84 ఏసీ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. వీటిల్లో ఏసీ సీటర్ విభాగంలో 48 ఇంద్ర బస్సులు, 4 అమరావతి బస్సులు, ఏసీ సీటర్‌ంస్లీపర్ విభాగంలో నైట్ రైడర్ పేరుతో తిప్పేందుకు వీలుగా 12 బస్సులు, ఏసీ స్లీపర్ విభాగంలో 20 వెన్నెల బస్సులు ఉంటాయి. వెన్నెల బస్సుల్లో ఇప్పటికే 10 సంస్థ గూటికి చేరాయి. ఈ పది బస్సుల్లో విజయవాడ రీజియన్ పరిధిలోని విజయవాడ–హైదరాబాద్, విజయవాడ–చెన్నై, విజయవాడ–బెంగళూరు మార్గంలో రెండు చొప్పున ఆరింటిని నడపనున్నారు. విశాఖ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం–హైదరాబాద్ మార్గంలో రెండింటిని, తిరుపతి రీజియన్ పరిధిలోని తిరుపతి–హైదరాబాద్ మార్గంలో మరో రెండింటిని ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకురానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనున్న ఏసీ స్లీపర్ బస్సులు 30 బెర్తులను కలిగి ఉంటాయి. 2ం1 తరహాలో రూపొందించారు. వీటిల్లో ప్రయాణికుడి బెర్త్ పక్కనే లగేజీ క్యారియర్‌ను కూడా ఏర్పాటు చేశారు.


పార్టీ నేతలను సమన్వయం చేసేందుకు వెంకటగిరిపై సీఎం దృష్టి

- స్పర్థల కారణంగా పార్టీ నష్టపోతుందని సమాచారం
- విభేదాల కారణంగా కొందరు పార్టీని వీడుతున్నా నేతలు
- సమస్యలు ఒక్కొక్కదాన్ని సర్దుబాటు చేసుకుంటూ ఎన్నికలకు పార్టీని సమాయాత్తం చేయాలి
- పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు స్వయంగా దృష్టి
- పార్టీ బలోపేతానికి సీఎం కృషి



(నెల్లూరు సూర్య ప్రత్యేక ప్రతినిధి) :జిల్లా టీడీపీలో నేతల మధ్య నెలకొన్న విభేదాల తారస్థాయికి చేరుకున్నాయి. చివరకు పార్టీ అధిష్టానానికి దృష్టి వెళ్ళింది. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు స్వయంగా దష్టి సారించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గాల్లో నేతల మధ్య ఉన్న స్పర్థల కారణంగా పార్టీ నష్టపోతుందని సమాచారం అందింది. ఈ మేరకు ఒక్కొక్క నియోజకవర్గాన్ని సరిదిద్దే పక్రియను చేపట్టారు. ఎమ్మెల్యేకు, ఇతర నేతలకు ఉన్న విభేదాల కారణంగా కొందరు పార్టీని వీడుతున్నారు. ఎన్నికల ముంగిట్లో ఇలాంటి పరిణామాలు పార్టీకి ఇబ్బందిగా మారతాయని భావిస్తున్నారు. దీంతో ఇలాంటి సమస్యలు ఒక్కొక్కదాన్ని సర్దుబాటు చేసుకుంటూ ఎన్నికలకు పార్టీని సమాయాత్తం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గంపై దష్టి సారించారు. ఇటీవల గూడూరు నియోజకవర్గ పరిధిలోని ఛైర్‌పర్సన్, కొందరు కౌన్సిలర్లు పార్టీ వీడిన విషయం తెలిసిందే. ఇదే తీరులో వెంకటగిరిలో జరగకుండా ముందస్తు చర్యలు మొదలుపెట్టారు.ఛైర్‌పర్సన్‌ను పిలిపించిన సీఎం:వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శారద మధ్య విభేదాలు బహిరంగంగానే ఉన్నాయి. కౌన్సిల్ సమావేశానికి ఛైర్‌పర్సన్‌కు ఉండే ప్రత్యేక కుర్చీ తీయించి సాధారణ కుర్చీ వేయటం అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసింది. అప్పటి నుంచి ఇద్దరూ ఎడముఖం పెడముఖంగానే ఉంటున్నారు. కలిసి ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనటం లేదు. పార్టీ కార్యక్రమాలను సైతం వేరువేరుగా నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కురుగొండ్లపై అసంతప్తితో ఉంటున్నారు. దీన్ని రాజకీయంగా అనుకూలం చేసుకోవాలని ప్రత్యర్థి వర్గాలు ప్రయత్నాలు మొదలుపెట్టాయి. అసంతప్తితో ఉన్న వారికి గాలం వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనివల్ల పార్టీకి ఎంతో కొంత నష్టం ఉంటుందని నివేదికలు ఉన్నాయి. దీంతో సమస్యను సర్దుబాటు చేయటానికి నేరుగా సీఎం రంగంలోకి దిగారు. అసంతప్తితో ఉన్న ఛైర్‌పర్సన్‌ను గురువారం రాజధాని అమరావతికి పిలిపించి మాట్లాడారు. ఎమ్మెల్యేతో ఉన్న సమస్య గురించి, ఇతర నేతల తీరు గురించి ఛైర్‌పర్సన్ సీఎంకు చెప్పారు. ఇదే తీరులో ఉంటే, పార్టీకి ఇబ్బందిగా ఉంటుందని చెప్పటంతో సీఎం వారితో కొద్దిసేపు మాట్లాడారు. ఈ విషయమై ఎమ్మెల్యేను పిలిపించి సర్దుబాటు చేస్తానని ఈ నెల 12వ తేదీ(శనివారం) ఇద్దరూ కలిసి రావాలని చెప్పారు. సమాచారాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణకు ఫోన్ ద్వారా చెప్పించారు. దీంతో దీర్ఘకాలంగా ఎమ్మెల్యే కురుగొండ్ల, వెంకటగిరి ఛైర్‌పర్సన్ శారద మధ్య ఉన్న మనస్పర్థలను సర్దుబాటు చేయటానికి సీఎం స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మరోవైపు సీఎం శనివారం ఇద్దరిని కలిసి రావాలని చెప్పినా, ఛైర్‌పర్సన్ శారద హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. అక్కడ ఆమె బంధువులున్నారు. పిల్లలు కూడా అక్కడే చదువుతున్నారు. వారిని కలవటానికి వెళ్లినట్లు సమాచారం. హైదరాబాద్ నుంచే నేరుగా అమరావతికి వస్తారా? వెంకటగిరికి వచ్చి ఇక్కడి నుంచి వెళ్తారా? అనేది పార్టీలో చర్చనీయాంశంగా మారింది. శనివారం సీఎం దగ్గర సమావేశం తర్వాత సమస్య ఎంతమేరకు పరిష్కారం అవుతుందనేది పార్టీ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

భౌగోళిక సూచీల సాధనకు పర్యాటక శాఖ సమన్వయం



పర్యాటక, భాషా సాంస్క తిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు ప్రజలకు మాత్రమే పరిమితమైన ప్రత్యేక అంశాలకు భౌగోళిక సూచిలు పొందేందుకు పర్యాటక శాఖ క షి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, భాషా సాంస్క తిక శాఖ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. నిబంధనల ప్రకారం హక్కు దారులు మాత్రమే సూచిలు పొందేందుకు అర్హులు అయినప్పటికీ రాష్ట్ర విస్రత ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని పర్యాటకశాఖ సమన్వయ బాధ్యతను తీసుకోనుందని వివరించారు. విజయవాడ నోవాటెల్ వేదికగా నిర్వహిస్తున్న ఆంధ్రా ఆహార పండుగను శుక్రవారం ముఖేష్‌కుమార్ మీనా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివద్ధిసంస్థ ఛైర్మన్ అచార్య జయరామిరెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆ నేపథ్యంలో మీనా మాట్లాడుతూ భౌగోళిక సూచిల సాధనద్వారా రాష్ట్రానికిచెందిన ప్రత్యేక రుచులు, ఆహారపదార్ధాలపై పరోక్షంగా హక్కును పొందగలుగుతామన్నారు. ఒక్కో ప్రాంతంలో తయారయ్యే, ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల వస్తువులకు సహజంగా ఒక నాణ్యత ఉంటుందని అదే వాటి ప్రత్యేకత కాగా తెలుగునాట వీటికి కొదవలేదన్నారు. ఆ విశిష్టతను దష్టిలో ఉంచుకొని, ఒక ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతంనుంచి వచ్చే ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు లభిస్తుందని, పర్యాటకశాఖ ఈ విషయంపై ప్రత్యేకంగా దష్టిసారించిదని వివరించారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించేందుకు మంచి ఆహారం ఒక ఆయుధమని, దానిని మనం సమకూర్చగలిగితే ఒక సారి వచ్చిన పర్యాటకులే మనకు బ్రాండ్ల అంబాసిడర్‌లుగా మారతారని మీనా అన్నారు. తెలుగు వారికే పరిమితమైన ఆహారంలో రుచులకు, పోషక విలువలకు కొదవ లేదని దానిని మరింతగా ప్రచారంలోకి తీసుకురావాలన్నదే పర్యాటక శాఖ ఉద్దేశ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేస్తున్న బొంబు చికెన్ ఇప్పుడు జాతీయ స్దాయిలో ప్రాచుర్యం పొందుతుందని, రాజస్దాన్‌లో దీని గురించి అడుగుతున్నారన్నారు. రాష్ట్రానికి వస్తున్న దేశీయ పర్యాటకుల సంఖ్య నానాటికీ పెరుగుతుందని ప్రస్తుతం అది ఏడాదికి 19 కోట్లకు చేరిందని మీనా వివరించారు. పర్యాటక అభివద్ధి సంస్థ ఛైర్మన్ అచార్య జయరామి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక ప్రగతి విషయంలో నిశిత దష్టి సారించారని, పర్యాటకంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివద్ధి చేసుకోవటం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా మెరుగు పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 66 రకాల ఆహార రుచులతో నూతనంగా ఒక పుస్తకాన్ని తీసుకురానున్నామన్నారు. ఆహార పండుగ కోసం నోవాటెల్ చేసిన ఏర్పాట్లు అందరినీ అలరించాయి. తెలుగు సంస్క తి సాంప్రదాయాలను ప్రతిబించించేలా చేసిన అలంకరణ భోజన ప్రియులకు ఆహ్లాదంలో ముంచెత్తింది. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా మామిడి తోరణాలు, అరటి చెట్లు, కొబ్బరాకులు, చెరకు గడలు ఏర్పాటు చేయగా, ఆహార పండుగ కోసం సిద్దం చేసిన పదార్ధాలు తెలుగు రుచికి అద్దం పట్టాయి. ఈ సందర్భంగా నోవాటెల్ జిఎం టివి మధుపాల్ మాట్లాడుతూ పది రోజుల ఉత్సవంలో తాము ప్రతి రోజు ఒక కొత్త పట్టికతో సిద్దం అవుతున్నామని, ఆంధ్రులు ఇష్టంగా అరగించే అన్ని రుచులు ఇక్కడ సిద్దంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎపిటిఎ పరిపాలనా సంచాలకులు డాక్టర్ సాంబశివరాజు, మార్కెటింగ్ సంచాలకులు శ్రీనివాసరావు, ఉపసంచాలకులు నిషార్ అహ్మద్, ఎపిటిడిసి జిఎంలు హరనాథ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నవ్యాంధ్రలో కొత్తగా సాంకేతిక వర్సిటీ


నివేదిక రూపొందించేందుకు కమిటీ ఏర్పాటు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి):నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ప్రభుత్వ సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయబోతున్నారు. వర్సిటీ ఏర్పాటుకు సంబంధించి నివేదికను రూపొందించేందుకు ఉన్నత విద్యామండలి ఇటీవల ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఆర్జీయూకేటీ ఉపకులపతి రామచంద్రరాజు, డైంక్టర్ సుదర్శన్‌రావు, జేఎన్‌టీయూ కాకినాడ మాజీ రిజిస్ట్రార్ ప్రసాద్‌రాజు, నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్లు రంగయ్య, ఎం.వీ.ఎస్ శర్మ ఇందులో సభ్యులుగా ఉన్నారు. నూతన వర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన నివేదికపై ఈ కమిటీ కసరత్తు చేస్తోంది. శనివారం ఈ నివేదిక కొలిక్కిరానున్నట్లు సమాచారం. జేఎనటీయూ కాకినాడ పరిధిలోని కష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలను విడదీసి ఈ నూతన వర్సిటీ కిందకు తీసుకురానున్నారు. ఈ మూడు జిల్లాల్లోని ఇంజి నీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఎం.ఫార్మసీ కళాశాలలు కొత్త వర్సి టీకి అనుబంధంగా ఉండనున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లా శ్రీవేంకటేశ్వర వర్సిటీ పరిధిలో ఉన్నందున రిజర్వేషన్ సమస్య వస్తుందనే ఉద్దేశంతో దీన్ని కొ త్త వర్సిటీ పరిధిలోకి తీసుకురావాలా? వద్దా? అనేదానిపై సమాలోచనలు చేస్తున్నారు. భారం తగ్గించేందుకు:జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 275 వరకు కళాశాలలున్నాయి. వీటిలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు 178 ఉండగా, వీటిల్లో 88,177 సీట్లు అందుబాటులో ఉన్నాయి. కాకినాడ, నర్సరావుపేట, విజయనగరంలలో వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా, వీటిల్లో 1,010 సీట్లు ఉన్నాయి. వర్సిటీకి అనుబంధ కళాశాలలు అధికంగా ఉండడంతో వీటి తనిఖీలు, పరిశీలనలు సమస్యగా మారుతున్నాయని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ కాకినాడపై భారం తగ్గించేందుకు కొత్తగా అమరావతిలో వర్సిటీని ప్రతిపాదించారు. కష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 140వరకు కళాశాలలు ఉన్నాయి.

ఏం పేరు పెట్టాలి?:కొత్త విశ్వవిద్యాలయానికి ఏ పేరు పెట్టాలనే దానిపైనా కమిటీ కసరత్తు చేస్తోంది. జేఎన్‌టీయూ అమరావతి, అమరావతి సాంకేతిక విశ్వవిద్యాలయం, గౌతమబుద్ధ సాంకేతిక విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ సాంకేతిక విశ్వవిద్యాలయం తదితర పేర్లను పరిశీలిస్తోంది.

రాజోలిబండ పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ప్రాజెక్టు అంచనా రూ.1522 కోట్లు
- సామర్థ్యం 4 టీఎంసీలు
- త్వరలో పాలనామోదం




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాకు తాగు, సాగునీరు అందించే రాజోలిబండ కాలువ మళ్లింపు పథకానికి శ్రీకారం చుట్టబోతోంది. తుంగభద్ర జలాలను మరింతగా వినియోగించుకునేందుకు వీలుగా కర్నూలు జిల్లా కోస్గి మండలం భ్రాబొమ్మలాపురం నుంచి కుడివైపు కాలువ మళ్లింపు పథకం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు కర్నూలు జిల్లా జల వనరులశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఈ పథకంవల్ల కర్నూలు పశ్చిమ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడంతోపాటు కొత్త ఆయకట్టుకు నీరందించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఖర్చు ఎక్కువ... ప్రయోజనం తక్కువని గతంలో ఆర్థికశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేయగా ఆ మేరకు కొన్ని సవరణలూ చేయడం పూర్తయింది. త్వరగా పాలనామోదం ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నిర్మాణం ఇలా:తుంగభద్రవద్ద భ్రాబొమ్మలాపురంవైపు ఉన్న ఆనకట్ట కుడివైపు నుంచి కర్నూలు జిల్లాలో ఒక కాలువను తవ్వుతారు. ఆ తర్వాత 5 విభాగాలుగా పంపిణీ కాలువలను తవ్వుతారు. 4 చోట్ల నీటిని ఎత్తిపోయడంతో పాటు 4 జలాశయాలు నిర్మిస్తారు.

భూసేకరణకు రూ.262 కోట్లు :ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీలు, జలాశయాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణకే రూ.262 కోట్లు అవసరమవుతుందని అంచనా. ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల కోసం కావాల్సిన భూమి 4,030 ఎకరాలు. జలాశయాలకు అవసరమైన భూమి: 2,290 ఎకరాలు. ప్రధాన కాలువల మట్టి తవ్వకం వ్యయం రూ.150 కోట్లు. ఎత్తిపోతల పథకాల వ్యయం రూ.425 కోట్లు

పనిచేసేదిలా :తొలి రీచ్‌లో సున్నా నుంచి 5.540 కిలోమీటర్ల వరకు కాలువ తవ్వి 22 క్యూసెక్కుల నీటిని తీసుకెళ్తారు. ఒక ఎత్తిపోతల ఏర్పాటు చేసి అక్కడి నుంచి 60 రోజులు నీటిని ఎత్తి పోస్తారు. కోస్గివద్ద జలాశయం నిర్మిస్తారు. ఇందులో అర టీఎంసీ నీటిని నిల్వ చేస్తారు. కోస్గి జలాశయం నుంచి 30.429 కిలోమీటర్ల వరకు కాలువ తవ్వుతారు. అక్కడ ఎత్తిపోతల నిర్మిస్తారు. 60 రోజుల్లో రోజుకు 1.81 క్యూసెక్కుల నీటిని ఎత్తి పోస్తారు. ఈ నీటిని పెద్దకడబూరు వద్ద జలాశయం నిర్మించి అందులోకి మళ్లిస్తారు. అర టీఎంసీ నీటిని ఇక్కడ నిల్వ చేస్తారు. 30.4వ కిలోమీటరు నుంచి 55.410 కిలోమీటరు వరకు కాలువ తవ్వి నీటిని తీసుకెళ్తారు. అక్కడ ఎత్తిపోతల ఏర్పాటు చేసి ఎమ్మిగనూరు మండలం కొటెకలవద్ద 1.50 టీఎంసీల నీటి నిల్వతో జలాశయం నిర్మిస్తారు. 55.410వ కిలోమీటరు నుంచి 86.150 కిలోమీటరు వరకు కాలువ తవ్వి అక్కడ మరో ఎత్తిపోతల నిర్మిస్తారు. ఆ నీటిని గోనెగండ్ల మండలం చిన్నమర్రివేడువద్ద 0.25 టీఎంసీల నీటి నిల్వతో నిర్మించే జలాశయంలోకి మళ్లిస్తారు. 86.150వ కిలోమీటరు నుంచి 160వ కిలోమీటరు వరకు ఈ నీటిని తీసుకువెళ్తారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రేఖ నెం. 2414/2018

ఫారం VI (ఎ)


తేది:13-12-2018

ప్రాథమిక ప్రకటన

1	2	2a	3	4	5	6	7	8	9	10
1	84/2C2	[illegible]	2.94	0.19	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
2	84/3B	[illegible]	0.27	0.20	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
3	84/4B	[illegible]	0.21	0.19	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
4	84/5	[illegible]	0.24	0.24	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
5	84/6A	[illegible]	0.80	0.67	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
6	84/7A	[illegible]	1.04	0.33	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
7	83/1C2	[illegible]	1.14	0.86	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
8	83/2A2	[illegible]	1.11	0.05	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
9	83/2C	[illegible]	0.28	0.28	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
10	83/3A2	[illegible]	1.82	0.39	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
11	83/3C	[illegible]	0.26	0.26	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
12	83/4A2	[illegible]	1.62	0.59	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
13	83/4C	[illegible]	0.12	0.12	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
14	86/1A	[illegible]	3.50	0.16	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
					[illegible]					
15	87/3A	[illegible]	2.34	0.09	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
16	87/5A	[illegible]	1.00	0.07	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
17	105/1B	[illegible]	2.02	0.86	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
18	105/2A	[illegible]	2.12	0.05	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
19	106/2B	[illegible]	2.84	0.76	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
					[illegible]					
20	106/3	[illegible]	0.54	0.54	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
21	106/4A	[illegible]	0.62	0.21	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
22	107/2A	[illegible]	1.22	0.61	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
					[illegible]					
					[illegible]					
					[illegible]					
23	107/1B	[illegible]	1.52	0.22	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
24	107/6B	[illegible]	0.48	0.15	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
25	107/5B	[illegible]	0.37	0.35	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
26	107/4A	[illegible]	0.48	0.14	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
27	107/10B	[illegible]	0.34	0.04	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	
28	120/6B	[illegible]	1.14	0.35	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
29	121/9B	[illegible]	1.08	0.16	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
30	121/11B	[illegible]	0.13	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
31	121/12B	[illegible]	0.12	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
32	121/13B	[illegible]	0.09	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
33	121/14B	[illegible]	0.06	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
34	121/15B	[illegible]	0.08	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
35	125/4B	[illegible]	0.11	0.05	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
36	125/5B	[illegible]	0.56	0.31	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
37	125/10B	[illegible]	0.49	0.31	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
38	129/1B2	[illegible]	2.53	0.81	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
39	129/7B	[illegible]	2.20	1.20	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
40	130/2B	[illegible]	0.14	0.05	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
41	130/3B	[illegible]	0.34	0.02	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
42	130/9B	[illegible]	2.33	1.53	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
43	130/10B	[illegible]	0.36	0.18	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
44	130/11B	[illegible]	0.62	0.29	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
45	130/12B	[illegible]	0.21	0.16	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]				14.16						

సం/- [illegible], I.A.S., [illegible]

ఎన్టీఆర్ సినిమా ఎనలేని స్ఫూర్తిని నింపింది : సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య బ్యూరో : 'ఎన్టీఆర్ బయోపిక్' పై ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్ర బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ సినిమా ఎనలేని స్ఫూర్తిని నింపిందన్నారు. 30ఏళ్ల చర్త్రిను 3గంటల్లో చూపారన్నారు. తన భావాలతో రాజీపడ లేక ఉద్యోగాన్నే ఎన్టీఆర్ వదిలేశారన్నారు. మద్రాసు వెళ్లి అష్టకష్టాలు పడ్డారన్నారు. అయినా మనోధైర్యం కోల్పోలేదన్నారు. అచంచల విశ్వాసంతో ముందుకు పోయారన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించారన్నారు. తుఫాన్ బీభత్సం నష్టాలను ఎన్టీఆర్ చూశార న్నారు. తుపాన్‌లో ఇల్లు కూలకుండా నిట్టాడికి తన భుజం మోపాడన్నారు. ఆ బాధలను ప్రత్యక్షంగా అనుభవించారన్నారు. రైతులు,పేదల విపత్తు కష్టాలను చిన్ననాడే చూశారన్నారు. కాబట్టే సినీ నటుడు కాగానే జోలెపట్టి విరాళాలు సేకరించా రన్నారు. తానే స్వయంగా విరాళం ఇచ్చి స్ఫూర్తి నింపారన్నారు. ప్రభుత్వాలకు, సినీనటులకు, సమాజ సేవకులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. తుపాన్లలో బాధితులను ఆదుకోవడం ఎన్టీఆర్ నేర్పిందేనన్నారు. లాంతర్ వెలుగులో చదువుకున్నా రన్నారు. ఏ విద్యార్థికి ఆ కష్టాలు రాకూడదని ఆకాంక్షించారన్నారు. ప్రతి గ్రామానికి విద్యుత్ సం˘ఫరా లక్ష్యం పెట్టుకున్నారన్నారు. గుడిసెల్లో నివసించే కుటుంబాల బాధ చూశారన్నారు. అందుకే కాంక్రీట్ శ్లాబుతో పేదలకు ఫక్కాఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ఎన్టీఆర్ జీవితం ప్రతిఒకరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్టీఆర్‌గా బాలకష్ణ నటన బ్రహ్మాండంగా ఉంద న్నారు. ఇతర నటులు, సాంకేతిక వర్గం గొప్పగా చేశారన్నారు.

మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటాం

●242 కోట్ల రూపాయల తో ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభత్వానికి ప్రతిపాదనలు ● రాష్ట్రంలో మత్స్యకారులను ఎస్.టి కులాల జాబితాలోకి మార్చడానికి చర్యలు ● 50 సంవత్సరాలకె పెన్షన్లు మంజూరు చేయడం ● పొట్టిశ్రీరాములు పుట్టిన గ్రామంలో ఆయన పేరు మీద పర్యాటక కేందాన్ని ఏర్పాటు● ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు



రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం లోని జువ్వలదీన్నే గ్రామాములో 110 కోట్ల రూపాయల తో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. జువ్వలదీన్నే గ్రామంలో శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులు లను ఆర్థికంముగా, రాజకీయంగా ఆదుకుంటామని అన్నారు. రాష్ట్రంలో మత్యకారు తెలుగుదేశం పార్టీ వెంటే ఉంటారన్నారు. జువ్వలదీన్నే గ్రామంలో మత్స్యకారుల అభివృద్ధి కోసము 242 కోట్ల రూపాయల తో ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మత్యకారులను ఎస్.టి కులాల జాబితాలోకి మార్చడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మత్స్యకారులకు 50 సంవత్సరాలకె పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మత్స్యకారులకు జులై మాసము లో వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడము జరిగిందని ఆయన అన్నారు. .అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు గారు జువ్వలదీన్నే గ్రామంలో 1901వ సంవత్సరం లో పుట్టారన్నారు. 1952 లోమద్రాసు ఉమ్మడి రాష్ట్రగా ఉన్నప్పుడు తెలుగు భాషా ప్రయుక్త రాష్టాల కోసము అమరణ దీక్ష చేపట్టారన్నారు. మరణిస్తామని తేలిసికూడా ప్రత్యేక రాష్ట్రం కోసం అమరణ దీక్షలో పాల్గొని డిసెంబరు15 న మరణించారన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు మరణాంతర ము రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రజల నుండి ఆందోళనలు వచ్చాయన్నారు. అప్పుటి ప్రధాన మంత్రి నెహ్రూ గారు ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక తెలుగు రాష్ట్రము గా ప్రకటించడము జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసము ప్రాణాలు త్యాగము చేసిన మహనీయులనిఆయన అన్నారు. జువ్వలదీన్నే గ్రామంలో పొట్టిశ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషముగా ఉందన్నారు.అమరజీవి పొట్టిశ్రీరాములు పుట్టిన గ్రామంలో ఆయన పేరు మీద పర్యాటక కేందాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామంలో అమరజీవి పొట్టిశ్రీరాములు పేరుతో పార్క్ ను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు.జువ్వల దీన్నే వాగుకు పొట్టి శ్రీరాములు గారి పేరు పెడుతున్నట్టు ఆయన అన్నారు.ఈ సందర్భంగా కావలి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘము ప్రతినిధులు మాదాసు గోపాలయ్య,గ్రంథి యానాది శెట్టి,తదితరులు ముఖ్యమంత్రి నికలిసి టర్న్ ఓవర్ టాక్స్ మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జువ్వల దీన్నే గ్రామంలో25.30 కోట్ల రూపాయల తో చిప్పలేరు వాగుమీద హైలెవల్ బ్రిడ్జి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిచారు. 4 కోట్ల రూపాయల తో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు గారి మార్గ్, ఆర్చ్ మరియు కాంస్య విగ్రహాన్ని,స్మారక పర్యటక కేంద్ర భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట వురపాలక శాఖ మంత్రి శ్రీ పి.నారాయణ, కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బీదా మస్తాన్ రావు, మాజీ మంత్రి అదాల ప్రభకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మంగుమూరు శ్రీధర్ కృాఎష్ణా రెడ్డి, కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు రామ్ కోటా రెడ్డి,నాయుడు రామ్ ప్రసాద్, నెడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఏరిక్సన్ బాబు,నెల్లూరు సహకార బ్యాంకు చైర్మన్ ధను జయ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్రీ ముత్యాల రాజు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


బాలయ్య, క్రిష్‌ను సత్కరించిన సీఎం



అమరావతి, సూర్య బ్యూరో : 'ఎన్టీఆర్' చిత్ర కథనాయకుడు నందమూరి బాలకృష్ణ, దర్శకుడు క్రిష్ జాగర్ల మూడిని ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కరించారు. శుక్రవారం ఉండవల్లి లో సీఎం చంద్రబాబును నటుడు బాలకృష్ణ, దర్శకుడు క్రిష్ కలుసు కున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్టీఆర్ పాత్రను అద్భు తంగా నటించారని బాలకష్ణను ప్రశంసించారు. అలాగే ఎన్టీఆర్ జీవి తాన్ని, త్యాగాన్ని, కార్యదక్షతను ప్రజ లకు అర్థమయ్యేలా చిత్రరూపమిచ్చా రంటూ దర్శకుడు క్రిష్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు.

ఎన్టీఆర్‌లా బాలకృష్ణ వందశాతం కనిపించారు

సూపర్‌స్టార్ కృష్ణ



అమరావతి, సూర్య బ్యూరో : 'యన్.టి.ఆర్–కథానాయకుడు' చిత్ర బందాన్ని సూపర్‌స్టార్ కష్ణ అభినందించారు. ఈ సినిమాను చూసిన ఆయన బాలకష్ణ నటనను మెచ్చుకున్నారు. బాలకష్ణ వందశాతం ఎన్టీఆర్‌లా కనిపించారు. ఆయన అన్ని గెటప్‌లలోనూ బావున్నారు. కచ్చితంగా ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను' అని కష్ణ చెప్పారు. విజయనిర్మల, నరేష్ కూడా 'కథానాయకుడు' చిత్ర బందాన్ని ప్రశంసించారు. ఎన్టీఆర్ బయోపిక్‌కు సంబంధించిన రెండోభాగం 'యన్.టి.ఆర్–మహానాయకుడు' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాకు క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. బాలకష్ణ నిర్మాత. ఎమ్.ఎమ్. కీరవాణి బాణీలు అందిస్తున్నారు. ఈ సినిమాను చూసిన పలువురు సినీ ప్రముఖులు ఇప్పటికే తమ అభిప్రాయాల్ని పంచుకున్నారు. మోహన్‌బాబు, మహేశ్‌బాబు, అశ్వినీదత్, కోన వెంకట్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, సుధీర్‌బాబు, మనోజ్ కుమార్, బీవీఎస్ రవి, గోపీ మోహన్, మంచు విష్ణు, కొరటాల శివ, గోపీచంద్ మలినేని తదితరులు సినిమా అద్భుతంగా ఉందని ట్వీట్లు చేశారు.

ఎపి అన్నా, తెలుగు ప్రజలన్నా మోడీకి చులకన

(పెద్దాపురం సూర్య ప్రత్యేక ప్రతినిధి) :పెద్దాపురం జన్మభూమి కార్యక్రమంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రన్న అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. 68 ఏళ్ల వయస్సులో ముఖ్యమంత్రి ఇంత కష్టపడుతుంటే, హోదా ఇచ్చి ప్రోత్సహించాల్సింది పోయి తెలుగు ప్రజలకు మోడీ నమ్మకద్రోహం చేసారన్నారు. మోడీ మొనర్క్‌లా వ్యవహరిస్తున్నారన్నారు. ఆర్బీఐ, సీబీఐ వ్యవస్థలను భ్రష్టుపట్టించారన్నారు. ఆఖరికి సుప్రీం కోర్టు తీర్పుని కూడా లెక్క చెయ్యను అని మోడీ అంటున్నారన్నారు.హోదా కోసం పోరాటం చేస్తుంటే పార్లమెంట్ సాక్షిగా మీ అంతు చూస్తాం అని బెదిరిస్తారన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ గురించి నిలదీస్తే ఐటీ రైడ్స్ చేయించారన్నారు. విశాఖ రైల్వే జోన్ కావాలి అని అడిగితే ఈడీ కేసులు పెడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, తెలుగు ప్రజలు అన్నా మోడీకి చులకన అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రిని లుచ్చా అని రాష్ట బీజేపీ నాయకులు అంటుంటే మోడీ ఆనందంగా నవ్వుకుంటున్నారన్నారు. రాష్ట బీజేపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే రాష్ట్రానికి న్యాయం చెయ్యమని మోడీ దగ్గర పోరాటం చెయ్యాలన్నారు. టీడీపీ ఢిల్లీ పై పోరాటం చేస్తుంటే మోడీ జగన్‌తో జోడి కట్టారన్నారు. అందుకే ఆయన పై ఉన్న 420 కేసు మొదటికి వచ్చిందన్నారు. కోడి కత్తి కేసు ఎన్ఐఏకి అప్పగించారన్నారు. హోదా ఇవ్వాల్సిన

జన్మభూమిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన
మంత్రి నారా లోకేష్

మోడీని దొంగ అబ్బాయి విమర్శించడన్నారు. పాదయాత్ర ముగింపు సభలో గంటన్నర మాట్లాడిన దొంగ అబ్బాయి మోడీ పేరు కూడా ఎత్తలేదు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్ ఊసే లేదన్నారు. కేవలం ముఖ్యమంత్రిని తిట్టడానికి మాత్రమే సభ పెట్టుకున్నారన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు వద్దు ఈ దొంగ అబ్బాయి అంటున్నారన్నారు. వైసీపీ ఒక డ్రామా కంపెనీ అని అన్నారు. మొదట రాజీనామా డ్రామా, తరువాత కోడి కత్తి డ్రామా, ఇప్పుడు ఆవు–అంబులెన్స్ డ్రామా ఆడుతున్నారన్నారు. అందుకే ఆయన పేరు జగన్‌మోహన్‌రెడ్డి కాదు, జగన్ మోడీ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమం కొనసాగాలి అంటే మళ్ళీ ముఖ్యమంత్రి చంద్రబాబు రావాలన్నారు. మంత్రి నారా లోకేష్ పెద్దాపురం నియోజకవర్గంలో పర్యటనలో 5 కోట్ల వ్యయంతో కట్టమూరు గ్రామంలో నిర్మించిన మల్టీ విలేజ్ తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 16 గ్రామాలకు తాగునీరు అందుతుంది. పెద్దాపురంలో 1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎంపిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. 25 లక్షల అంచనా వ్యయంతో పెద్దాపురంలో కావు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 25



లక్షల అంచనా వ్యయంతో పెద్దాపురంలో అగ్రికల్చర్ ఆఫీస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 10 లక్షల అంచనా వ్యయంతో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 4.93 కోట్ల వ్యయంతో కట్టమూరు గ్రామంలో జలధార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కులాయి ఇచ్చే పథకానికి శంకుస్థాపన చేశారు.

పార్టీ మారాల్సిన అవసరం నాకేంటి?

మంత్రి అఖిలప్రియ



కర్నూలు, సూర్య ప్రతినిధి : భూమా కుటుంబం టీడీపీను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. తాము పార్టీ మారుతున్నట్టు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఏపీ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి కొట్టిపారేశారు. తాము టీడీపీలోనే కొనసాగుతామని స్పష్టంచేశారు. 'నా చెల్లెల్ని కూడా తీసుకొని నేను జనసేనలోకి వెళ్తున్నానని' ఒక ఛానల్‌లో ప్రచారం చేస్తున్నారని అఖిలప్రియ అన్నారు. అసలు టీడీపీ నన్నెందుకు దూరం పెడుతుంది? పార్టీ మారాల్సిన అవసరం నాకేంటని ఆమె ప్రశ్నించారు. పార్టీకి, తనకు మధ్య ఎలాంటి ఇబ్బందులు లేవని అఖిలప్రియ స్పష్టం చేశారు. తాము పార్టీ మారతామంటూ రెండు మూడు రోజుల నుంచి వార్తలు వస్తున్నాయని, ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే ఉంటామని భూమా బ్రహ్మానందరెడ్డి స్పష్టంచేశారు. భూమా కుటుంబం రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది కూడా టీడీపీలోనేనని, చివరి దాకా ఆ పార్టీలోనే కొనసాగుతామని ఆయన తెలిపారు.

కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను కలిసిన బిజెపి నేతలు



(మేజర్ న్యూస్ శ్రీకాకుళం అర్బన్) కేంద్ర మంత్రి పియూష్‌గోయల్‌ను శ్రీకాకుళం జిల్లా బిజెపి నేతలు శుక్రవారం ఢిల్లీలో కలిసారు. శ్రీకాకుళం రోడ్డ రైల్వేస్టేషన్‌కి ప్లాట్‌ఫారం పెంచి అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉందని, జిల్లాలో ఉన్న రైల్వేస్టేషన్ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. 19 రైల్వే స్టేషన్స్ చైన్నె టు హౌరా మెయిన్ లైన్. 12 రైల్వే స్టేషన్స్ అండర్ వాల్టేర్ డివిజన్‌లో ఇబ్బందులను గుర్తించి ఉత్తరాంధ్రకి న్యాయం చేయాలని కోరారు.

ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం



● జగన్‌ది పాదయాత్ర కాదు తీర్థయాత్ర ● అసెంబ్లీకి రానివారికి విమర్శించే అర్హత లేదు ● అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు ● జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి,రెవెన్యూ,దేవాదాయ శాఖా మంత్రి కెఈ. క్రిష్ణమూర్తి

వెల్దుర్తి,మేజర్‌న్యూస్(కర్నూలు)ఃప్రజల సంక్షేమమే రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయం అని రాష్ట ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ, దేవాదాయ శాఖా మంత్రి కెఈ క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. 6వ విడత జన్మభూమి సందర్బంగ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగ కెయి మాట్లాడుతురాష్ట విభజన అశాస్త్రీయంగా జరిగిందన్నారు. విభజన సమయంలో రాష్ట్రం 16వేల కోట్లలోటు బడ్జెట్‌లో ఉందన్నారు. ఆదాయం ఉన్న హైదరాబాదును వదులుకుని వచ్చామన్నారు. ఆర్థికలోటు ఉన్నా నవ్యాంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి అభివృద్ధిలో పరుగులు తీయిస్తున్నారన్నారు. ఆడబిడ్డలకు ఆస్థిలో హక్కు కల్పించిన ఘనత తెలుగదేశం వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి యన్.టి.రామారావుకే దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అందించడమే కాక శిక్షణను ఇప్పించి ఉద్యోగ అవకాశాలనుకల్పిస్తున్నామన్నారు. పెద్ద,పెద్ద జబ్బులు వస్తే పేదలకు ముఖ్య మంత్రి సహయనిధి నుండి లక్షల రూపాయలు అందించి ఆరోగ్యాన్ని బాగు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి గర్భం దాల్చినప్పటి నుంచి మహాప్రస్థానం వరకు ప్రతి ఇంట్లో ఏదో ఒక పథకం ద్వారా లబ్ధిని అంది స్తున్నామన్నారు. అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత తెలుగుదేశంకే దక్కుతుందన్నారు. వైయస్ఆర్ పార్టీ నాయకుడు చేసింది పాదయాత్ర కాదని అది తీర్థ యాత్ర అని కెయి ఎద్దేవా చేశారు. మహిళలు కూడ ప్రతి రోజు 7 కిలోమీటర్లు అవలీలగా నడుస్తారని విమర్శించారు. అసెంబ్లీకి రాని వారు ఎదుటి వారిని ప్రశ్నించే అర్హత లేదన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నందున శాసన సభలో సమస్యలపై ప్రశ్నించాలన్నారు. అలా కాకుండ పాదయాత్రలేంటని ఆయన విమర్శించారు. 2022 నాటికి దేశంలో అత్యుత్తమ మూడు రాష్ట్రాలలో ఒకటిగా, 2029 నాటికి దేశంలోనే అత్యుత్తమైన రాష్ట్రంగ, 2050 నాటికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగ నిలబెట్టాలన్న ఆశయంతో పనిచేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ అన్నారు. 40 స్వయం సహాయక సంఘాలకు రూ. 1.42కోట్ల విలువైన మెగా చెక్కును మహిళలకు అందజేశారు. రజకులను యస్‌సి జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రజక మిత్ర బృంద సంఘం రాష్ట అధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్‌రావు బృందం ఉపముఖ్యమంత్రికివినతి పత్రం అందించారు. రజకులను ఉద్దేశ్యపూర్వకంగ కులం పేరుతో దూషిస్తే చట్ట పరంగ చర్యలు తీససుకునేలా రాబోవు అసెంబ్లీ సమావేశంలో చట్టం తీసుకు రావాలనికోరారు. కార్యక్రమానంతరం రైతులకు 18 పెద్ద ట్రాక్టర్లు, 5 చిన్న ట్రాక్టర్లు మొత్తం 23 ట్రాక్టర్లను సబ్సిడి ధరపై పంపిణి చేశారు. వాడ వాడలా చంద్రన్న బాట పథకం కింద రూ. 34 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి కెయి శ్యాంకుమార్, నాయకులు సుబ్బరాయుడు, జ్ఞానేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జగన్‌పై దాడి కేసులో శ్రీనివాస్‌కు రిమాండ్



విజయవాడ, సూర్య బ్యూరో : జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీనివాస్‌ను పోలీసులు ఎన్ఐఏ కోర్టులో హాజరుపర్చారు. ఈ నెల 25 వరకు కోర్టు రిమాండ్ విధించింది. విజయవాడ సబ్ జైలుకు తరలించాలని ఆదేశాలు జారీ చేసింది. నిందితుడు శ్రీనివాస్‌ను కస్టడీకి ఇవ్వాలని ఎన్ఐఏ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్ఐఏ పిటిషన్‌పై నిందితుడి తరవు లాయర్ కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ఎన్ఐఏ పిటిషన్‌ను కోర్టు పెండింగ్‌లో పెట్టింది

భావనపాడు పోర్టు నిర్మాణానికి అంగీకారం

● మత్స్యకార ప్యాకేజీ క్రింద ప్రతి సభ్యునికి రూ.2 లక్షలు చెల్లింపు ● పోర్టులో ప్రతి విభాగంలో స్థానికులకు ప్రాధాన్యతకల్పించాలి ● భావనపాడు, దేవునల్తాడ గ్రామాలను , స్మార్ట్ సిటి స్థాయిలో ఉండేదుకు ప్రయత్నం ● రాష్ట రవాణా, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



(సూర్యబ్యూరో శ్రీకాకుళం) భావనపాడు పోర్టు నిర్మాణానికి స్థానిక ప్రజలు అంగీకరించారు. భావనపాడు పోర్టు నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ చేయుటకు సమ్మతిని తెలిపారు. సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామంలో భావనపాడు పోర్టు ప్రాజెక్టు కమిటి సమావేశం శుక్ర వారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట రవాణా, బి.సి.సంక్షేమ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యులు కింజరావు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర బాబు, పోర్టు డైరెక్టర్ కోయ ప్రవీణ్, రెవిన్యూడివిజనల్ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, భావనపాడు, మర్రిపాడు, దేవునల్తాడ గ్రామాల నుండి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. భావనపాడు గ్రామ పంచాయతీ పోర్టు నిర్వాసితుల హక్కుల సాధన కమిటి అధ్యక్షులు కారాడ పోతయ్య, ఉపాధ్యక్షులు సైన గురువులు, సహకార్యదర్శి కారాడ నీలకంఠేశ్వర రావు తదితరులు భావనపాడు పోర్టు నిర్మాణం, వునరావాస కాలనీలో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు. మత్స్యకార ప్యాకేజీ క్రింద కుటుంబంలోని ప్రతి సభ్యునికి రూ.2 లక్షలు చొప్పున ఏకకాల పద్ధతిలో చెల్లింపు చేయాలని, జీవన భ తి కోల్పోతున్నందున కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు రూ.10 వేల చొప్పున పది సంవత్సరాల వరకు చెల్లించాలని కోరారు. మెరైన్ బోట్లను ఉచితంగా లేదా 90 శాతం రాయితీతో డీప్ ఫిషింగు చేయుటకు సమకూర్చాలని, గృహ నిర్మాణానికి ఏడు సెంట్ల స్థలాన్ని, రూ.15 లక్షలను చెల్లించాలని, ఒక ఇంటిలో వివిధ కారణాల వలన ఎక్కువ కుటుంబాలు నివశిస్తున్నాయని, అటువంటి కుటుంబాలకు ఒక్కో ఇళ్ళు మంజూరు చేయాలని, కోరాయి. పోర్టులో ప్రతి విభాగంలో స్థానికులకు ప్రాధాన్యతను కల్పించాలని పేర్కొంటూ అధికార స్థాయి ఉద్యోగాల్లో 10 శాతం, ఇంజనీరు, సూపర్వైజింగు స్థాయి ఉద్యోగాల్లో 30 శాతం., వెల్డింగు, ఫిట్టర్ ఉద్యోగాల్లో 50 శాతం, క్రింది స్థాయి ఉద్యోగాల్లో 70 శాతం తమకు ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి రూ.5 వేల పించను చొప్పున 20 సంవత్సరాలు చెల్లించాలని, వునరావాస కాలనీకి తరలి వెళ్ళుటకు రవాణా ఛార్జీగా రూ.75 వేలు చెల్లించాలని, వునరావాస కాలనీని అన్ని ప్రాంతాలకు అనుసంధానం చేయాలని, జూనియర్ కళాశాల వరకు విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని, 10 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఇతర మౌలికవసతులు పూర్తి స్థాయిలో కల్పించాలని, గ్రామాల్లో ఉన్న ఒక్కో దేవాలయానికి 3 ఎకరాల వరకు స్థలం కేటాయించాలని, వాటి నిర్మాణ వ్యయం అందించాలని కోరారు. మర్రిపాడు గ్రామ ప్రజలు అట్టాడ రాంప్రసాద్ నేత త్వంలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తూ వ్యవసాయ భూములకు ఎకరాకు రూ.60 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ప్రతి ఎకరాకు అమరావతి తరహాలో అగనంగా 20 సెంట్ల భూమిని వాణిజ్య సముదాయంలో కేటాయించాలని కోరారు. రాష్ట రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలను కష్టాల్లోకి నెట్టి పోర్టు నిర్మించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు. పోర్టుతోపాటు ఫిషింగు హార్బర్ నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. పోర్టు నిర్మాణం వలన గ్రామాలు తరలుతాయని, వునరావాస కాలనీల్లో పూర్తి సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. ఎటువంటి ఆందోళన అవసరం లేదని మంత్రి స్పష్టం చేసారు. మర్రిపాడు గ్రామస్తులు 80 శాతం మేర భూములను కోల్పోతున్నారని వారికి ఎటువంటి ఇబ్బందిలేకుండా న్యాయం జరుగుటకు కృషి చేస్తామన్నారు. ప్రజల అంగీకారం మేర పాత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి తెలిపారు. పార్లమెంటు సభ్యులు కింజరావు రామ్మోహన్ నాయుడు జిల్లా ప్రజల చిరకాల కోరిక భావనపాడు అన్నారు. ఉద్యోగాలు లేక జిల్లా యువత, పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వేలుతున్నారని అన్నారు. గుజరాత్ వంటి సుదూర ప్రాంతాలకు వెళుతున్నారని, పాకిస్తాన్‌కు చిక్కిన వారిలో 15 మంది శ్రీకాకుళం జిల్లా వాసులని అన్నారు. భావనపాడు, దేవునల్తాడ గ్రామాల ప్రజలు ముత్తాతల నుండి జీవిస్తున్నారని అటువంటి గ్రామాలను విడిచి వెళ్ళటం వాటితో ఉన్న అనుబంధం మేరకు కష్టతరమైందన్నారు. అదేసమయంలో భవిష్యత్తులో ఉద్యోగాల ఆశ, తరువాతి తరాలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక పరిస్థితులు మెరుగు వంటి పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఆశలను అవకాశాలుగా మలచుకోవాలని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు లేక ఇబ్బందులు కలుగుతుంటే వంశధార, ఆఫ్ షోర్ ప్రాజెక్టులకు వెయ్యి కోట్ల నిధులను తీసుకు వచ్చిన ఘనత రాష్ట రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు దక్కుతుందని అన్నారు. భావనపాడు, దేవునల్తాడ గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలకు రెట్టింపు సౌకర్యాలు వస్తాయని, స్మార్ట్ సిటి స్థాయిలో ఉండుకు ప్రయత్నిస్తామని అన్నారు. కింజరావు కుటుంబంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని భరోసా ఇచ్చారు. చరిత్రను తిరగరాయాలని, ఉపాధికల్పించే జిల్లాగా శ్రీకాకుళం ఆవిర్భవించాలని అన్నారు. తద్వారా జిల్లా రూపురేఖలు పూర్తిగా మారనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ సహాయ సంచాలకులు డి.బి.డి.బి.కుమార్, భావనపాడు ప్రత్యేక అధికారి ఆదినారాయణ, జెడ్పిటిసి లమత లక్ష్మి, ఎల్.ఎల్.నాయుడు, మండల ప్రత్యేక అధికారి మరియు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డా.వి.వి.క ష్ణమూర్తి , బి.సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికార సాధన ద్వారానే దళిత బహుజనులకు విముక్తి



విజయవాడ, సూర్య బ్యూరో : రాజ్యాధికార సాధన ద్వారానే దళిత బహుజనులకు విముక్తి వస్తుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ స్పష్టం చేశారు. పార్టీ ఎపి రాష్ట కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన చేస్తున్న అగ్రకుల దోపిడీ, కేంద్ర రాష్ట ప్రభుత్వాల మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయాలని పిలువునివ్వడం జరిగింది. రాజకీయాలు కేవలం 2, 3 కులాల చేతుల్లో నిర్బంధం చేసి మెజారిటీ ప్రజలఅయిన దళిత బహుజనులను అణచివేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ఈ దోపిడీ ప్రభుత్వాలు తుంగలో త్రొక్కుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వాలు స్వాతంత్ర్య వచ్చి 73 సంవత్సరాలుగా దళిత బహుజన బ్రతుకుల్లో ఎటువంటి మార్పు తీసుకురాలేదన్నారు. బాబు, జగన్, పవన్ పార్టీలతో దళితులకు ఒరిగేది ఏమీలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు వి.ఎల్.రాజు, దాసరి రామచంద్రరావు, బి.రమేష్, మనోజ్‌కుమార్, దాసరి అన్నపూర్ణ, దేవరాపల్లి బాబూరావులు పాల్గొన్నారు.

ఎపి రవాణా శాఖ సరికొత్త నిర్ణయం

అమరావతి, సూర్య బ్యూరో : దేశంలోనే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ సరికొత్త నిర్ణయం తీసుకుంది. 'ఒక రాష్ట్రం – ఒక నంబర్' విధానం అమలులోకి తీసుకురావాలని నిర్ణయించింది. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఒకే సిరీస్ నంబర్ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వాహనాలకు ఒకే సిరీస్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. దీంతో వాహనాన్ని ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సదుపాయం కలగనుంది. ఏపీ 39 సిరీస్‌తో కొత్త రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం కానున్నాయి. ఒకే సిరీస్ విధానంతో రవాణా శాఖకు అధిక ఆదాయం వస్తుందని రాష్ట రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వాహనదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని చెప్పారు.

పండుగకు పట్నం పల్లెబాట



సంక్రాంతి రాకతో నగరాలన్నీ వెలవెలబోయాయి. సంవత్సరానికొకసారి వచ్చే పెద్దపండుగ కావడంతో దాదాపు నగరాలన్నీ ఖాళీ అయి పల్లెలు పండుగ కళను సంతరించుకుంటున్నాయి. నిత్యం కార్లు, బైకులు, బస్సులు ఇలా వివిధ వాహనాలతో నగరాల్లో రద్దీగా దర్శనమిచ్చే రోడ్లు ఇప్పుడు ఖాళీగా కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా వరుస సెలవులు రావడంతో విద్యార్థులు సహా సాఫ్ట్‌వేర్, వివిధ రంగాల్లో పనిచేసే ఉద్యోగస్తులు కూడా తమ కుటుంబాలతో కలిసి స్వంత ఊర్లకు చేరుకుంటున్నారు.ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు, ముంబై తదితర నగరాల్లో పనిచేసే ఉద్యోగులు, చదువుకునే విద్యార్థులు స్వంత ఊర్లకు చేరుకోవడంతో ఆయా నగరాలు దాదాపుగా సగం ఖాళీ అయినట్లు రోడ్లన్నీ వెలవెలబోయాయి.

ప్రతీ సంక్రాంతికి నగరం ఊరెల్లిపోతుంది. ఈ ఏడాదీ సంక్రాంతి పండుగ రానే వస్తుంది. . సంక్రాంతికి నగరం నుంచి పల్లెలకు వెళ్లే ప్రయాణీకులకు ఇరు రాష్ట్రాలలో ఆర్టీసీలు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావటంతో నగరాలన్నీ వెలవెలబోయాయి. నిత్యం కార్లు, బైక్లు, బస్సులు ఇలా వివిధ వాహనాలతో నగరాల్లో రద్దీగా దర్శనమిచ్చే రోడ్లు ఇప్పుడు ఖాళీగా కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా వరుస సెలవులు రావడంతో విద్యార్థులు సహా సాఫ్ట్వేర్, వివిధ రంగాల్లో పనిచేసే ఉద్యోగస్తులు కూడా తమ కుటుంబాలతో కలిసి స్వంత ఊర్లకు చేరుకుంటున్నారు. సంవత్సరానికొకసారి వచ్చే పెద్దపండుగ కావడంతో దాదావు నగరాలన్నీ ఖాళీ అయి పల్లెలు పండుగ కళను సంతరిం చుకుంటున్నాయి. ఇప్పటికే హైదరాబా ద్, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో పనిచేసే ఉద్యోగులు, చదువుకునే విద్యార్థులు స్వంత ఊర్లకు చేరుకోవడంతో ఆయా నగరాలు దాదావుగా సగం ఖాళీ అయినట్లే కనిపిస్తున్నా యి. ఇక శుక్ర, శనివారాల్లో స్థానికులు తప్ప మిగతా వారంతా సొంత గూటికి చేరుకోనున్నారు. కాగా ఊర్లకు వెళ్లే వారి సంఖ్య అనుకున్న దానికంటే ఎక్కువగా ఉంది. కొంతమందికి రైలు, బస్సు రిజర్వేషన్లు దొరకకపోవడంతో స్వంత వాహనం లోనో లేక ఏ కారో కిరాయికి మాట్లాడు కుని మరి వెళ్తున్నారు. దీంతో హైదరా బాద్ నుంచి విజయవాడ టోల్ గేట్ల వర కూ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచి పోతున్నాయి. దీంతో సంక్రాంతి ప్రయాణం..సహనంతో కూడుకున్న ప్రయాణంగా మారింది. ఇక రైళ్ల సంగతి అయితే చెప్పనవసరం లేదు. రిజర్వేషన్లు అయిపోయినా చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ ఉండటంతో అధికారులు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయడంతో పాటు వెయిటింగ్ లిస్ట్ ఎక్కువగా రైళ్లకు బోగీల సం ఖ్య పెంచే పనిలో పడ్డారు. జనరల్ కంపార్ట్మెంట్లలో అయితే ఇసుకేస్తే రాలనంత మంది ఉన్నారంటే రద్దీ ఏ మాత్రం ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రయాణం ప్రహసనం

ఈసారి హైదరాబాద్ నుంచి తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు దాదావుగా 35 లక్షల మందికి పైగా సొంతూళ్లకు వెళ్తారని అంచనా. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రా ప్రజలు సంక్రాంతికి తప్పకుండా స్వగ్రామా లకు వెళ్తారు. నగరం విస్తరిస్తోన్న సంద ర్భంగా వీరి సంఖ్య ఏటా పెరుగుతూనే వస్తోం ది. దీంతో సొంతూళ్లకు వెళ్లడం ఓ ప్రహస నంగా మారింది. ఏపీకి వెళ్లాల్సిన ప్రత్యే క బస్సులు, రైళ్లపై అవుడే చర్చ మొదలైంది. ప్రయివేటు సంస్థలు కూడా సిబ్బందికి సెలవులు ఇవ్వడంతో వారు సొంతవారితో సంతోషాలు పంచుకోటానికి వెళ్లారు.

చేతులెత్తేసిన అధికారులు

హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు సంక్రాంతి సీజన్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా సర్వీసుల సంఖ్య పెరిగిందని అధికారులు చెబుతున్నారు. వీటిని నడిపిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ పదుల సంఖ్యలోనే ఉన్నాయి. కేవలం ప్రైవేట్ బస్సుల బుకింగ్ కోసమే పలు మీడియేటర్ సంస్థలు సేవలందిస్తున్నాయి. ఈ క్రమంలో పండుగ డిమాండ్, ప్రయాణికుల అవసరాలు, ఏజెన్సీల కమీషన్లు. ఇలా లెక్కలేసుకొని వాటన్నింటిలోనూ భారీగా టికెట్ ధరలు పెంచేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ దూకుడును మొదట్లోనే అడ్డుకోవాల్సిన ఆర్టీఏ అధికారులు చేతులెత్తేశారు. ఇదే అదునుగా ప్రైవేట్ ట్రావెల్స్ మాఫియా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోంది. ప్రైవేటు బస్సుల్లో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి చిరునామా తప్పనిసరిగా ఉండాలనే నిబంధన నామమాత్రం కూడా అమలు కావడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆర్టీఏ అధికారులు తనిఖీలను మర్చిపోవటం ప్రైవేట్ ట్రావెల్‌లకి కలిసొస్తోందంటున్నారు ప్రయాణీకులు.

పంచాయతీ ఎన్నికల నేపథ్యంతో

పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఊరికి రావాలంటూ పిలువులు వస్తున్నందున.. ఈసారి తెలంగాణ పల్లెలకూ ప్రయాణికులు పోటెత్తుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జనవరి 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉం డటంతో సహజంగానే రద్దీ ఉంటుంది. దీంతో ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఒక్క నగ రం నుంచే దాదావుగా 10 లక్షల మంది కిపైగా తెలంగాణ ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లనున్న ట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నా రు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రభుత్వం మూడు రోజులపాటు అధికారికంగా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ప్రకటించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు కూడా సొంత ఊళ్లకు పండుగ కోసం వెళ్లిపోయారు. ముందస్తుగా రైళ్లల్లో టికెట్ బుక్ చేసుకున్న వారికి అదనపు ఛార్జీలు గండం తప్పినా.. అలాంటివారు చాలా తక్కువ. ఏపీ నుంచి వచ్చి నగరంలో స్థిరపడిన వారిలో ఎక్కువ మంది సాఫ్ట్వేర్, ఇతర ప్రైవేటు కంపెనీల్లో పనిచేస్తున్నారు. ఇలాంటి వారంతా జనవరి 7 తర్వాత ప్రయాణాలు ప్లాన్ చేసేవారిపై అదనువు భారం తప్పడం లేదు. మొత్తానికి అటు సర్కారు వాహనాలలో కూడా 50 శాతం అధికంగా వసూలు చేస్తున్నారు. దీంతో ఛార్జీలు ప్రయాణీకు లకు గుదిబండగా తయారయ్యాయి అని చెప్పక తప్పదు.

అదనవు బస్సులు

మరోవైవు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే అదనవు బస్సులు కేటాయించా మం టున్నారు. ప్రయాణికుల రద్దీ బట్టి వాటి సంఖ్యను మరింత పెంచుతామం టున్నా.. అసలు ముందుగా రిజర్వేషన్లు చేయించుకున్న బస్సుల జాడ తెలి యక గంటల కొద్దీ ప్రయాణీకులు నిరీక్షిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అదనవు రైళ్లు, బస్సులు ఎన్ని వేసినా ఫలితం కనిపించడం లేదు. దీంతో బస్టాండ్లన్నీ జనంతో కిటకిటలాడుతున్నాయి. జిల్లాలకు వెళ్లే ఏ బస్సు కూడా ఖాళీగా కనిపించడం లేదు. ముందుగా రిజర్వేషన్లు చేయించుకున్నవారుసైతం బస్టండ్‌లలోనికి వెళ్లేందుకు కూడా దారి కనిపించనంత జనం ఉండటం గమనార్హం.



కాసుల పంట

ప్రతియేడూ మాదిరిగానే.. ఈ పండుగ సీజన్.. అటు ప్రైవేట్ ట్రావెల్స్‌కు, ఇటు ఆర్టీసీకి కాసుల పంట పం డిస్తోంది. ముందుగానే పక్కా ప్లాన్‌గా ప్రకటనలు గుప్పించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీలు అధికారిక బాదుడును మొదలెట్టాయి. ప్రజల సౌకర్యం కోసం ప్రత్యేక సర్వీసులు నడువుతున్నామంటూనే.. అదనవు చార్జీలు వసూలు చేస్తున్నాయి. మరోవైవు.. ప్రైవేట్ ట్రావెల్స్ చార్జీలకు అసలు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఫలితంగా.. పండుగ మూడ్లో సంతోషంగా సొంతూళ్లకు పయనమవుతున్న జనం.. ఓవైవు రద్దీ, మరోవైవు అదనవు చార్జీల మోతతో బెంబేలెత్తిపోతున్నారు.

రిజర్వేషన్లు ఉన్నా సరే సరకం

సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు ప్రయాణికులతో నిండిపోతున్నాయి. అన్ని రైళ్లలనూ ప్రయాణికులు కిక్కిరిసిపోతున్నారు. నెల ముందే రైల్వే రిజర్వేషన్లు చేసుకున్నా.. రద్దీలో, జనం మధ్య రైలు ఎక్కలేక పోతున్నవాళ్లూ ఉన్నారు. అప్పటికప్పుడు వెళ్లాలనుకున్న వాళ్లు, సాధారణ జనం జనరల్ బోగీల్లో సీట్లు దొరక్క, కిందకూర్చునే స్థలం కూడా కనిపించక నిల్చునేందుకూ అవకాశం లేక ఒంటికాలిపై ప్రయాణి స్తున్నారు. అదీ కుదరకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయి స్తున్నా రు. అయితే.. అటు రైళ్లు సరిపోక.. ఇటు బస్సులూ సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. మరో వైవు.. హైదరాబాద్ నుంచి వెళ్లే అన్ని రూట్లలోనూ టోల్‌గేట్‌ల దగ్గర వాహనాలు బారులు తీరుతున్నా యి. అటు.. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులకు తోడు.. పలువురు సొంత వాహ నాల్లోనూ పల్లెబాట పట్టడంతో టోల్‌గేట్ల దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది.

సంక్రాంతి శోభ పల్లెకు

యేడాదంతా కాంక్రీట్ జంగిల్లో గడిపే జనం.. పండుగ సమయంలో పచ్చని పల్లెల్లో సేదతీరేందుకు. అయిన వాళ్లందరినీ కలుసుకొని.. సరదాగా గడపటానికి మొగ్గు చూవుతున్నారు. దీంతో హైదరాబాద్‌లోని జనాలు కుటుంబ సమేతంగా సొంతూళ్లకు తరలివెళ్లారు.. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ వచ్చేసింది. ఓ వైవు పల్లెలు కళకళలాడుతున్నాయి. ఇప్పటికే ఈనెల 10 నుండి 14వ తేదీ వరకు బస్సు సర్వీసులను పెంచబోతున్నట్లు రంగారెడ్డి జిల్లా టిఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ యాదగిరి తెలి పారు. హైదరాబాద్ నగరం నుండి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు 5వేల 252 బస్సులు సిద్ధం చేశారు. నగరం లోని ఎంజీబీఎస్ నుండి 3వేల 400బస్సులు అందు బాటులో ఉండనున్నాయి. అంతేకాకుండా రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక తెలంగాణలోని వివిధ ప్రాంతాల విషయానికొస్తే 15 వందల92 బస్సులను ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడపబోతుంది. అంతే కాక పండగ రద్దీని దృష్టిలో పెట్టుకొని సిటీ బస్సులను వినియోగించేందుకు ఏర్పాట్లు చేసింది. రోజుకు 400 మెట్రో ఎక్స్ ప్రెస్ , డీలక్స్ బస్‌లను వాడబోతున్నారు.

అందినంతా దోచుకో

హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు రైలు, ఆర్టీసీ వంటి ప్రజా రవాణా సంస్థలే కీలకం. అయితే..పండుగల సమయంలో ఉండే రద్దీని నియంత్రించడం సాధ్యంకాకపోవడంతో.. ఈ వ్యవస్థలు అదనవు చార్జీల రూపంలో ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. రైలు, బస్సుల టికెట్ల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో పండుగపూట సొంతూరికి వెళ్లే ప్రయాణం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు సగటు ప్రయాణికుడు.. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు. ప్రయాణీకులకు చుక్కలు చూపిస్తున్నాయి. జనం అవసరాలకు వెల కడుతున్నాయి. సాధారణ చార్జీలకు అదనంగా భారీగా వసూలు చేస్తున్నాయి. అంతెందుకు హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి సాధారన రోజులలో 600-800 లు గా ఉన్న టిక్కెట్టుధరని ప్రయివేటు ట్రావెల్స్ యజమానులు మూడు నెలల ముందు నుంచే రెట్టింపు చేసారు. ఇప్పుడు అది ఏకంగా మూడు వేల పైచిలుకుకు చేరటం గమనార్హం

హైదరాబాద్‌లోని బస్ పాయింట్లు

నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌షుక్‌నగర్‌లతోపాటు జంటనగరాలలోని శివారు ప్రాంతాలు, ముఖ్యకేంద్రాల నుంచి పండుగ వేళలో బస్సులను ఆపరేట్ చేసేందుకు నిర్ణయించారు.. సీబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్డు, ఎల్బీనగర్, లింగంపల్లి, చందానగర్, ఇసీఐయల్, కేబీహెచ్బీ, ఎస్సార్ నగర్, అమీర్‌పేట, టెలిఫోన్‌భవన్ ప్రాంతాలతోపాటు ఆధీకృత టికెట్ బుకింగ్ ఏజంట్ల వద్ద నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేసారు.

తెలంగాణ, ఏపీలకు స్పెషల్స్

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, విజయనగరం, తెనాలి, గుంటూరు, గుడివాడ,రాజమండ్రి, కాకినాడ, రాజోలు, పోలవరం, మచిలీపట్నం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, విశాఖపట్నం, శ్రీకాకుళం, భీమవరం, నర్సాపురం, కర్నూలు, అనం తవురం, కడప, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు,పామూరు, పొదిత తదితర ప్రాంతాలకు నగరం నుంచి ప్రత్యేక బస్సులు ఆపరేట్ చేస్తున్నారు.

ఆన్ లైన్ బుకింగ్

మరోవైవు ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇప్పటి వరకు ప్రయాణికులు 300బస్సుల్లో రిజర్వేషన్ల అవకాశాన్ని వినియోగించుకున్నారు. దీంతోపాటు మరో వెయ్యి బస్సులను ఆన్ లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునే వెసులు బాటును అధికారులు కల్పించనున్నారు. అయితే సంక్రాంతి సందర్భంగా నడిపే స్పెషల్ బస్‌లకు 50శాతం అదనంగా చార్జీలు వసూలు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఆరోపణల పరంపర

పండుగకు ముందే అన్ని రూట్లలోని బస్సుల్లో సాధారణ చార్టీలకే టికెట్లన్నీ అడ్వాన్స్ బుకింగ్ అయినట్టు ఆన్లైన్‌లో పెట్టాయి కొన్ని ఆన్లైన్ బుకింగ్స్ సంస్థలు. ఇలా బుక్ అయిపోయి న ట్టు చూవుతున్న టికెట్లను డిమాండుకు అను గుణంగా.. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెన్సీలు ఏకంగా రెండు మూడింతల రెట్లు చార్జీలు వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. డిమాండును దృష్టిలో ఉంచుకొని ఒక్కో ట్రావెల్స్‌సంస్థ ఒక్కో విధంగా చార్జీలతో దోచు కుంటున్నాయని ప్రయాణీకులు ఆరోపిస్తు న్నారు.

మొత్తానికి పండుగకు ఊళ్లకు వెళ్లేవాళ్లకు నానా పాట్లు తప్పటం లేదు. అయితే రైళ్లలో.. ఊపిరాడని స్థితిలో కిక్కిరిసిపోయి వెళ్లడం.. లేదంటే బస్సుల్లో వెళ్లి జేబులు గుల్ల చేసుకోవడమే మార్గమయ్యింది. ఫలితంగా అటు ప్రైవేటు దోపిడీ.. ఇటు ఆర్టీసీ బాదుడు.. వెరసి ప్రయాణికుడు పండుగ వేళ జేబులు ఖాళీ చేసుకోవాల్సి వస్తోందన్నది మాత్రం నిజం. వేలాది రూపాయలు లాభార్జన పొందుతున్నా, ప్రభుత్వాలు పండగ సమయంలో తమకు ప్రత్యేక బాదుడు నుంచి తప్పించే ప్రయత్నం చేయటంలేదన్న భావన సగటు ప్రయాణీకులలో సైతం వ్యక్తమవుతోంది.

మెట్రో బస్సులకు సూపర్ టిక్కెట్లు

ఆర్టీసీలో 200 కిలోమీటర్ల లోవు ఎలాంటి అదనవు రుసుం వసూలు చేయబోమని తెలంగాణ, ఏపీ ఆర్టీసీ ప్రక టించాయి. కానీ.. తెలంగాణలో ఒకటీ రెండూ మినహా.. అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు 200 కిలో మీటర్లలోపే ఉండటం తెలంగాణ వాసులకు కలిసి వస్తోం ది. అయితే.. ఇందులోనూ ఓ మర్మం ఉంది. హైదరాబాద్లో నడిపించే మెట్రో సర్వీసులను స్పెషల్ సర్వీసులుగా వినియోగించి.. సూపర్ లగ్జరీ చార్జీలు వసూ లు చేస్తోంది. అంటే.. చార్జీలు పెంచకున్నా సర్వీసుల రూపంలో కలిసి వస్తోంది అయితే.. స్పెషల్ సర్వీసులు మాత్రం నిర్ణీత సమయానికి బయ లు దేరడం లేదన్న ఆరోపణలున్నాయి. పండగ రద్దీని దృష్టిలో ఉంచుకుని నెల రోజుల ముందు బుక్ చేసుకున్నా పరిస్థితి ఇబ్బందిగానే ఉందని ప్రయాణికులు చెబుతున్నారు.

–సత్యగోపాల్, హైదరాబాద్



సంక్రాంతి అల్లుళ్లు సందడి చేస్తారు



విక్టరీ వెంకటేశ్, మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోలుగా తమన్నా, మెహరీన్ హీరోయిన్స్‌గా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్-లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం ఎఫ్-2.'ఫన్ అండ్ ఫ్రస్టేషన్' ట్యాగ్ లైన్. అనిల్ రావిపూడి దర్శకుడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా నేడు ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకని గురువారం హైదరాబాద్‌లో మీడియా సమక్షంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్నారు.

విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి పండుగకి ఎఫ్ 2 రావడం చాలా ఆనందంగా ఉంది. సాధారణంగా పండగలకు వచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌ను ప్రేక్షకులు ఆదరిస్తారు. ఈ సంక్రాంతికి ఎఫ్2తో సంక్రాంతి అల్లుళ్లుగా వస్తున్నాం. నేను పెద్ద హీరోలాగా ఎప్పుడూ అనుకోను. కథ, దర్శకుడిని నమ్మి సినిమా చేశాను. దిల్‌రాజుగారితో కూడా మంచి అనుబంధం ఉంది. దృశ్యం, గురు సినిమాల తర్వాత చేసిన సినిమా ఇది. ఓ రకమైన ఎనర్జీ ఉండటం నాకే తెలిసింది. చాలా నేచురల్‌గా చేశాను. వరుణ్‌తేజ్, రాజేంద్రప్రసాద్‌గారితో కలిసి పనిచేయడం ఆనందంగా అనిపించింది. తమన్నా, మెహరీన్ వండర్ వర్క్ చేశారు. సినిమాకు పనిచేసిన సమీర్‌రెడ్డి, దేవిశ్రీ ప్రసాద్‌లకు థాంక్స్.. అన్నారు.

వరుణ్‌తేజ్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో వరుణ్ యాదవ్‌లా కనపడతాను. ఫస్ట్ టైం ఓ మాస్ కామెడీ క్యారెక్టర్ చేశాను. ఎంటైర్ టీం కారణంగానే సినిమా చాలా త్వరగా పూర్తైపోయింది. డైరెక్టర్ అనిల్‌తో నా జర్నీ ఓ నటుడిగా ప్రారంభమై, బ్రదర్‌లా మారింది. దిల్‌రాజు, శిరీష్, లక్ష్మణ్‌గారితో ఫిదా చేశాం. అది చేశానో లేదో ఈ సినిమా స్క్రిప్ట్‌ను పంపేశారు. ఈ బ్యానర్‌లో పనిచేయడం హ్యాపీగా ఉంది. మరిన్ని సినిమాలు ఈ బ్యానర్‌లో చేయాలనుకుంటున్నాను. వెంకటేష్‌గారు మాతో చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. నెక్స్‌ట్ టైం ఆయనతో స్టోరీ కూడా అడగకుండానే సినిమా చేయడానికి నేను రెడీ. ఈ సినిమాలో మా ఇద్దరి బ్రోమాన్స్ అద్భుతంగా ఉండబోతోంది.. అన్నారు.

తమన్నా మాట్లాడుతూ.. కొన్ని సినిమాలు మైలురాళ్లులాగా అలా నిలిచిపోతాయి. నాకు ఈ సినిమా అలాంటిది. ఊపిరి తర్వాత నేను డబ్బింగ్ చెప్పుకున్నాను. చాలా షేడ్స్ ఉండే పాత్ర. ఎఫ్ 3 చేస్తే బావుంటుంది. మళ్లీ మేమంతా కలిసి పనిచేయవచ్చు.

అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఎఫ్ 2 సినిమా ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుంది. సినిమాని 80 శాతం కామెడీతోనే నింపేశాం. టైమింగ్ ఉన్న గొప్ప నటులు ఈ సినిమాలో పనిచేశారు. వెంకటేష్‌గారు, తమన్నా మధ్య ఉండే కెమిస్ట్రీ, కామెడీని ప్రేక్షకులు బాగా ఆస్వాదిస్తారు. వరుణ్ తెలంగాణ యాసతో ఆకట్టుకుంటాడు.. అన్నారు.

నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. ఓ సినిమా సిద్ధం అవ్వడానికి 24 క్రాఫ్ట్స్ కష్టం ఉండాల్సిందే. ఈ సినిమాకీ మేమంతా అలానే కష్టపడ్డాం. కలియుగ పాండవులుతో వెంకటేష్‌గారి అభిమానిని అయ్యా. వారం రోజుల ముందే టికెట్ బుక్ చేసుకుని అభిమానిగా చూశా. ఆయనతో రెండోసారి పనిచేసే అవకాశం దక్కింది. కథ విన్న వెంటనే నా పాత్ర ఏంటి అని అడక్కుండా ఒప్పుకున్నాడు వరుణ్. అనిల్ దగ్గర ఓ మ్యాజిక్ ఉంది. పూర్తి స్క్రిప్ట్ లేకుండా సినిమా తీయడానికి నేను ఒప్పుకోను. అలాంటి నన్ను కేవలం సన్నివేశాలు చెప్పి ఒప్పించేస్తాడు.. అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెహరీన్, రాజేంద్ర ప్రసాద్, శిరీష్ తదితరులు పాల్గొన్నారు!!

సైరా టీమ్‌తో సంజు

ప్రతికూల పరిస్థితుల్లో గుండె నిబ్బరం అవసరం: సంజయ్‌దత్



ఇటీవల మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు రంగాలకు చెందిన అతిథులు పరిమిత సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశానికి బాలీవుడ్ టాప్ స్టార్ సంజయ్‌దత్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సంజయ్‌దత్ జీవితంపై రూపొందిన సంజు చిత్రం అసాధారణ విజయం సాధించడం తెలిసిందే. సమావేశంలో పాల్గొన్నవారిలో స్ఫూర్తి నింపే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంజయ్‌దత్ తన జీవితంలో తనకు ఎదురైన పలు ప్రతికూల పరిస్థితుల గురించి మాట్లాడాడని సమాచారం. అంతేకాదు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కూడా సంజయ్ ప్రసంగించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా చిరంజీవి, రామ్‌చరణ్‌లతో సంజయ్‌దత్ తీయించుకున్న ఫోటో బాలీవుడ్ మీడియాలో చక్కర్లు కొడుతోంది!!

1-3-19 : 118



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నివేదితా థామస్, షాలిని పాండే హీరోయిన్స్‌గా కె.వి. గుహన్ దర్శకత్వంలో ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్ పతాకంపై యువ నిర్మాత మహేష్ కోనేరు నిర్మిస్తోన్న చిత్రం 118. సస్పెన్స్, థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సరికొత్త లుక్‌లో కళ్యాణ్ రామ్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం సమ్మర్ కానుకగా మార్చి 1న విడుదల కానుంది. కళ్యాణ్ రామ్‌తో నా నువ్వే చిత్రం తీసిన మహేష్ కోనేరు మళ్ళీ ద్వితీయ చిత్రాన్ని కూడా కళ్యాణ్ రామ్‌తో తీయడం విశేషం. ఎక్కడా కాంప్రమైజ్ అవకుండా ఈ చిత్రాన్ని భారీగా నిర్మించి బిగ్గెస్ట్ హిట్ సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు మహేష్ కోనేరు!!

చరిత్ర లిఖించే చిత్రమవుతుంది

-సూపర్‌స్టార్ కృష్ణ



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు జీవిత కథను యన్.టి.ఆర్ బయోపిక్ రూపంలో తెరకెక్కించారు. నటసింహ నందమూరి బాలకృష్ణ టైటిల్ పాత్రలో నటిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ బయోపిక్ రెండు భాగాలుగా రూపొందింది. ఎన్టీఆర్ సినీ ప్రస్థానం ఆధారంగా చేసుకుని తొలి భాగం యన్.టి.ఆర్ కథానాయకుడు రూపొందింది. ఈ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలై సెన్సేషన్ క్రియేట్ చేసింది. తండ్రికి తగ్గ తనయుడిగా, ఎన్టీఆర్ నట వారసుడిగా బాలకృష్ణ నటన అద్వితీయం అంటూ అందరూ ప్రశంసిస్తున్నారు. ఇటు ప్రేక్షకుల ఆదరాభిమానాలే కాదు.. విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంటోంది. అక్కినేని నాగేశ్వరరావుగా సుమంత్, నందమూరి హరికృష్ణ పాత్రలో కల్యాణ్‌రామ్‌లు అద్భుతంగా ఒదిగిపోయారని ప్రశంసిస్తున్నారు.

నటసింహ నందమూరి బాలకృష్ణతో గౌతమిపుత్ర శాతకర్ణి వంటి సెన్సేషనల్ మూవీని తెరకెక్కించిన విలక్షణ దర్శకుడు జాగర్లమూడి రాధాకృష్ణ దర్శకత్వంలో ఈ బయోపిక్‌ను సాయికొర్రపాటి, విష్ణు ఇందూరి సమర్పణలో ఎన్.బి.కె.ఫిలింస్, వారాహి చలన చిత్రం, విబ్రి పతాకాలపై నందమూరి వసుంధరా దేవి, నందమూరి బాలకృష్ణ ఈ బయోపిక్‌ను నిర్మించి.. తెలుగు జాతి గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని భావితరాలకు అందించే గొప్ప ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. తెలుగు జాతి ఉనికి ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ సినీ ప్రస్థానంతో రూపొందిన యన్.టి.ఆర్ కథానాయకుడు చిత్రాన్ని సూపర్ స్టార్ కృష్ణ, శ్రీమతి విజయ నిర్మల ప్రత్యేకంగా వీక్షించారు. ఈ సందర్భంగా..

సూపర్‌స్టార్ కృష్ణ మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణ రూపొందించిన యన్.టి.ఆర్ బయోపిక్ చూశాను. చాలా బావుంది. సినిమా చూసినట్లు కాకుండా ఒక లైఫ్ చూసినట్టు అనిపించింది. బాలకృష్ణ ఎన్టీఆర్‌గారిలా వందశాతం కనిపించారు. ఆయన వేసిన అన్ని గెటప్స్‌లోనూ బావున్నారు. కచ్చితంగా సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను.. అన్నారు.

శ్రీమతి విజయ నిర్మల మాట్లాడుతూ.. నాకు పన్నెండేళ్ల వయసు ఉన్నప్పుడు ఎన్టీఆర్‌గారితో కలిసి పాండు రంగ మహత్యం చేశాను. ఆ సినిమాలో కృష్ణుడిగా నటించాను. బయోపిక్ చూస్తుంటే ఎన్టీఆర్‌గారిని చూస్తున్నట్లుండేలా బాలకృష్ణగారు నటించారు. సినిమా చాలా బావుంది. చాలా సంతోషం.. అన్నారు.

నరేష్ విజయకృష్ణ మాట్లాడుతూ.. యన్.టి.ఆర్ బయోపిక్‌లో వేషం వేయాలని నన్ను అడిగినప్పుడు చాలా సంతోషం వేసింది. అది కూడా బి.ఎ.సుబ్బరావుగారి వేషం. ఆ సన్నివేశాలను నేను చేస్తున్నప్పుడు థ్రిల్ ఫీలయ్యాను. దర్శకుడు క్రిష్‌గారు ఈ సినిమాతో గ్రేట్ డైరెక్టర్ నుండి లెజెండ్రీ డైరెక్టర్ అయ్యారు. ఆయన బయోపిక్‌ను తీయడం అంత సులభం కాదు. కానీ క్రిష్ ఓ ప్లానింగ్‌తో అనుకున్న సమయంలో సినిమాను పూర్తి చేశారు. తనకు హ్యాట్సాఫ్. ఈ సినిమాతో బాలకృష్ణగారు మహానటుడిగా అవతరించారు తనకు హ్యాట్సాఫ్..అన్నారు!!



యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్‌కి బిలో యావరేజ్ టాక్



ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ పేరుతో రూపొంది, నిన్న విడుదలైన సినిమాపై విమర్శకులు పెదవి విరుస్తున్నారు. యుపిఏ హయాంలో రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్‌సింగ్‌పై తీసిన ఈ చిత్రంలో టైటిల్ పాత్రలో అనుపమ్‌ఖేర్ నటించగా.. ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ పేరుతో బుక్ రాసి, మన్‌మోహన్‌కి మీడియా అడ్వయిజర్‌గా వ్యవహరించిన సంజయ్ బారు పాత్రలో అక్షయ్‌ఖన్నా నటించారు. అనుపమ్ ఖేర్, అక్షయ్‌ఖన్నాల నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేముంది? ఇద్దరూ తమ పాత్రలకు పూర్తిగా న్యాయం చేశారనే రిపోర్ట్స్ వస్తున్నాయి. అయితే రాజకీయ ఉద్దేశ్యాలతో, ప్రయోజనాలతో రూపొందిన ఈ చిత్రంలో సగటు ప్రేక్షకుడికి నచ్చే అంశాలు కొరవడ్డాయని తెలుస్తోంది. పలు రాజకీయ పరిణామాల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం.. రాజకీయాల్లో నిత్యం మునిగి తేలేవాళ్లకు తప్ప, మిగతావారికి అర్థం కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు!!



ఓ చెలియా నా ప్రియ సఖియా



నెమలి అనిల్, సుబాంగి పంథ్ హీరో హీరోయిన్లుగా సూర్య చంద్ర ప్రొడక్షన్‌లో నెమలి సురేశ్ సమర్పణలో నెమలి అనీల్, నెమలి శ్రవణ్ నిర్మాతలుగా తెరకెక్కుతున్న చిత్రం 'రావే నా చెలియా. ఎన్. మహేశ్వర రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్ర ఈ లోగోను ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ఆవిష్కరించారు.

హీరో నెమలి అనిల్ మాట్లాడుతూ.. మా నాన్న, బాబాయి ఇద్దరూ ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరించి ఎంతో నమ్మకంతో సపోర్ట్ చేశారు. చిన్న సినిమా అయినా మంచి సినిమా కనుక ఆదరిస్తారని ఆశిస్తున్నా అన్నారు.

నిర్మాత నెమలి సురేశ్ మాట్లాడుతూ.. సబ్జెక్ట్ బాగుంటే ఆడియన్స్ తప్పకుండా ఆదరిస్తారని తెలుసు. అందుకే మంచి కథతో వస్తున్నాం. నచ్చి తీరుతుందని భావిస్తున్నాం. అన్నారు.

దర్శకుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డిఫరెంట్ లవ్ స్టోరీతో వస్తున్నాం.. ఆదరించండి అని తెలిపారు. శ్రవణ్, రవి ఎన్. విరాజ్, విజయ్ దగ్గుబాటి, ఎమ్.ఎమ్.కుమార్, కృష్ణ మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు!!

ఆ అవకాశాన్ని బీజేపీనే కల్పించింది: అఖిలేష్ యాదవ్



లక్నో: సమాజ్ వాదీ పార్టీ, బీఎస్పీలు కలిసే అవకాశాన్ని బీజేపీనే కల్పించిందని ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, అఖిలేష్ లు లక్నోలోని ఓ ఫైవ్ స్టార్ హోటల్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ఒక రోజు ముందే పొత్తు వ్యవహారంపై అఖిలేష్ స్పందించారు. తన భార్య డింపుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న కన్నౌజ్ లో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది జరిగిన ఉపఎన్నికల్లో బీజేపీ మూడు స్థానాల్లో ఓడిపోయిందని చెప్పారు. ఈ మూడింట్లో ముఖ్యమంత్రి యోగి, ఆయన డిప్యూటీ ప్రాతినిధ్యం వహించిన స్థానాలు (లోక్ సభ) కూడా ఉన్నాయని అన్నారు. ఈ ఊపును ఇలాగే ముందుకు తీసుకెళతామని చెప్పారు. ఇప్పటి వరకు ఎస్పీ, బీఎస్పీ కలిసే అవకాశం రాలేదని... ఆ అవకాశాన్ని బీజేపీనే కల్పించిందని చెప్పారు. బీజేపీ చేస్తున్న కుట్రల వల్ల ఇప్పటికే ఏపీలో టీడీపీ, అస్సాంలో అసోం గణపరిషత్ పార్టీ, బీహార్ లో రాష్ట్రీయ లోక్ సమతా పార్టీలు ఎన్డీయే నుంచి బయటకు వచ్చాయని తెలిపారు. గత కొన్ని ఎన్నికల నుంచి వివిధ పార్టీలు ఒకట్రై పోటీచేయడం జరుగుతోందని అఖిలేష్ అన్నారు. బీజేపీ ఎంత మందితో ఎన్ని రకాల పొత్తులు పెట్టుకుందో ప్రజలు గుర్తించలేదని చెప్పారు. ప్రాంతీయ పార్టీలకు చెందిన పలువురు నేతలు అండగా ఉండటంతో... ఇప్పటికీ తామే బలమైన పార్టీ అని బీజేపీ భావిస్తోందని అన్నారు. అయితే, ఈ పార్టీలన్నీ ఇప్పుడిప్పుడే బీజేపీకి దూరమవుతున్నాయని చెప్పారు.

బెడిసికొడుతున్న మమతా బెనర్జీ వ్యూహాలు

- టీఎంసీ ఎంపీ సుమిత్రా ఖాన్ పార్టీకి రాజీనామా
- ఆయన బాటలోనే పలువురు ఎంపీలు, కీలక నేతలు
- రానున్న ఎన్నికల్లో విపక్షాల ప్రధాని అభ్యర్థిగా మమత?
- ఫెడరల్ ఫ్రంట్ పేరిట మరో కూటమి



కోల్‌కతా: జాతీయ స్థాయిలో చక్రం తిప్పి ప్రధాని మంత్రి అవ్వాలనుకుంటున్నారు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. అందుకోసం ఆమె పలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో కర్నాటక ముఖ్యమంత్రి కుమార స్వామి ప్రమాణ స్వీకారం సందర్భంగా బీజేపీ యేతర పార్టీలన్నీ కలిసినప్పుడు మమత కూడా వారితో పాటే ఉన్నారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీయే నుంచి బయటికొచ్చిన తర్వాత బీజేపీపై పోరాటం చేస్తున్న సమయంలో మమత కూడా ఆయనకు మద్దతు తెలిపారు. ముందు ఎన్నికల్లో కలిసి పోటీ చేద్దామని, ప్రధాని ఎవరో తర్వాత నిర్ణయిద్దామని కొందరు నేతలు అనడంతో ఆమె కూడా ఓకేనని బీజేపీయేతర కూటమిలో చేరుతానని చెప్పారు. అయితే, ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఆమెలో మార్పు వచ్చింది. మమతా బెనర్జీ బీజేపీయేతర, కాంగ్రెసేతర కూటమి ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత ఆమె అనుసరిస్తున్న విధానమే దీనికి ఉదాహరణగా నిలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో మమతా బెనర్జీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇది ఆమెను షాక్‌గురి చేసింది. ఎన్నికల ఫలితాల తర్వాత రాహుల్ గాంధీనే ప్రధాని కావాలన్న డిమాండ్ వినిపిస్తున్న నేపథ్యంలో మమతా బెనర్జీ బీజేపీయేతర కూటమికి దూరమవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈలోపు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెరపైకి తీసుకొచ్చిన ఫెడరల్ ఫ్రంట్ వైపు ఆమె మొగ్గు చూపుతున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఓడించాలన్న పట్టుదలతో ఉన్న మమతకు ఆ పార్టీ ఎంపీ షాక్ ఇచ్చారు. అంతేకాదు, ఆయన బాటలోనే పలువురు ఎంపీలు, కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. టీఎంసీ ఎంపీ సుమిత్రా ఖాన్ బుధవారం పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అంతకుముందు ఆయన బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షాను కలిసి, ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్టు తెలిపారు. పార్టీని వీడేముందే ఆయన తన ఫేస్‌బుక్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. ఇందులో తనను ఓ పోలీసు అధికారి చంపాలనుకుంటున్నట్టు రాసుకొచ్చారు. దీంతో పార్టీ అధిష్ఠానం ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తనకు సాయం చేయాల్సింది పోయి.. మందలించిన పార్టీపై అలిగిన సుమిత్రా ఖాన్ పార్టీని వీడారు. త్వరలోనే మరో ఐదుగురు ఎంపీలు, కొందరు నేతలు కూడా పార్టీకి గుడ్‌బై చెప్పబోతున్నారట. దేశంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో పలు జాతీయ పార్టీలు ప్రధానమంత్రి పదవిపై నోరు విప్పుతున్నాయి. ఈసారి దేశ రాజకీయాలు చాలా రసవత్తరంగా సాగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈసారి బీజేపీలో నరేంద్ర మోడీ ఒక పక్క మిగతా పార్టీలన్నీ ఒక పక్కయై ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీన్ని ముందుగానే గ్రహించిన బీజేపీ అందుకు తగినట్లుగానే పావులు కదుపుతుంది. బీజేపీ ప్రధాని అభ్యర్థిగా మోడీ రంగంలో దిగుతుండగా... ఆయనకు పోటీగా నిలిచే సరైన ప్రధాని అభ్యర్థి ఎవరనే దానిపై తీవ్రంగా చర్చ సాగుతున్నాయి. ఈ సమయంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీయే రానున్న ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా ఉంటారని ఆ పార్టీ ప్రకటించి రాజకీయ చర్చలకు.. నేతల ఆలోచనలకు పదునుపెట్టాయి. కాగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ ప్రధాని అభ్యర్థిగా మమతా బెనర్జీయే ఉంటారని ఆ పార్టీ ఎంపీ, మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తెలిపారు. లౌకిక, ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం మమతా బెనర్జీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 21 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వీడియో సందేశమిచ్చిన అభిషేక్ బెనర్జీ.. 2019 ఓ పెద్ద మార్పు తీసుకొచ్చే ఏడాది కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్మిక, పీడిత ప్రజల అభ్యున్నతి కోసం ఓ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నామని అభిషేక్ బెనర్జీ వెల్లడించారు. కాగా ప్రధాని అభ్యర్థిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరమైన రాజకీయ చర్చలకు దారితీశాయి. ఎన్నికలు చాలా దగ్గరగా ఉన్న ఈ సమయంలో ఇలాంటి రాజకీయ ప్రకటనలు అంతా మన మంచికే అన్నట్లు బీజేపీ కూడా పొంచి చూస్తుంది. మొత్తానికి ఈ ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ ఒకటౌతుండగా... అదే సమయంలో మరో దిశగా.. ఫెడరల్ ఫ్రంట్ అంటూ మరో కూటమి కూడా ఊపందుకుంది. ఈ ఫెడరల్ ఫ్రంట్ అనేది మోడీ వెనక ఉండి నడిపిస్తున్నారనే చర్చ కూడా తీవ్రంగా సాగుతుంది. మరి వేచి చూడాలి. ఈ సారి ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు జరగనున్నాయో.

మన్మోహన్ సింగ్ కులమేంటో తెలియదు



న్యూఢిల్లీ: మన్మోహన్ సింగ్ కులమేంటో తనకు తెలియదని... దేశాన్ని ఏలిన మిగతా కాంగ్రెస్ ప్రధానులంతా మాత్రం అగ్ర కులానికి చెందినవారేనని ఎల్జేపీ అధినేత, కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఎందుకు తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు. అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లపై పార్లమెంటులో పలు పార్టీలు అభ్యంతరాలను లేవనెత్తిన అంశంపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులుగా ఆయన ఈ మేరకు స్పందించారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్లను కల్పిస్తున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని పాశ్వాన్ తెలిపారు. బీహార్ లో ఆర్జేడీకి ఒక్క సీటు కూడా రాదని... డకౌట్ అవుతుందని చెప్పారు. ఆర్జేడీకి చెందిన రఘువంశ్ ప్రసాద్ సింగ్, జగదానంద్ సింగ్ లాంటి ఎంతో మంది నేతలు అగ్రవర్ణాలకు చెందినప్పటికీ... వారి సామాజికవర్గం నుంచి ఓట్లను సాధించలేరని తెలిపారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్ల బిల్లు చారిత్రాత్మకమని చెప్పారు.

ఇంట్లోనే నకిలీ యూనివర్సిటీ

చెన్నై: సాధారణంగా కొందరు మోసగాళ్లు ప్రింటింగ్ ప్రెస్సులు, టెక్నాలజీ సాయంతో నకిలీ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి దొంగ సర్టిఫికెట్లు జారీచేస్తూ ఉంటారు. వీటివల్ల చాలామంది సామాన్యులు నష్టపోతూ ఉంటారు. కానీ తమిళనాడుకు చెందిన ఓ ప్రబుద్ధుడు మాత్రం ఏకంగా నకిలీ విశ్వవిద్యాలయాన్నే ఏర్పాటు చేశాడు. దండిగా నగదు వసూలు చేయడంతో పాటు వేలాది మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీచేశాడు. చివరికి ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన అధికారులు తనిఖీలు చేయడంతో అసలు విషయం బయటపడింది. తమిళనాడులోని నాగపట్నంలో సెల్వరాజ్ అనే వ్యక్తి 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్స్ పేరుతో ఇంట్లోనే ఓ యూనివర్సిటీని స్థాపించాడు. ఇదే పేరుతో గత ఏడేళ్లుగా దాదావు వెయ్యి మందికి పైగా విద్యార్థులకు మెడికల్ డిగ్రీ పట్టాలు జారీచేశాడు. అయితే ఈ వ్యవహారంపై విద్యార్థులతో పాటు అధికారులకు సైతం ఎలాంటి అనుమానం రాలేదు. అయితే ఇటీవల తనిఖీల సందర్భంగా ఈ విశ్వవిద్యాలయం జారీచేస్తున్న సర్టిఫికెట్లపై వైద్య శాఖ ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు యూనివర్సిటీ అడ్రస్ కు వెళ్లి విస్తుపోయారు. ఎందుకంటే ఓ ఇంటి అడ్రస్ తో సెల్వరాజ్ ఈ దొంగ విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆ ఇంటిపై దాడి చేసిన అధికారులు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం ఏడేళ్ల పాటు నడిచిందని బాధితులు ఆరోపిస్తున్నారు.

ఉనికి కోసమే ఎస్‌పీ-బీఎస్‌పీ పొత్తు : యోగి



లక్నో : రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఎస్‌పీ-బీఎస్‌పీ కుదుర్చుకున్న పొత్తుపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మాయావతి నేతృత్వంలోని బీఎస్‌పీ, అఖిలేశ్ యాదవ్ నాయకత్వంలోని ఎస్‌పీ తమ ఉనికి కోసమే ఏకమయ్యాయని ఆరోపించారు. ప్రజలకు ఈ పార్టీల గురించి బాగా తెలుసునని, తగిన విధంగా ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తమ ఉనికిని కాపాడుకోవడానికే ఈ ప్రయత్నం. అంతకన్నా మరేమీ లేదు. ప్రజలకు తెలుసు అసలు నిజాలేమిటో, అందుకు అనుగుణంగా ఓట్లు వేస్తారు అని యోగి తెలిపారు. బీజేపీ 2014లో సాధించిన స్థానాల కన్నా ఎక్కువ స్థానాలను 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కూటమికి 73 స్థానాలు లభించాయి.

శబరిమల రివ్యూ పిటిషన్లపై విచారణ లైవ్ టెలికాస్ట్



తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప ఆలయంలోకి వయసుతో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై ఈనెల 22న విచారణకు రాజ్యాంగ ధర్మాసనం అంగీకరించిన నేపథ్యంలో జాతీయ అయ్యప్ప భక్తుల సంఘం (ఎన్ఏడీఏ) తాజాగా అత్యున్నత న్యాయస్థానానికి మరో విజ్ఞప్తి చేసింది. రివ్యూ పిటిషన్లపై విచారణను వీడియో రికార్డింగ్ చేయడంతో పాటు లైవ్ టెలికాస్ట్ చేయాలని ఒక పిటిషన్‌లో అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. కాగా, 49 రివ్యూ పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, జస్టిస్ ఆర్ఎఫ్ నారిమన్, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, జస్టిస్ డీవీ చంద్రచూడ్, జస్టిస్ ఇందు మల్హోత్రాలతో కూడిన ధర్మాసనం ఈనెల 22న విచారణ జరుపుతుంది. మహిళందరికీ శబరిమల ఆలయ ప్రవేశానికి అనుమతిస్తూ గతంలో ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు మాత్రం సుప్రీంకోర్టు ఇప్పటికే నిరాకరించింది.

చిరు వ్యాపారులకు మోడీ సంక్రాంతి కానుక

న్యూఢిల్లీ : చిరు వ్యాపారులకు కానుక ఇచ్చేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పరిశీలిస్తోంది. చిన్న, మధ్య తరహా వ్యాపారులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రణాళిక రచిస్తోంది. ఈ రంగాలకు చెందిన జీఎస్టీ నమోదిత వ్యాపారులకు ఈ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



జీఎస్టీ నమోదిత చిన్న, మధ్య తరహా వ్యాపారులకు ఈ బీమా సదుపాయం కల్పించాలనుకుంటున్నట్లు, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన తరహాలో దీనిని అమలు చేయబోతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బీమా ప్రీమియం కూడా ఈ వ్యాపారులకు అందుబాటులో ఉండేలా నిర్ణయిస్తారని పేర్కొన్నాయి. టర్నోవరును బట్టి రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నాయి. ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలిపాయి. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఇటువంటి పథకాన్ని వ్యాపారుల కోసం అమలు చేస్తోంది. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన క్రింద రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నారు. దీనికి సంవత్సరానికి రూ.12 ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది.

సహాయక చర్యలు ఆపొద్దు: సుప్రీంకోర్టు

- బొగ్గు గనిలో చిక్కుకుపోయిన 15 మంది కూలీలు
- నిపుణుల సహాయం కూడా తీసుకోవాలని సూచన
- అక్రమంగా గనుల తవ్వకాలు చేపడుతున్న వారిపై చర్యలు
- కూలీల జాడ తెలుసుకునేందుకు సహాయక చర్యలు

న్యూఢిల్లీ: మేఘాలయలోని తూర్పు జయంతియా హిల్స్ జిల్లా బొగ్గు గనిలో చిక్కుకుపోయిన 15 మంది కూలీలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగించాల్సిందిగా సర్వోన్నత న్యాయస్థానం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఇందుకోసం నిపుణుల సహాయం కూడా తీసుకోవాల్సిందిగా సూచించింది. అక్రమంగా గనుల తవ్వకాలు చేపడుతున్న వారికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయస్థానం మేఘాలయ అధికారులను ప్రశ్నించింది. దీనికి సంబంధించిన పిటిషన్‌ను విచారిస్తోన్న జస్టిస్ ఎ.కె.సిక్రి నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. అసలు అక్రమంగా గనులు తవ్వేందుకు ఎవరు అనుమతులు ఇస్తున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. మీ సహాయక చర్యలను కొనసాగిస్తూనే ఉండండి. ఏదైనా అద్భుతం జరిగి అందరూ లేదా వాళ్లలో కనీసం కొందరైనా బతికి ఉండొచ్చేమో? అని సిక్రి ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. అధిక శక్తి గల పంపుల ద్వారా గనిలో నుంచి ఇప్పటి వరకు కోటి లీటర్ల నీటిని బయటకు తోడినట్లు మేఘాలయ అధికారులు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. అయితే.. దగ్గర్లో ఉన్న నది కారణంగా నీటి స్థాయిలు ఏమాత్రం తగ్గడం లేదని సహాయక చర్యలకు ఇది తీవ్ర ఆటంకంగా మారిందని పేర్కొన్నారు. సహాయక చర్యల కోసం నేవీ సిబ్బంది రిమోట్లతో పని చేసే ఐదు వాహనాలతో రంగంలోకి దిగి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. అక్రమంగా గని తవ్వకం చేపట్టిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఒడిశా అగ్నిమాపక దళం, రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది, రాష్ట్ర అగ్నిమాపక దళంతో పాటు ఇతర కంపెనీలకు చెందిన సిబ్బంది నిరంతరం గని దగ్గర సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. డిసెంబరు 13న తూర్పు జయంతియా జిల్లాలో పలువురు కూలీలు అక్రమంగా బొగ్గు గని తవ్వేందుకు వెళ్లగా.. అదే సమయంలో వరదలు సంభవించి గనిలోకి నీరు చేరింది. అదృష్టవశాత్తూ ఐదుగురు కూలీలు ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 15 మంది అందులో చిక్కుకుపోయారు. దాదావు నెల రోజులు గడుస్తున్నప్పటికీ వారి ఆచూకీ మాత్రం ఇంకా లభ్యం కాలేదు. కూలీల జాడ తెలుసుకునేందుకు సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.



మోడీ అలా హిందీ నేర్చుకున్నారు

- హ్యూమన్స్ ఆఫ్ బాంబే అనే ఫేస్‌బుక్ పేజ్‌లో మోడీ వెల్లడి
- బాల్యం, హిమాలయాలకు ప్రయాణం, ఆర్ఎస్ఎస్ ప్రభావం
- 17వ ఏటే హిమాలయాలకు వెళ్లిన మోడీ
- ఎనిమిదేళ్ల వయసులో ఆర్ఎస్ఎస్ సమావేశానికి మోడీ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోడీ హిందీ మాట్లాడటం ఎలా నేర్చుకున్నారో తెలుసా? తన తండ్రి టీ స్టాల్ దగ్గరకు వచ్చే హిందీ ప్రయాణికులు చెప్పిన మాటలు వింటూ ఆ భాష మాట్లాడటం నేర్చుకున్నారట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పుకొచ్చారు. ఇటీవల హ్యూమన్స్ ఆఫ్ బాంబే అనే ఫేస్‌బుక్ పేజ్ నిర్వాహకులు ప్రధాని మోడీతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మోడీ తన బాల్యం, హిమాలయాలకు ప్రయాణం, ఆర్ఎస్ఎస్ ప్రభావం తదితర విషయాల గురించి ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టారు. ఓ చిన్న




ఇంట్లో మేం ఎనిమిది మంది ఉండేవాళ్లం. మా తల్లి సంప్రదాయ పద్ధతుల ద్వారా చిన్నపిల్లలకు వైద్యం చేస్తూ ఉండేంది. మా అమ్మ బాగా చదువుకోకపోయినప్పటికీ దేవుడు ఆమెకు మంచి తెలివితేటలు ఇచ్చాడు. తనకు పూర్వీకుల నుంచి సంక్రమించిన వైద్య మెళకువలతో చిన్నారులకు జబ్బులను నయం చేసేది. ఆమె స్పర్శ కోసం ఎంతో మంది తల్లులు తమ పిల్లలతో మా ఇంటి ఎదుట పొద్దున్నుంచే బారులు తీరి ఉండేవారు అని ఆయన చెప్పుకొచ్చారు. తన తండ్రి టీ స్టాల్‌లో పని చేయడం చాలా సరదాగా ఉండేదని అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో మా నాన్న టీ స్టాల్ ఉండేది. ఉదయాన్నే వెళ్లి టీ స్టాల్ తెరిచి శుభ్రం చేసి పాఠశాలకు వెళ్లేవాడిని. స్కూల్ అయిపోగానే మళ్లీ స్టాల్‌కు వచ్చి మా నాన్నకు సహాయం చేసేవాడిని. మా స్టాల్ దగ్గరకు ఎంతో మంది వచ్చేవాళ్లు. అందరికీ టీ సర్వ్ చేసి వాళ్లు చెప్పే మాటలను వింటూ ఉండేవాడిని. అలా నేను హిందీ మాట్లాడటం నేర్చుకున్నాను అని మోడీ బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. ఆధ్యాత్మికచింతన కోసం ప్రధాని మోడీ తన 17వ ఏటనే హిమాలయాలకు వెళ్లారట. రామకృష్ణ మఠాలను సందర్శించడం, అక్కడ ఉండే సాధువులతో మాట్లాడటం, తెల్లవారుజామున 3.30కి చన్నీటితో స్నానమాచరించి దేవాలయానికి వెళ్లి భగవంతుని దర్శించుకోవడం తన జీవితంలో మరిచిపోలేని క్షణాలని ఆయన పేర్కొన్నారు. తన జీవితాన్ని అప్పుడే దేవుడికి అర్పించినట్లు తెలిపారు. ఎనిమిదేళ్ల వయసులో తొలిసారిగా ఆర్ఎస్ఎస్ సమావేశానికి వెళ్లినట్లు ఆయన తెలిపారు. చిన్నతనంలో ఇస్త్రీ బట్టలు వేసుకోవాలని ఎంతో కుతూహలంగా ఉండేదట. కానీ ఇస్త్రీ చేయించుకునే స్తోమత లేకపోవడంతో ఓ చిన్నచెంబులో మండే బొగ్గులు వేసుకొని వాటితోనే ఇస్త్రీ చేసుకునే వాడినని చెప్పుకొచ్చారు.

అయ్యప్ప ఆలయానికి వెళ్లిన ఆ ఇద్దరు ఎక్కడ?



తిరువనంతపురం: సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి తొలిసారి ప్రవేశించి చరిత్ర సృష్టించిన బిందు, కనకదుర్గలు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదు. ఆందోళనకారుల నుంచి బెదిరింపులు వస్తుండడంతో వారు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయ్యప్ప ఆలయంలోకి వెళ్లిన తర్వాత వారు ఇప్పటి వరకూ ఇంటికి వెళ్లలేదు. ఈ ఇద్దరు మహిళలు ఆలయంలోకి వెళ్లినట్లు తెలియగానే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. వారికి బెదిరింపులు ఎక్కువయ్యాయి. దీంతో వారు బయటకు రావడం లేదు. ప్రస్తుతం వారు ఎక్కడ ఉన్నారో సమాచారం కూడా లేదు. అయితే తమకు పోలీసులపై నమ్మకం ఉందని, రక్షణ కల్పిస్తారని విశ్వసిస్తున్నామని వారు గుర్తుతెలియని ప్రదేశం నుంచి మీడియాతో మాట్లాడినట్లు తెలుస్తోంది. వచ్చే వారంలో ఇంటికి వెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పినట్లు సమాచారం. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 50ఏళ్ల లోపు మహిళలు కూడా ప్రవేశించవచ్చని సుప్రీంకోర్టు గత ఏడాది తీర్పు చెప్పిన సంగతి తెలిసిందే. కానీ ఆందోళనకారులు మహిళల ప్రవేశాన్ని తీవ్రంగా అడ్డుకుంటున్నారు. అయితే ఆ తీర్పు తర్వాత బిందు(40), కనకదుర్గ(39)లు అయ్యప్ప గుడిలోకి వెళ్లిన తొలి మహిళలుగా చరిత్ర సృష్టించారు. డిసెంబరు 24న వీరు ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా.. ఆందోళనకారులు అడ్డుకున్నారు. కాగా వారు మరోసారి ప్రయత్నించి జనవరి 2వ తేదీ తెల్లవారుజామున గుడిలోకి వెళ్లగలిగారు. తర్వాత జనవరి 4న 46ఏళ్ల మరో మహిళ కూడా అయ్యప్ప దర్శనం చేసుకున్నారని పోలీసులు వెల్లడించారు.

మోడీ ఎప్పటికీ వాజ్ పేయి కాలేరు : డీఎంకే అధినేత స్టాలిన్



చెన్నై: దివంగత ప్రధాని వాజ్ పేయితో ప్రధాని మోడీ పోల్చుకోవడం హాస్యాస్పదమని డీఎంకే అధినేత స్టాలిన్ అన్నారు. వాజ్ పేయి ఎక్కడ, మోడీ ఎక్కడ? అంటూ ఎద్దేవా చేశారు. మోడీ ఎప్పటికీ వాజ్ పేయి కాలేరని అన్నారు. వాజ్ పేయి హయాంలో ఎన్డీయే మంచి మనసుతో పని చేసిందని... మోడీ సర్కారు రాష్ట్రాల హక్కులను అణగదొక్కుతోందని విమర్శించారు. విభజన రాజకీయాలకు వాజ్ పేయి ఎన్నడూ ప్రయత్నించలేదని చెప్పారు. ప్రాంతీయ పార్టీలను వాజ్ పేయి కలుపుకుని పోయారని... ప్రస్తుత బీజేపీలో వాజ్ పేయిలాంటి నాయకత్వం లేదని తెలిపారు. బీజేపీతో డీఎంకే పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మోడీ నాయకత్వంలో కూటమి ఏర్పడటం దేశానికి మంచిది కాదని చెప్పారు. 1999 ఎన్నికల్లో బీజేపీ, డీఎంకేలు కూటమిగా ఏర్పడిన సంగతి తెలిసిందే.

సూర్య
హైదరాబాద్
శనివారం 12
జనవరి 2019



రాజ్యవర్ధన్ సవాలును స్వీకరించిన సల్మాన్, సైనా



ముంబయి : కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్ రాథోడ్ ప్రారంభిం చిన 5 ఛాలెంజ్‌ను ప్రముఖ నటుడు సల్మాన్ ఖాన్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ స్వీకరించారు. ఖేలో ఇండియా ప్రచారంలో భాగంగా మంత్రి బుధవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంత్రి రెండు చేతులతోనూ టేబుల్ టెన్నిస్ ఆడుతున్న వీడియోను పోస్ట్ చేసి టీమిండియా సారథి విరాట్ కోహ్లీ, దీపికా పదుకొణె, సైనా నెహ్వాల్‌లకు సవాల్ విసిరారు. ఇప్పుడు మంత్రి సవాలును సైనా స్వీకరించి తనకు చిన్నతనంలో ఎదురైన అనుభవాన్ని ట్విటర్ వేదికగా పంచుకుంది. 5 ఛాలెంజ్‌లో నాకు భాగం కల్పించినందుకు ధన్యవాదాలు. నాకు కూడా చిన్నతనంలో మరో ఐదు నిమిషాలు అనుభవం ఎదురైంది. నేను చిన్నప్పుడు బ్యాడ్మింటన్ ఆడుకుంటుంటే అమ్మ పిలిచేది. అప్పుడు నేను మరో ఐదు నిమిషాలే అని పదేపదే చెప్తుండే దాన్ని. ఖేలో ఇండియాలో భాగంగా ఇలాంటి వినూత్న కార్యక్రమం పెట్టినందుకు ధన్యవాదాలు అంటూ సైనా వీడియో పోస్ట్ చేసింది. టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్, పారుపల్లి కశ్యప్, సానియా మీర్జాలకు సవాల్ విసిరింది. సల్మాన్ సైక్లింగ్.. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్‌కూడా ఈ ఛాలెంజ్‌పై స్పందించారు. దీన్ని స్వీకరిస్తున్నట్లు సల్మాన్ తెలిపారు.

ఒక్కసారి రిటైరైతే... మళ్లీ ఆడను

టీమిండియా సారథి విరాట్ కోహ్లీ

సిడ్నీ : అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక ఎంతోమంది ఆటగాళ్లు లీగ్ టోర్నీలు ఆడుతుండటం చూస్తూనే ఉంటాం. దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్, న్యూజిలాండ్ మాజీ ఆటగాడు బ్రెండన్ మెక్‌కల్లమ్ ఈ కోవలోకే వస్తారు. అయితే టీమిండియా సారథి విరాట్ కోహ్లీ మాత్రం ఇందుకు భిన్నమట. ఒక్కసారి అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక ఇక మ్యాచ్‌ల వైపు కన్నెత్తయినా చూడనని అంటున్నాడు. ఆసీస్‌తో వన్డే సిరీస్ శనివారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోహ్లీ పాల్గొని మాట్లాడాడు. అక్కడి మీడియా అడిగిన ప్రశ్నకు కోహ్లీ ఈవిధంగా సమాధానమిచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాక మైదానం వైపు కన్నెత్తయినా చూడను. వీడ్కోలు పలికాక లీగ్ టోర్నీలు ఆడటానికి నాకు ఆసక్తి లేదు. ఇప్పటివరకు నేను సరిపడా క్రికెట్ ఆడేశాను. గత ఐదేళ్లలో నేను ఆడాలనుకున్న దానికంటే ఎక్కువే ఆడాను. ఇక రాబోయే మ్యాచ్‌లను బాగానే ఆడతాను. ఇప్పుడు ఇంతకంటే ఎక్కువగా ఏం మాట్లాడలేను. వీడ్కోలు పలికాక మాత్రం ఇక బ్యాట్ ఎత్తుకోను అని తెలిపాడు. టీమిండియా గురించి మాట్లాడుతూ.. వన్డే ఫార్మేట్లో టీమిండియా బ్యాటింగ్ దృఢంగా ఉంది. జట్టులో ఎంతో మంది ప్రతిభావంతులున్నారు. ఇక మిడిలార్డర్ సమస్య ఉన్నట్లు ఒకప్పట్లో అనిపించినా ఇప్పుడు దాన్ని క్రమంగా అధిగమించాం. మిడిల్ ఓవర్లలో అంటే 25-40 ఓవర్ల మధ్య బ్యాటింగ్ స్టైల్ మార్చాలని నిర్ణయించుకున్నాం. టీమిండియా బౌలింగ్ కూడా పటిష్ఠంగానే ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్‌లో బౌలర్లే కీలక పాత్ర వహించారు. ప్రస్తుతం వన్డే జట్టు సరైన ట్రాక్‌లో ఉంది అని చెప్పుకొచ్చాడు.

కోహ్లీ, రవిశాస్త్రిలకు గౌరవ జీవితకాల సభ్యత్వం





సిడ్నీ : టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, ప్రధాన కోచ్ రవిశాస్త్రిలకు అరుదైన గౌరవం లభించింది. క్రికెట్‌కు వారిద్దరూ చేస్తున్న విశేష సేవలకు గుర్తింపునకు గాను ప్రతిష్ఠాత్మక సిడ్నీ క్రికెట్ గ్రౌండ్(ఎస్‌సీజీ) గౌరవ జీవితకాల సభ్యత్వం ఇచ్చింది. ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి టెస్టు సిరీస్ గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించిన భారత జట్టుకు ఎస్‌సీజీ అభినందనలు తెలిపింది. సభ్యత్వానికి సంబంధించిన అవార్డులను శుక్రవారం ప్రదానం చేశారు. ప్రపంచంలో గొప్ప మైదానాల్లో ఎస్‌సీజీ ఒకటి. ఇందులో ఇప్పటి వరకు దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా(వెస్టిండీస్)లు మాత్రమే గౌరవ సభ్యత్వం పొందారు. టెస్టు క్రికెటకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యంపై ఎస్‌సీజీ ప్రశంసలు కురిపించింది. అంతర్జాతీయంగా టెస్టు క్రికెట్‌ను బలోపేతం చేసే దిశగా సన్నాహాలు చేస్తున్న తీరు అభినందనీయమని ఎస్‌సీజీ ఛైర్మన్ టోనీ వ్యాఖ్యానించారు. అవార్డులను అందుకోవడం పట్ల కోహ్లీ, శాస్త్రి సోషల్‌మీడియాలో సంతోషం వ్యక్తం చేశారు.

ముగిసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

హైదరాబాద్ : గోషామహల్‌లోని పోలీస్ స్టేడియంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగిసింది. మీట్ ముగింపు వేడుకల్లో హోంమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ పాల్గొన్నారు. పలు విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి మహమూద్ అలీ ఈసందర్భంగా మెమొంటోలు అందజేశారు. తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు పోలీసులకు క్రీడలు ఎంతో అవసరం. తెలంగాణలో హోంమంత్రిగా చేయడం సంతోషంగా ఉంది. నిజాం మ్యూజియం కేసు ప్రపంచవ్యాప్తంగా సంచల నం సృష్టించింది. ఈ కేసును వారం రోజుల్లో ఛేదించిన ఘనత హైదరాబాద్ పోలీసు లది. క్రీడల్లో పాల్గొంటే ప్రతి ఒక్కరూ చురుకుగా ఉంటారు. ప్రజలందరూ క్రీడలను అలవాటు చేసుకోవాలని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా మా ట్లాడిన సీపీ అంజనీ కుమార్... దేశం గర్వించదగ్గ రీతిలో తెలంగాణ పోలీస్ వ్యవస్థ నిలిచిందని, ఈ ఏడాది అనేక కీలక కేసులను ఛాలెంజ్‌గా తీసుకొని ఛేదించారని తెలిపారు. దేశంలోనే తెలంగాణ పోలీసులు అత్యుత్తమ పోలీసులుగా పేరు తెచ్చుకున్నారని ఆ యన అన్నారు.

రాహుల్, పాండ్య ఇంటిదారి



- ఆసీస్‌తో వన్డే సిరీస్ నుంచి సస్పెన్షన్
- పాండ్యా స్థానంలో జడేజాకు స్థానం
- ఇద్దరు క్రికెటర్లపై భజ్జీ ఘాటు వ్యాఖ్యలు
- రాహుల్, పాండ్య చర్యలపై కోహ్లీ అసంతృప్తి
- సోషల్ మీడియాలో పేలుతున్న విమర్శలు

న్యూఢిల్లీ : టీమిండియా యువ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యపై వేటు పడింది. కాఫీ విత్ కరన్ షోలో మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో వారిద్దరినీ శుక్రవారం సస్పెండ్ చేశారు. తదుపరి చర్యలు తీసుకొనేందుకు దర్యాప్తు చేపట్టనున్నామని క్రికెట్ పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్ అన్నారు. ఆస్ట్రేలియాతో శనివారం తొలి వన్డే జరగనుంది. సస్పెన్షన్‌కు గురైన రాహుల్, పాండ్య తిరిగి భారత్‌కు బయలుదేరనున్నారు. ఇప్పటికే వీరిద్దరినీ జట్టు నుంచి తప్పించారు. వీరిపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించాలని సీఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జీ సూచించారు. విషయాన్ని బీసీసీఐ న్యాయ కమిటీ అభిప్రాయం కోరింది. అయితే వారి వ్యాఖ్యలు బీసీసీఐ నిబంధనల ఉల్లంఘనకు పరిధిలోకి రావని చెప్పడంతో ఇద్దరు ఆటగాళ్లను ప్రస్తుతానికి సస్పెండ్ చేశారు. విచారణ చేపట్టనున్నారు. అంతకు ముందు బీసీసీఐ సీఈవో రాహుల్ జోహ్రీపై మీటూ ఆరోపణలు రావడంతో అతడిని సెలవుపై పంపించారు. విచారణ పూర్తన తర్వాత తిరిగి బాధ్యతలు చేపట్టారు. కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యకు మళ్లీ కొత్తగా షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. దర్యాప్తును చేపట్టేది బీసీసీఐ అంతర్గత కమిటీనా లేక తాత్కాలిక అంబుడ్స్‌మనా అనేది ఇంకా నిర్ణయించలేదు. ఆ ఇద్దరు ఆటగాళ్లను జట్టుతో పాటే ఆస్ట్రేలియాలోనే ఉంచాలని అనుకున్నా బీసీసీఐలోని చాలామంది అధికారులు ఈ ఆలోచనను వ్యతిరేకించారని ఓ అధికారి వెల్లడించారు. సస్పెండైన ఆటగాళ్ల స్థానంలో రిషభ్ పంత్, మనీశ్ పాండే ఆస్ట్రేలియా వెళ్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. విజయ్ శంకర్, శ్రేయస్ అయ్యర్ వెళ్లినా ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు.



రాహుల్, పాండ్యాలపై భజ్జీ ఘాటు వ్యాఖ్యలు!

టీవీ షోలో మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన భారత క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లపై సీనియర్ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఫైర్ అయ్యాడు. వారితో కలిసి ఒకే టీమ్ బస్సులో ప్రయాణించలేనని, తనతో తన భార్యా, కూతురు ఉంటారని ఘాటుగా వ్యాఖ్యానించాడు. ఇటీవల బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన కాఫీ విత్ కరణ్ టీవీ షోలో పాండ్యా, రాహు ల్‌లు అశ్లీల రీతిలో మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసి సర్వత్రా విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భజ్జీ ఇండియా టుడేతో మాట్లాడుతూ.. రేవు పొద్దున ఏ పార్టీలోనైనా వారిని కలిస్తే మీరు మాట్లాడుతారేమో కానీ.. నేను మాత్రం మాట్లాడను. అలాగే ఒకే టీమ్ బస్సులో కూడా నేను వారితో ప్రయాణించలేను. ఎందుకుంటే నాతో నా భార్య, కూతురు ఉంటుంది. హార్దిక్ ప్రతి ఒక్కరి గౌరవాన్ని తీసేలా ప్రవర్తించాడు. జట్టులో మేం ఎప్పుడు ఇలాంటి కల్చర్‌ను సృష్టించలేదు. అంతగా ఖాళీగా ఉంటే నీకేం కావాలో దానిపై దృష్టి పెట్టాలి. ఖాళీ సమయాల్లో ఏ ఆటగాడు ఏం చేస్తుండో కనిపెట్టాల్సిన అవసరం అవినీతి నిరోధక యూనిట్ (ఏసీయూ)కు ఉంది. ఏమైనా ప్రస్తుతం నిబంధనలు కఠినంగానే ఉన్నాయి. భారత జట్టుకు ఓ గౌరవం ఉంది. ఆ గౌరవాన్ని ఈ తరహా వ్యాఖ్యలతో వీరు చెడగొట్టారు. క్రికెట్ ఆడే ప్రతి సీనియర్‌కు, జట్టుకు చెడ్డ పేరు తీసుకొచ్చారు. విరాట్ కోహ్లీ కూడా జట్టంతా వారితో కలిసుండాలనుకోవడం లేదని స్పష్టం చేశాడు. అని హర్భజన్ పేర్కొన్నారు. సస్పెన్షన్‌పై స్పందిస్తూ.. జట్టుతోనే ఉంటే అది సస్పెన్షన్ ఎలా అవుతోంది. సస్పెండ్ అయితే ఇంకా వారు అక్కడే ఎందుకు ఉన్నారని భజ్జీ ప్రశ్నించారు. ఆటగాళ్లు ఈ తరహా నోరు జారకుండా నిబంధనలు కఠిన తరం చేయాలన్నారు. కేవలం ఏడాది మాత్రమే భారత జట్టుకు ఆడిన పాండ్యా ఎలా డ్రెస్సింగ్ విషయాలు పంచుకుంటాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాను గత 25 ఏళ్ల నుంచి క్రికెట్ ఆడుతున్నానని, ఇతరుల గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నాడు.



పాండ్యా, రాహుల్‌ను తప్పుబట్టిన కోహ్లీ

టీవీ షోలో మహిళల పట్ల భారత క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ అసభ్యకర వ్యాఖ్యలు చేయ డాన్ని టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ తప్పుబట్టాడు. వారి వ్యక్తిగత వ్యాఖ్యలతో భారత క్రికెట్ జట్టుకు సంబంధం లేదని వ్యాఖ్యానించాడు. సిడ్నీలో విలేకరులతో మాట్లాడుతూ.. టీమిండియా సభ్యులు నోరు అదుపులో పెట్టుకోవాలని, అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నాడు. పాండ్యా, రాహుల్ చేసిన వ్యాఖ్యలను టీమిండియా ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదు. వారిద్దరూ చాలా తప్పుగా మాట్లాడారు. వీటి పర్యవసానం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి. భారత క్రికెట్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆటగాళ్లు బాధ్యతగా మెలగాలి. వారి వ్యక్తిగత వ్యాఖ్యలను జట్టుకు ఆపాదించడం సరికాదని కోహ్లీ అన్నాడు. పాండ్యా, రాహుల్‌పై బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే దాని గురించి వేచి చూస్తున్నట్టు చెప్పాడు. ఈ వివాదం జట్టుపై, తమ ఆటతీరుపై ఎటువంటి ప్రభావం చూపబోదని విశ్వాసం వ్యక్తం చేశాడు. బీసీసీఐ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాం. తాజా పరిణామాలు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై ఎటు వంటి ప్రభావం చూపబోవు. ఎన్ని వివాదాలు జరిగినా మా క్రీడా స్ఫూర్తి చెదిరిపోదు. పాండ్యా, రాహుల్ చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగతం. ఈ మాటలు సరైనవి కాదని విరాట్ కోహ్లీ స్పష్టం చేశాడు. కాగా, పాండ్యా, రాహుల్‌లపై బీసీసీఐ 2 మ్యాచ్‌ల నిషేధం విధించే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. వీరిపై చర్యలు తీసుకుంటే ఆస్ట్రేలియాలో శని వారం ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌లో ఆడే అవకాశం కోల్పోనున్నారు.



పాండ్య.. ద్రవిడ్‌ను చూసి నేర్చుకో

మాజీ క్రికెటర్ రా హుల్ ద్రవిడ్ మైదా నంలో, బయట తన వ్యక్తిత్వంతో ఆకట్టు కుంటాడు. ఈ మిస్ట ర్ డిపెండబుల్ వివా ద రహితుడిగానూ పేరుపొందాడు. ప్రతిసారి ఆయన బ్యాట్ మాత్రమే మా ట్లాడేది. అయితే ఈ రోజు ద్రవిడ్ గురిం చి మాట్లాడుకో డాని కి పుట్టినరోజు ఒక కారణం కాగా, మరొకటి ఓ టీవీ కార్యక్రమం సందర్భంగా ద్రవిడ్ వ్యవహరించిన తీరు. కొద్ది రోజుల క్రితం ఓ షో సందర్భంగా భారత క్రికెటర్లు హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్ మాట్లాడిన తీరు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దాన్ని ఉద్దేశించి నెటిజన్లు ద్రవిడ్‌కు సంబంధించిన వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేసి, దాన్ని చూసి నేర్చుకోమని పాండ్యకు సలహా ఇచ్చారు. కొన్ని సంవత్సరాల క్రితం రాహుల్ ద్రవిడ్ ఎంటీవీ బకరా అనే కార్యక్రమానికి హాజరయ్యారు. దాంట్లో అతడిని మహిళా జర్నలిస్టు ఇంటర్వ్యూ చేసింది. చివర్లో తనను పెళ్లి చేసుకోమంటూ ద్రవిడ్‌ను ఒత్తిడి చేయసాగింది. కేవలం ద్రవిడ్‌ను ఆటపట్టించడానికే అలా చేసింది. కానీ ఆ విషయం అతడికి తెలీదు. దాంతో ఒక్కసారిగా ఆయోమయానికి గురైన ద్రవిడ్..ఆమెను కూల్‌గా ఉండమని చెప్పి, బయటకు వెళ్లడానికి ప్రయత్నించాడు. కానీ ద్రవిడ్‌ను వెళ్లనీకుండా ఆమె తండ్రిలా నటించే వ్యక్తి కూడా ఒప్పించడానికి ప్రయత్నించాడు. ద్రవిడ్ కాస్త నెమ్మదించి పెళ్లి చేసుకోవాలనే ఆలోచన కంటే ముందు చదువుమీద దృష్టి పెట్టాలని ఆ మహిళా అభిమానికి సలహా ఇచ్చాడు. ఇప్పుడు ఈ వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. దాన్ని 6,500 మంది రీట్వీట్ చేశారు.

వన్డే సిరీస్‌పై భారత్ కన్ను



భారత్ ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆసీస్ గడ్డపై టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించిన భారత్.. ఇక వన్డే సిరీస్‌పై కన్నేసింది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా నేడు తొలి మ్యాచ్‌కి సిడ్నీ ఆతిథ్యమివ్వనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 7.50 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

ఆసీస్‌ను తక్కువ అంచనా వేయకండి : అనిల్ కుంబ్లే

ఆసీస్‌తో జగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం కోహ్లీసేన తీవ్రంగా సాధన చేయాలని మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డాడు. ఆ జట్టును తక్కువ అంచనా వేయొద్దని సూచించాడు. ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్ శనివారం నుంచి ప్రారంభం కానుంది. చారిత్రక టెస్టు సిరీస్‌ను గెలిచిన కోహ్లీసేనపై మరో బాధ్యత కూడా ఉంది. ఆస్ట్రేలియా జట్టు ఇప్పుడు బలహీనంగా ఉంది. అలాగని వారిని తేలిగ్గా తీసుకోలేం. మనం చేసే ప్రయత్నం మనం చేయాలి. వన్డేలకు ఇంకాస్త సమయం దొరికితే బాగుండేది. అంతేకాకుండా క్రీజులో కుదురుకోవడానికి కొంత సమయం తీసుకునే ఆటగాళ్లు కూడా జట్టులో ఉన్నారు. అలాగని వారిని, వారి ప్రతిభను తక్కువ అంచనా వేయలేం. ప్రత్యర్థి జట్టు బలహీనంగా ఉందని తక్కువగా అంచనా వేస్తే మనం బలం కోల్పోయే ప్రమాదం ఉంది. ఇక ఆటగాళ్ల విషయానికొస్తే రిషభ్‌పంత్‌ను మూడు ఫార్మాట్లలోనూ తీసుకోవాలి. ఇప్పుడు కోహ్లీ సేన వేసే ప్రతి అడుగు ముఖ్యమైనదే. ప్రతి మ్యాచ్ ప్రపంచకప్‌కు ఉపయోగపడుతుంది అని కుంబ్లే అన్నాడు. ధోనీ సామర్థ్యాలు గురించి తెలీదా?: మహేంద్ర సింగ్ ధోనీ విషయంలో ఇప్పటికీ కొందరికి కొన్ని అనుమానాలున్నాయి. కొన్ని మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రాన అతడి ప్రతిభను పూర్తిగా పక్కన పెట్టి మాట్లాడటం సరికాదు. ప్రపంచ కప్‌లో ధోనీకి స్థానం ఉంటుందని ఆశిస్తున్నా. ఇదే మాట కొద్ది రోజుల క్రితం చెప్పాను. ఇప్పుడూ చెప్తున్నా. ధోనీ సామర్థ్యం గురించి అందరికీ తెలుసు. దేశానికి ప్రపంచకప్ సాధించి పెట్టిన ఘనత తనది. ధోనీ మీద విమర్శలు చేయడం కూడా మానుకోవాలి అని కుంబ్లే అన్నాడు.

కోహ్లీ, ధావన్, రోహిత్ మా లక్ష్యం : ఆరోన్ ఫించ్

టీమిండియాతో జరిగే తొలి వన్డేలో ప్రత్యర్థి టాప్-3 బ్యాట్స్‌మన్‌ను త్వరగా పెవిలియన్ పంపించడమే తమ లక్ష్యమని ఆసీస్ సారథి ఆరోన్ ఫించ్ అన్నాడు. శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని తక్కువ పరుగులకే ఔట్ చేయడమే తమ వ్యూహమని వెల్లడించాడు. ఏడాది కాలంగా కోహ్లీ, ధావన్, రోహిత్ సగటు వరుసగా 133, 75, 50గా ఉంది. ఎక్కువ బంతులు ఆడిందీ, పరుగులు చేసిందీ ఈ త్రయమే. వారిని త్వరగా ఔట్ చేయడమే కీలకం. ఒక్కసారి వారు కుదురుకున్నారా వేగంగా పరుగులు చేస్తారు. అప్పుడు వెనక్కి పంపడం చాలా కష్టం అని ఫించ్ అన్నాడు. దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ సైతం చాలా కీలకం. టాప్-3 అత్యంత ముఖ్యం. వీరూ మామూలుగా ఏమీ ఆడరు. తమకు అప్పజెప్పిన పని పూర్తిచేస్తారు. ప్రపంచకప్ లోపు మేమింకా 18 మ్యాచ్‌లు ఆడాలి. గత 12 నెలలుగా జట్టు కొంత కుదురుకుంది. ఇంగ్లాండ్‌కు వెళ్లేలోపు సమతూకం సాధించాలంటే కాస్త సమయం పడుతుంది. టీమిండియా బుమ్రాకు విశ్రాంతినిచ్చినా భువి ఉన్నాడు. మూడు ఫార్మాట్లలోనూ రాణించిన బౌలర్ అతడు. కుల్‌దీప్, చాహల్ సైతం కీలకంగా ఉంటున్నారు. జడేజా, కేదార్ జాదవ్ రూపంలో అదనపు స్పిన్నర్లు ఉన్నారు. టీమిండియాకు చాలా స్పిన్ ఆప్షన్లు ఉన్నాయి. మా బౌలర్లు రాణిస్తారన్న నమ్మకం ఉంది అని ఫించ్ పేర్కొన్నాడు.


పాండ్య స్థానంలో జడేజా?

ఆసీస్‌తో నేడు జరగనున్న తొలి వన్డేకు టీమిండియా జట్టును ఇప్పటివరకు ఎంపిక చేయలేదు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్‌లపై నిషేధం పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్య స్థానంలో రవీంద్ర జడేజాను తీసుకోనున్నారట. టీమిండియా సారథి విరాట్ కోహ్లీ మనసులోనూ ఇదే ఉందని తెలుస్తోంది. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కోహ్లీ ఈ విషయాన్ని ప్రస్తావించాడు. బీసీసీఐ తీర్పు కోసం ఎదురుచూస్తున్నామని, ఒక వేళ పాండ్య మీద నిషేధం పడినట్లయితే జడేజాను తీసుకునే అవకాశాలున్నాయని నర్మగర్భంగా చెప్పుకొచ్చాడు.

భారత జట్టు (అంచనా1): రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ, అంబటి రాయుడు, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోనీ, రవీంద్ర జడేజా, భువనేశ్వర్ కుమార్, కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, ఖలీల్ అహ్మద్.

అంచనా2: రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ, అంబటి రాయుడు, కేదార్ జాదవ్, ఎంస్ ధోని, రవీంద్ర జడేజా, భువనేశ్వర్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ షమీ, ఖలీల్ అహ్మద్.

అంచనా3: రోహిత్ శర్మ, శిఖర్ ధావన్, విరాట్ కోహ్లీ, అంబటి రాయుడు, ఎంస్ ధోని, రవీంద్ర జడేజా, భువనేశ్వర్, కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, ఖలీల్ అహ్మద్, మహమ్మద్ షమీ.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·